


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:93:- సోమవారం 17 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు 11:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## బుల్లెట్ రైలు ప్రాజెక్టు అనుభవాలతో 'బ్లూ బుక్'..

### – ప్రధాని మోదీ

ఇంటర్నెట్ డెస్క్: ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజినీర్లు తమ అనుభవాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల అమలు సమయంలో ఇవి ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని పేర్కొన్నారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భాగంగా సూరత్లో నిర్మిస్తున్న స్టేషన్లోలో ఇంజినీర్లు, ఇతర సిబ్బందితో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పనుల పురోగతిని ఆరా తీశారు. దీనికి సంబంధించిన వీడియోను 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులో పొందిన అనుభవాలను నమోదు చేసి, 'బ్లూ బుక్' లా సంకలనం చేస్తే.. భవిష్యత్తులో పెద్దఎత్తున ఈ తరహా ప్రాజెక్టులను తీసుకొచ్చే విషయంలో దేశం నిర్ణయాత్మకంగా ముందుకు వెళ్లగలదని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. భారత్ పదేపదే ప్రయోగాలు చేయకుండా.. గత నమూనాల నుంచి నేర్చుకున్న విషయాలను ప్రతిబింబించాలన్నారు. ఈ ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ముందుకు సాగుతోందని ప్రధాని మోదీకి సిబ్బంది తెలిపారని ప్రధాన మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.




# రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలి

- భారత రాజ్యాంగం ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవ పత్రం
- భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్
- నాలుగు స్తంభాలకు ఆధారం రాజ్యాంగం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, నవంబరు 16 ( మనసులో మాట) :** భారత రాజ్యాంగం అనేది ఎల్లప్పుడూ ఒకే లాగా స్థిరంగా, దృఢంగా ఉండి పోకుండా పరిస్థితులకు, కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఎల్లప్పుడు మనుగడ సాగించే జీవపత్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆర్టికల్ 368 పొందుపర్చి, తద్వారా రాజ్యాంగ సవరణకు అవకాశాన్ని ఏర్పర్చడం జరిగిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఏ 75 ఇయర్స్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. భారత రాజ్యాంగం దేశంలో ప్రతి పౌరునికి ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కుల వల్లే చాయ్ వాలా అయిన నరేంద్ర మోదీ దేశ ప్రధాని అయ్యారని, మహారాష్ట్రలో మారుమూల ప్రాంతం నుండి వచ్చిన తాను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కాగలిగానని, నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. తమ స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి

మిగతా 2



### నాలుగో అద్భుతం

## రామోజీ ఫిల్మ్ సిటీ

### – తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

రామోజీరావు తరహాలో సంస్థలను నిర్వహించడం అంత ఆషామాషీ కాదని, రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి రామోజీ ఫిల్మ్ సిటీ ఒక గొప్ప ఆస్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. హైదరాబాద్‌లో నాలుగు అద్భుతాలు ఉన్నాయని అనుకుంటే, అందులో ఒకటి చార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ కాగా, నాలుగో వండర్‌గా రామోజీ ఫిలిం సిటీ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వాస్తవాలను అందించాలన్న తపన వారిలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పచ్చళ్లు తినిపించినా, పత్రిక చదివించినా... అది రామోజీ రావుకే సాధ్యమైందని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతీ రంగంలో రామోజీ రావు తన ముద్ర వేశారని పేర్కొన్నారు. రామోజీ ఎక్సలెన్స్ అవార్డు పొందిన వారికి ఆయన అభినందనలు తెలిపారు. రామోజీ రావు అందించిన విలువలు, సంప్రదాయాలను కొనసాగిస్తున్న రామోజీ గ్రూప్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

**తెలుగుభాషకు రామోజీ సేవలు**

# చిరస్మరణీయం

- ఎక్సలెన్స్ కు ప్రతిరూపం రామోజీరావు
- పత్రికే ప్రతిపక్షంగా ప్రజావాణిని వినిపించారు
- 40 ఏళ్ల పరిచయంలో ఏనాడూ చిన్న ఫేవర్ అడగని వ్యక్తి రామోజీ
- రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను సంరక్షిస్తా
- రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు





హైదరాబాద్, నవంబర్ 16 (మనసులో మాట) : తెలుగుజాతి గర్వించే రామోజీరావు స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రామోజీ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయన్నారు. రామోజీ జయంతి సందర్భంగా ఆ అక్షరయోధుడికి ఘన నివాళు లర్పిస్తున్నానని అన్నారు. రామోజీ రావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్ లెన్స్ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎక్స్ లెన్స్ కి ప్రతిరూపం రామోజీరావు. సాధారణమైన వ్యక్తి అసాధారణమైన శక్తిగా తయారయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన దేన్నయినా వదులుకున్నారు. రామోజీతో నాది 40 ఏళ్ల అనుబంధం. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన జీవితంలో ఏ వ్యక్తిని చిన్న ఫేవర్ అడగిన సందర్భం లేదు. జనహితం కోసం ఏ పార్టీ నాయకులతోనైనా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. నిఖార్సయిన జర్నలిజంతో తెలుగుభాషకు ఆయన చేసిన చేవలు చిరస్మరణీయం. ఎక్కడ అవినీతి , అన్యాయం జరిగినా తన కలంతో ప్రజల పక్షాన బలంగా పోరాడారు. ప్రతిపక్షాలు లేనప్పుడు ప్రజల తరపున పనిచేసిన ఏకైక వ్యక్తి రామోజీరావు. ప్రతిపక్షం బలహీనంగా ఉంటే తానే అపోజిషన్ గా పనిచేస్తానని చెబుతుండేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.



**తెలుగుభాషకు రామోజీ ఎనలేని సేవలు**

తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు ఎంతో సేవ చేశారు. కొత్త ఇంగ్లీషు పదాలకు ప్రత్యామ్నాయం

మిగతా 2




- 'పని చేయకుండా జీతాలు తీసుకుంటే నష్టాలు తప్పవు'
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునే బాధ్యతను ఉద్యోగుల వైపు నెట్టే ప్రయత్నమా..!

# ఏమిటో... బాబుకే తెలియాలి

**విశాఖపట్నం నవంబరు 16 (మనసులో మాట) :**
విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఆంధ్రులకు సెంటిమెంట్. దశాబ్దాలుగా వేల మందికి జీవనోపాధినిస్తున్న ఈ మహారత్న సంస్థ, ప్రస్తుతం ప్రైవేటీకరణ ముప్పు ఎదుర్కొంటోంది. నిర్వహణా లోపాలు, తీవ్ర ఆర్థిక సవాళ్ల మధ్య స్టీల్ ప్లాంట్ సతమతమవుతోంది. కేంద్ర ప్రభుత్వం భారీ ఉద్దీపనలు అందించినప్పటికీ, నష్టాలు కొనసాగుతుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా చేసిన హెచ్చరికలు ఈ సమస్యను మరింత రచ్చకు ఈడ్చాయి. 2021లో కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్

మిగతా 2



### శ్రీ పద్మావతి అమ్మవారి

### కార్తీక బ్రహ్మోత్సవాలకు

## అంకురార్పణ

**తిరుమల ( మనసులో మాట) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30

మిగతా 2

### చంద్రబాబు వ్యాఖ్యలను

# వక్రీకరిస్తున్నారు


### టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

**విశాఖపట్నం నవంబర్ 16 (మనసులో మాట) :** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ గురించి సీఐఐ భాగస్వామ్య సదస్సులో సీఎం నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు ఏపీలో రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యాఖ్యలపై ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క్లారిటీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను కొంతమంది వక్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు మాటలను తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం తగదని సూచించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చిన విషయాన్ని పల్లా శ్రీనివాసరావు గుర్తు చేశారు.



విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక సాయం అందించి ఆదుకుందని.. ఇందుకు బాధ్యతగా ఉండాల్సింది పోయి రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కేంద్రం నుంచి తెచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాల్సి పోయి.. కార్మికులను ఏదో

మిగతా 2



### బీబీసీపై రూ.44వేల కోట్లకు

# దావా వేస్తా

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

**లండన్ నవంబర్ 16 (మనసులో మాట) :** అమెరికాలోని క్యాపిటల్ హిల్పై దాడి సందర్భంగా తాను చేసిన ప్రసంగాన్ని మార్చినందుకు గాను బీబీసీ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. "వచ్చే వారంలో బీబీసీపై 100 కోట్ల డాలర్ల నుంచి 500 కోట్ల డాలర్ల (రూ.8,870 కోట్ల నుంచి రూ.44,344 కోట్ల) వరకు దావా వేస్తా. నా నోటి నుంచి రాని మాటలను వారు తప్పుగా ప్రసారం చేసి మోసం చేశారు. అది ఎడిటింగ్ లోపమంటూ క్షమాపణలు అడిగారు. కానీ జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. త్వరలోనే బ్రిటన్

మిగతా 2



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

మొదటి పేజి తరువాయి... గంటల వరకు పుణ్యాహవచనం, రక్షా బంధనం, ఆలయ నాలుగు మాడ వీధుల్లో సేనాధిపతి ఉత్సవం నిర్వహించిన తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు. అంకురార్పణ ఘట్టంలో ముందుగా భగవంతుని అనుజ్ఞ తీసుకుని షోడషోపచారాలు సమర్పించారు. సమస్తమైన విఘ్నాలు తొలగేందుకు విష్వక్సేనారాధన నిర్వహించారు. ఆ తరువాత స్థల శుద్ధి, ద్రవ్యశుద్ధి, శరీర శుద్ధి, ఆత్మశుద్ధి కోసం పుణ్యాహవచనం చేపట్టారు. పుణ్యమైన మంత్రాలను పఠించి కలశంలోని నీటిని శుద్ధి చేయడాన్ని పుణ్యాహవచనం అంటారు. సభాపూజలో భాగంగా భగవంతునికి సాష్టాంగ ప్రణామం సమర్పించి అనుజ్ఞ తీసుకున్నారు. యాగశాలలో ఎవరెవరు ఎలాంటి విధులు నిర్వహించాలనే విషయాన్ని రుత్విక్వరణంలో వివరించారు. అంకురార్పణ కార్యక్రమంలో ప్రధాన ఘట్టం మృత్సంగ్రహణం. అమ్మవారి ఆలయం వద్దగల శుక్రవారపు తోటలో ఈశాన్య దిశలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీభూవరాహస్వామివారిని ప్రార్థించి, గాయత్రి అనుష్టానం, భూసూక్తం పారాయణం చేశారు. ధూపదీప నైవేద్యం సమర్పించి మాషాచోప(మినుముల అన్నం) బలిహరణ చేశారు. ఆ ప్రాంతాన్ని గోమూత్రం, గోమేయంతో శుద్ధి చేసి భూమాతను ఆవాహన చేసి వస్త్రసమర్పణగావించారు. భూమాత ఉద్వాసన అనంతరం పుట్టమన్ను తీసుకుని ఆలయానికి వేంచేపు చేశారు. యాగశాలలో వాస్తుదోష నివారణ కోసం హవనం నిర్వహించారు. ఆ తరువాత పాలికల్లో మట్టిని, నవధాన్యాలను ఉంచి పసుపునీళ్లు చల్లి బీజవాపనం చేపట్టారు. అనంతరం నివేదన, బలిహరణ, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి వీరబ్రహ్మం, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణ, ఆలయ డెప్యూటి ఈఓ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, అర్చకులు, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

### బీబీసీపై రూ.44వేల కోట్లకు
## దావా వేస్తా
### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక

మొదటి పేజి తరువాయి... ప్రధాని కీర్ స్టార్మర్తో మాట్లాడతా" అని విలేకరులకు ట్రంప్ తెలిపారు. అంతకుముందు ఆ సంస్థపై 100 కోట్ల డాలర్ల దావా వేస్తానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ప్రసంగాన్ని మార్చినందుకు తాను, బీబీసీ సంస్థ చింతిస్తున్నట్లు ఛైర్మన్ సమీర్ షా... శ్వేత సౌధానికి వ్యక్తిగత లేఖ పంపారు. ట్రంప్ డిమాండ్ చేసిన బిలియన్ డాలర్ల పరిహారాన్ని చెల్లించేందుకు నిరాకరిస్తున్నామని బీబీసీ ఓ కథనంలో పేర్కొంది.



## తెలుగుభాషకు రామోజీ సేవలు చిరస్మరణీయం

మొదటి పేజి తరువాయి... గా ఆయన ఎన్నో తెలుగు పదాలను సృష్టించారు. రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తాను. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, సేవారంగం, కళలు, సంస్కృతి, యువ ఐకాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మహిళా సాధికారతలో సేవలందించిన విశిష్ట వ్యక్తులకు రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. ఈ రామోజీ అవార్డు భవిష్యత్తులో జ్ఞానపీఠ్, పులిట్జర్ స్థాయికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.





## ముంజంపల్లి కి వైద్యరత్న అవార్డు

**విజయవాడ (మనసులో మాట) నవంబర్ 16 ::** వరల్డ్ ఆక్యుపంచర్ డే సందర్భంగా విజయవాడ అశోక్ నగర్ లోని ఇండియన్ హెూమ్ కేంద్ర కార్యాలయంలో దేశవ్యాప్తంగా ఆక్యుపంచర్, ఆక్యు ప్రెషర్ రంగంలో విశేష సేవలు అందించిన 42 మందికి సేవా రత్న, వైద్య రత్న అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సామాజిక బాధ్యతగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులను ప్రధానం చేశారు. గుంటూరుకు చెందిన ప్రముఖ ఆక్యుతెరపిస్ట్, ఆక్యుపంచర్ సైన్స్ ప్రాక్టీస్ అసోసియేషన్ ఆఫ్ భారత్ (ఆస్పా) జాతీయ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ముంజంపల్లి శివకుమార్ 2025 గాను "వైద్యరత్న" అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆస్పా భారత్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మాకాల సత్యనారాయణ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. డాక్టర్ మాకాల సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ కోవిడ్ సమయంలో ఎంతో మందికి వైద్య సేవలు అందించి వారి ప్రాణాలను నిలబెట్టిన ఎన్నో మెడికల్ క్యాంపులను నిర్వహించిన సామాజిక సేవ కార్యకర్త ముంజంపల్లి అన్నారు. అదేవిధంగా ఆక్యు ప్రెజర్ పై విస్తృత ప్రచారం చేస్తున్నారన్నారు. కాలేజీల్లో, ఆశ్రమాల్లో, హాస్పటల్లో వివిధ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను డాక్టర్ ముంజంపల్లి శివకుమార్ ను వైద్యరత్నా అవార్డుకు ఎంపిక చేసినట్లు మాకాల సత్యనారాయణ తెలిపారు. ముంజంపల్లి అవార్డుకి నియామకంపై పలువురు డాక్టర్లు, ఫార్మసిస్టులు, వివిధ బీసీ సంఘాల నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, పలు రాష్ట్ర నాయకులు అభినందనలు తెలియజేశారు.



## నేటి నుంచి మళ్లీ వర్షాలు..

అమరావతి (మనసులో మాట) **నవంబర్ 16** : రాష్ట్రంలో నేడు పలు చోట్ల వర్షాలు కురవనున్నాయి. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. అలాగే ప్రకాశం, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోంది. వీటి ప్రభావంతో మంగళవారం కూడా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో సోమవారం రోజున అన్నమయ్య, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. వైఎస్సార్ కడప, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలకు ఆస్కారం ఉందని తెలిపింది. మరోవైపు బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి గంటకు 35 కిలోమీటర్ల నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.

**మరో అల్పపీడనం**

నవంబర్ 21నాటికి మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. ఈ అల్పపీడనం ప్రభావంతో నవంబర్ 24 నుంచి 27 వరకు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో చలి పులి వణికిస్తోంది. అల్లూరి జల్లా అరకులో శుక్రవారం రాత్రి పూట ఉష్ణోగ్రతలు 7 డిగ్రీలకు చేరాయి. దీంతో అక్కడి ప్రజలు చలికి వణికిపోతున్నారు. వచ్చే రెండు వారాల్లో ఉష్ణోగ్రతలు మరింత తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఏమిటో... బాబుకే తెలియాలి

మొదటి పేజి తరువాయి... ప్లాంట్ ను పూర్తిగా విక్రయించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. అయితే ఈ ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేసి, ప్లాంట్‌ను నిలబెట్టడానికి కేంద్రం ఆర్థికంగా మద్దతు ఇచ్చింది. ఇనుప ఖనిజం వంటి ముడిసరుకు కొనుగోలుకు, రోజువారీ నిర్వహణకు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ కోసం ఆర్థిక సంస్థల ద్వారా కేంద్రం పెద్దఎత్తున రుణాలను సమకూర్చింది. ప్లాంట్‌పై ఉన్న రుణ భారాన్ని తగ్గించడానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, బ్యాంకులు రుణాలు, వడ్డీల చెల్లింపులలో కొంత వెసులుబాటు కల్పించాయి. స్టీల్ ప్లాంట్ నష్టాలకు ప్రధాన కారణం, ఖరీదైన మార్కెట్ ధరలకు ముడిసరుకు కొనుగోలు చేయాల్సి రావడం. స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టివ్ మైనింగ్ కేటాయించాలనే దశాబ్దాల డిమాండ్ ఇంకా నెరవేరకపోవడం పెద్ద లోపంగా మిగిలిపోయింది. కేంద్రం నుంచి భారీ సాయం అందినప్పటికీ, ప్లాంట్ ఇంకా పూర్తిగా నష్టాల ఊబి నుంచి బయటపడలేక పోవడానికి, ఉత్పాదకత లేమి, మార్కెట్ పరిస్థితులు, నిర్వహణ లోపాలు కారణాలని ప్రభుత్వం వాదిస్తోంది. కార్మికులు ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పని చేయాలని హెచ్చరించింది.

**నిరంతర పోరాటం...**

ప్రైవేటీకరణ ప్రకటన వెలువడినప్పటి నుండి వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ, కార్మిక సంఘాలు నిరంతరంగా పోరాడుతున్నాయి. ప్లాంట్‌ను ప్రైవేటీకరించవద్దని, కేంద్రం తక్షణమే క్యాప్టివ్ గనులను కేటాయించాలని కోరుతున్నాయి. దీర్ఘకాలికంగా ప్లాంట్‌ను నిలబెట్టడానికి రూ. 5,000 కోట్ల నిధులతో ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. నష్టాలకు ఉద్యోగులు కారణం కాదని, నిర్వహణ లోపాలు, ముడిసరుకు అధిక వ్యయం, సరైన సమయంలో విస్తరణ పనులు పూర్తి కాకపోవడమే కారణాలని కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి. ప్రైవేటీకరణతో తమ ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వాల వైఖరి మరోలా ఉంది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఈ పోరాటంలో కొత్త మలుపు. "పని చేయకుండా జీతాలు తీసుకుంటే నష్టాలు తప్పవు" అని ఆయన హెచ్చరించారు. కేంద్రం సాయం చేసినా ఫలితం లేకపోతే ఉద్యోగులు బాధ్యత వహించాలనే తీవ్ర సందేశాన్ని ఇచ్చింది. ఇది ప్లాంట్‌ను కాపాడుకునే బాధ్యతను ఉద్యోగుల వైపు నెట్టే ప్రయత్నంగా చూడవచ్చు. గతంలో వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కూడా ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించింది. కేంద్రానికి లేఖలు రాసి, అసెంబ్లీలో తీర్మానాలు చేసింది. అయితే, ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటపడేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందించలేకపోయింది.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ అంశం కేవలం ఆర్థిక సమస్య కాదు. ఇదొక రాజకీయ, సెంటిమెంట్ అంశంగా మారింది. ఆర్థికంగా నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం తమ విధానమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయినప్పటికీ రాష్ట్రంలో రాజకీయ ఒత్తిడి దృష్ట్యా, ప్లాంట్‌ను తాత్కాలికంగా ఆదుకోవడానికి నిధులు మంజూరు చేసింది. రాష్ట్రంలోని అన్ని పార్టీలూ ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్నాయి. దీనిని ఆంధ్రుల ఆత్మగౌరవ సమస్యగా చిత్రీకరిస్తూ రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నిస్తున్నాయి.

అయితే ముఖ్యమంత్రి హెచ్చరికల నేపథ్యంలో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఇప్పుడు ఒక కీలక దశలో ఉందని అర్థమవుతోంది.కేంద్రం సాయం, ముఖ్యమంత్రి హెచ్చరిక%ౌ% ఈ రెండూ కలిపి ప్లాంట్ లాభదాయకతను పెంచకపోతే ప్రైవేటీకరణ ప్రక్రియను అడ్డుకోవడం ఎవరికీ సాధ్యం కాదనే సంకేతాన్ని బలంగా ఇస్తున్నాయి. ప్లాంట్ యాజమాన్యం, ఉద్యోగులు ఇప్పుడు ఉత్పాదకతను పెంచడం, వ్యయ నియంత్రణ, మార్కెటింగ్ వ్యూహాలను మెరుగుపరచడం ద్వారా తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి. లేదంటే, కేంద్రం తమ వ్యూహాత్మక విక్రయం నిర్ణయాన్ని తిరిగి ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ భవిష్యత్తు ఇప్పుడు కేంద్రం, రాష్ట్రం, యాజమాన్యం, కార్మికుల సంయుక్త కృషిపైనే ఆధారపడి ఉంది. ఈ పోరాటంలో ఉక్కు కర్మాగారం నిలబడుతుందా, లేదా ప్రైవేటీకరణకు గురవుతుందా అనేది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాలి.

### చంద్రబాబు వ్యాఖ్యలను
## వక్రీకరిస్తున్నారు

మొదటి పేజి తరువాయి... అన్నారని మాట్లాడటం మంచిది కాదని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు క్లారిటీ ఇచ్చారు.30 శాతం పనులు జరుగుతున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో 80 శాతం పనులు జరిగేలా చేశామన్న పల్లా శ్రీనివాసరావు.. పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న ప్లాంట్లు లాభాల్లో నడవాలంటే మేనేజ్ మెంట్, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబితే.. వైసీపీ నేతలతో కలిసి కొందరు సీఎం వ్యాఖ్యల్ని వక్రీకరిస్తున్నారని అన్నారు. చంద్రబాబు కృషితోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ నడుస్తోందన్న ఆయన.. కార్మికులు, స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఈ విషయాన్ని గుర్తించాలని అన్నారు. గతంలో 2000 సంవత్సరంలోనూ రూ. 1350 కోట్లు తీసుకొచ్చి ప్లాంటును నిలబెట్టారన్నారు. చంద్రబాబుగురించి చెడుగా మాట్లాడడం మంచిది కాదన్న పల్లా శ్రీనివాసరావు.. ప్రస్తుతం విశాఖ స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే ఎన్డీఏ కూటమి వల్లనే అనే సంగతి మరిచిపోకూడదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సంరక్షించే బాధ్యత ఏపీ ప్రభుత్వంపై ఉందన్న ఆయన.. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ. 11,400 కోట్లు తెచ్చామన్నారు. నీరు, విద్యుత్, పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సుమారు 2,600 కోట్లు ఇచ్చిందన్నారు. దేశంలో ఏ పబ్లిక్ సెక్టార్‌కు కూడా ఇంత ఆర్థిక సాయంచేసిన దాఖలు లేవని పల్లా శ్రీనివాసరావు అన్నారు. పబ్లిక్ మనీ, ట్యాక్స్ పేయర్ల మనీ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉపయోగిస్తున్న కారణంగా అందరూ బాధ్యతగా ఉండాలని పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సంరక్షించే బాధ్యత ఏపీ ప్రభుత్వంపై ఉంది, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ. 11,400 కోట్లు తెచ్చాం. నీరు, విద్యుత్, పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా సుమారు 2,600 కోట్లు ఇచ్చింది. దేశంలో ఏ పబ్లిక్ సెక్టార్‌కు కూడా ఇంత ఆర్థిక సాయంచేసిన దాఖలు లేవని అన్నారు. పబ్లిక్ మనీ, ట్యాక్స్ పేయర్ల మనీ.. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం ఉపయోగిస్తున్న కారణంగా అందరూ బాధ్యతగా ఉండాలని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలి

మొదటి పేజి తరువాయి... అని, సీజేఐగా నా చివరి కార్యక్రమం కూడా అమరావతిలోనే కావడం విశేషమన్నారు. సామాజిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను పొందుపర్చడం జరిగిందని, ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంటోపాఠం కావాలన్నారు. రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగానికి మొదటి సవరణ చేయడం జరిగిందన్నారు. మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పటికీ కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనను తీసుకొచ్చిందన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. మన రాజ్యాంగం నాలుగు స్తంభాలపై నిలబడి ఉందని, ప్రతి పౌరుడుని దృష్టిలో పెట్టుకుని డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.

**రాజ్యాంగాన్ని సవరించుకోవచ్చు...**

రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్ల కుండా సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించుకునేందుకు, దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమం దృష్ట్యా రాజ్యాంగాన్ని సవరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగం అనేది ఒక స్థిరమైన, దృఢమైన డాక్యుమెంట్ కాదని, కాలానుగుణంగా దాన్ని సవరించుకుంటూ ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవ పత్రమని ఆయన పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే విషంలో రాజ్యాంగణ సరళంగా ఉండాలని, స్వయం ప్రతిపత్తికలిగిన న్యాయ వ్యవస్థకు, ఫెడరల్ స్ట్రక్చర్ మరియు ఇతర ముఖ్యమైన సంస్థలకు సంబంధించి రాజ్యాంగ సవరణ ఎంతో సరళంగా కాకుండా ఎంతో కఠినంగా ఉండాలని అభిప్రాయపడుతూ అందుకు తగ్గట్టుగా ఆయా ముఖ్యమైన అంశాల్లో రాజ్యాంగ సవరణ కఠిన తరం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదన మేరకు ప్రాథమిక హక్కులను పరిరక్షించుకునేందుకు నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని ఆర్టికల్ 32 ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి కల్పించడం జరిగిందన్నారు. దేశమే గమ్యంగా పెట్టుకుని ముందుకు వెళ్లేటప్పుడు వ్యక్తులు, భావజాలాలు, నాయకులు, పార్టీలు గమ్యాలు అనేవి అసంబద్ధమని డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిన రాజ్యాంగం ప్రకారం తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఆ రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 14 కు విరుద్ధంగా ఉందంటూ మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. చంపాకరన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ మధ్య జరిగిన ఈ వివాదంలో ఎస్సీ రిజర్వేన్ ను సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టడం జరిగిందన్నారు. ఇందుకు స్పందిస్తూ అప్పటి దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1951 తొలి రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆర్టికల్ 15 కు సవరణ చేస్తూ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించారు. అదే విదంగా 1946 నుండి 1950 మధ్య కాలంలో పలు రాష్ట్రాలు వ్యవసాయ సంస్కరణకు సంబందించి పలు చట్టాలను రూపొందించడం జరిగిందని, వాటి నన్నింటినీ కోర్టుల్లో చాలెంజ్ చేయగా కొన్నింటిని వ్యవతిరేకిస్తూ మరికొన్నింటని సమర్థిస్తూ తీర్పులు రావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థకల్ 31ఎ మరియు 31 బి లకు సవరణకు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య ఎటువంటి వివాదాలు ఏర్పడినా, ప్రాథమిక హక్కులకే అదిక ప్రాధాన్యత నివ్వాల్సి ఉంటుందనే విషయాన్ని కూడా స్పష్టం చేయడం జరిగింది.

**జస్టిస్ గవాయ్ మానవతావాది : చంద్రబాబు**

భారత సుప్రీంకోర్టు 52 వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఎంతో మానవతా వాది అని, సమానత్వం అనేది మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా చూపించే గొప్పమహోన్నత వ్యక్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియారు. పదవీ కాలంలో వీరు ఇచ్చిన పలు తీర్పులు ఎప్పటికి చిరస్థాయిగా నిలచిపోతాయని, అజేయమైన రికార్డుతో గొప్ప వారసత్వానికి తెరలేపి భావితరాల న్యాయమూర్తులకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహారాష్ట్రలోని అమరావతి వీరి స్వస్థలం అని, యాదృశ్చికంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వారి చివరి కార్యక్రమం అవ్వడం ఎంతో విశేషం అన్నారు. తాను రాజకీయనాయకుడిని కావడం వల్ల తీర్పుల్లో బహీనుడేనని, అయితే ప్రజలకు ఏమి చేయాలనేది తనకు తెలుసని, చట్టప్రకారం వాటిని నెరవేర్చేందుకు న్యాయ వ్యవస్థ నుండి సలహాలను పొందుతుంటానని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అత్యున్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందజేశారని, దేశంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి తారతమ్యం లేకుండా ఓటు హక్కును కల్పించారన్నారు. చాలా గొప్పవని భావించిన దేశాల్లో కూడా మొదట్లో మహిళలకు ఓటు హక్కు లేదన్నారు. చాయ్ వాలా దేశానికి గొప్ప ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు వల్లే సాధ్యమైందని కొనియాడారు. ఇప్పుడు తామంతా ఈ స్థానాల్లో ఉన్నామంటే రాజ్యాంగమే కారణమన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థకు లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియర్ మరియు మీడియా అనేవి నాలుగుమూల స్థంబాలుగా నిలిచాయని, ప్రపంచంలో ఎన్నో ప్రజాస్వామ్య దేశాలు ఉన్నప్పటికీ, వాటిలో 2024 కి 94 కోట్ల ఓటర్లతో ఉత్తమమైన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం నిడవడానికి ఈ నాలుగు మూలస్థంబాలే కారణమన్నారు. ఇటు వంటి మూల స్థంబాలకు ఆధారం రాజ్యాంగం అన్నారు, అటు వంటి గొప్ప రాజ్యాంగాని కలిగిన భారతీయ పౌరులు అందరూ ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అయితే ప్రజాస్వామ్యం దారి తప్పినప్పుడు న్యాయవ్యవస్థ దాన్ని గాడినపెడుతుందనే విషయాన్ని మనం ఎవ్వరూ మర్చిపోకూడదన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. దేశ ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతున్నారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వసుధైక కుటుంబం భావన ఉండాలి కాని, ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని, ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. మీడియా రంగంలోనూ ఇటీవల చాలా గొప్ప మార్పులు వచ్చాయని, సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ రైటరు, ఎడిటరేనన్నారు. అయితే సోషల్ మీడియాను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం ఎంతో దురదృష్టకర మైన విషయమన్నారు.

ఈ సెమినార్ లో స్వాగతోపన్యాసం ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ అడ్వకేట్ కె.చిదంబరం చేయగా, ఏజీ దమ్మలపాటి శ్రీనివాస్ కూడా ప్రసగించారు. గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ చక్రవర్తి, ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ అడ్వకేట్ కె.చిదంబరం, జనరల్ సెక్రెటరీ సి.సుబోధ్, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిష్ట్రార్ జనరల్ పార్థసారథి, పలువురు ఇతర రిజిష్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తదితరులు కూడా ఈ సెమినార్ లో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 17 నవంబర్ 2025


### రేవుపోలవరం సముద్ర తీరంలో
# పర్యాటకుల సందడి





**ఎస్. రాయవరం, నవంబర్16,(మనసులో మాట):** అందాల, ఆనందాల సముద్రతీరంగా గుర్తింపు పొందిన ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం సాగర తీరం లో కార్తీకమాసం చివరి ఆదివారం కావటంతో సందర్శకులు సందడి చేసారు. వివిధ ప్రాంతాలు నుండి పాఠశాల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యుగులు భారీ సంఖ్యలో పిక్నిక్ ఏర్పాటు చేసుకొనితీరానికి తరలివచ్చారు. ఉదయం నుండితీరంలో కుటుంబసమేతంగా వచ్చిన సందర్శకులు తీరంలో అందాలను ఆశ్వాదిస్తూ, సేదతీరారు. సమీపంలోనితోటల్లో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. కేరింతలు కొడుతూ సముద్ర స్నానాలు ఆచరిస్తూ ఉల్లాసం గా, ఉత్సహంగా గడిపారు. సందర్శకులు సముద్ర తీరానికి వివిధ వాహనాలలోతరలివచ్చి తీరంలో ఉన్న షిర్డీ సాయి, దుర్గాదేవి, లక్ష్మీ మాధవస్వామి ని దర్శించుకున్నారు. కొండపైనుండి సముద్ర అందాలను తిలకించారు. ఎస్. రాయవరం పోలీసులుతోపాటు మెరైన్ పోలీసులు పోలవరం తీరంలో గస్తీ ఏర్పాటు చేసారు. డ్రోన్ సహాయంతో నిఘా ఏర్పాటు చేసారు.



## కలెక్టర్ మేడం గారు...
# మాకు మంచి నీరు ఇవ్వండి
### చేతులు జోడించి మోకాళ్లపై నిల్చుని వేడుకుంటున్న ఆదివాసి మహిళలు

**వి మాడుగుల (మనసులో మాట) నవంబర్ 17..** మాడుగుల మండలం. ఆవురువాడ పంచాయతీ. చినగోర్రిగెడ్డ గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వాలని గ్రామంలో సుమారు 30 గిరిజన కుటుంబాలు నివసిస్తున్న ఆ గ్రామంలో రెండు బోర్లు ఉన్నాయి క్వారీలు ప్రభావితం వలన గ్రామాల్లో మంచినీరు కలుషితం అవుతుందని పశువులకు గ్రామ ప్రజలకు గిరిజనులకు మంచినీరు బురదలు రావడం బోరు లోపల నుంచి అనేకమైన వ్యర్థ పదార్థాలు వస్తున్నాయి ఇటీవల ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయితీ సెక్రెటరీ పరిశీలన చేశారు నేటికి సమస్య పరిష్కారం కాలేదు పైగా నీరు బాగుంది అని చెప్పడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేస్తామని చెప్పి పునాదుల్లోనే ఆపివేయడం జరిగిందని శనగురిగడ్డ రెవెన్యూ పరిధిలో 8 భారీ గ్రానైట్ క్వారీలు ఉన్నాయి ఈ క్వారీలు వలన భూగర్భ జలాలు ఎండిపోయి నీరు కలుషితం గా మారుతుంది ఇప్పటికే వారి అనుమతులు పబ్లిక్ హీరింగ్ లో బురద వాటర్ బాటిల్ తో నిరసన తెలియజేసి నర్సీపట్నం ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇచ్చాము ఉన్న ఒక బోరు నీరు వరుసుగా 5 6 బిందులు నీరు తోడేసరికి బురదలు రావడం కిలుం వాసన వేయటం గొట్టాల నుండి వచ్చినటువంటి చిన్న చిన్న ముక్కలుగా చెత్త రావటం నీరు పట్టుకునేటప్పుడు బిందులోకి ఈ వ్యర్థ పదార్థాలు ఏవి పడకుండా బోరుకు ఉన్న నీరు వచ్చే రంధ్రం బయట ఒక తెల్లటి వస్త్రాన్ని కట్టి వడకట్టుకొని నీరు త్రాగడానికి వంట చేసుకోవటానికి చిన గొర్రిగెడ్డ గ్రామస్తులు ఉపయోగిస్తున్నారని ఈ ఇబ్బందుల నుండి బయట పడాలంటే మినరల్ వాటర్ ప్లాంట్ మరియు జలజీవన్ మిషన్ ద్వారా పైపులైన్ ఏర్పాటు చేసి తక్షణమే నీరు ఇవ్వాలని ఆదివాసి గిరిజన మహిళలు మోకాళ్లు మీద నిలుచుని జిల్లా కలెక్టర్ మేడం గారికి వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కింజాడ దేవి. కింజాడ వరలక్ష్మి. సోలం లక్ష్మి. సోలం.సన్యసమ్మ గిరిజన మహిళలు పాల్గొన్నారు.



## ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఆటోలపై కేసు నమోదు

**వి మాడుగుల (మనసులో మాట) నవంబర్ 17..** నియోజకవర్గంలో గల దేవరపల్లి లో ప్రమాదకరంగా ప్రయాణాలు అడ్డుకట్టు వేసేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు, ఆదివారం రూట్ వాచ్ చేస్తుండగా వరి కోతకు ఆటోల్లో 20 నుంచి 30 మంది ప్రయాణికులను ఎక్కించుకుంటున్న డ్రైవర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఏడు ఆటోల ఓవర్ లోడ్ కేసులను నమోదు చేశారు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జరుగుతున్న విపత్తుల వల్ల ఎన్నో వాహనాలు యాక్సిడెంట్లకు దారితీస్తున్న గనక కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వి. సత్యనారాయణ హెచ్చరించారు.

### విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులేకుండా
# కార్మికుల పై నిందలేలా
### ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు సిఐటియు ఖండన



**అనకాపల్లి, నవంబర్ 16 (మనసు లో మాట):** విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేకుండా కార్మికులు పనిచేయకపోవడం వల్లే నష్టాలు బారిన పడిందని నేపం నెట్టేయడం అత్యంత దుర్మార్గమని, ఈ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వి శ్రీనివాసరావు, ఆర్ శంకర్రావు లు పత్రికా ప్రకటనలో అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేకపోవడం వల్ల ఎక్కువ ఖర్చవడం మూలంగానే స్టీల్ ప్లాంట్ కు భారంగా మారిందన్న విషయం తెలిసి కూడా ముఖ్యమంత్రి ఈ విధంగా వ్యాఖ్యలు చేయటం అత్యంత దుర్మార్గమన్నారు. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రారంభం కాకుండానే సొంత గనులు కోసం ప్రధానితో మాట్లాడి తీసుకొస్తున్నా నని ఘనంగా చెప్పడం చూస్తుంటే పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు కూటమి ప్రభుత్వం ఏ విధంగా దాసోహం అయిందో అర్థం అవుతుందని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం వేలాది మంది రైతులు భూములు ధారా దత్తం చేసి నిర్వాసితులుగా మారడం తోపాటు ప్రభుత్వ రంగ సంస్థ కోసం ఎందరో ప్రాణ త్యాగం చేస్తే ఆ త్యాగాలను మర్చిపోయిన చంద్రబాబునాయుడు మిట్టల్ సంస్థ కోసం దాసోహం అయ్యారని విమర్శించారు. కాగా స్టీల్ ప్లాంట్ డివిడెంట్ రూపంలో వేలాది కోట్ల రూపాయలు ప్రభుత్వాలకి ఇచ్చిందని, లక్షలాది కుటుంబాలకు ఉపాధి ని కల్పించిందని, విశాఖపట్నం అభివృద్ధికి ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిందన్న విషయం తెలిసి కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఎన్నికల ముందు స్టీల్ ప్లాంట్ పోరాట శిబిరాన్ని సందర్శించిన చంద్రబాబు నాయుడు, ప్లాంట్ ను కాపాడతానన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్టీల్ ప్లాంట్ ని ఏ విధంగానైనా కాపాడడం కోసం కనీస చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ స్పీడ్ తో ఈ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరణకు పూనుకున్నట్టు ఉందని ఎద్దేవా చేశారు. ఇటీవలే వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు తొలగించడం చూస్తే ప్రైవేటీకరణకు మొగ్గుచూపుతున్నట్టు కన్పిస్తుందన్నారు. ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ కాకుండా కాపాడాలని, సొంత గనులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

## పైలట్ ప్రాజెక్ట్ గా మ్యాజిక్ డ్రెయిన్ నిర్మాణం



**కోటవురట్ల(మనసులోమాట) నవంబర్:16:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం బాపిరాజు కొత్తపల్లిలో మ్యాజిక్ డ్రైన్ నిర్మిస్తున్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా ఉపాధి హామీ పథకం నిధులతో ఈమ్యాజిక్ డ్రైన్ నిర్మిస్తున్నారు. 100 మీటర్ల డ్రైన్ నిర్మాణానికి రూ. రెండు లక్షలు ఖర్చు కాగా మొత్తం మ్యాజిక్ డ్రైన్ నిర్మాణానికి రూ.90,000 ఖర్చు అవుతుందని ఏపీఓ నాగరాజు తెలిపారు. ఈడ్రైన్ నిర్మాణంలో వివిధ రకాల సైజుల్లో గల రాళ్లను మూడు లేయర్లుగా వేసి డ్రైన్ కు ఇరువైపులా సిమెంట్ పలకలను ఏర్పాటు చేస్తారు. అలాగే ప్రతి 50 మీటర్లకు ఒక ఇంకుడు గుంతను నిర్మిస్తారని ఏపీఓ పేర్కొన్నారు. ఇలా చేయడం వల్ల ఎంతనీరు వచ్చినా బయటకు పొంగకుండా ఎక్కడికక్కడ ఇంకిపోతుందని తద్వారా దీనివల్ల దోమల బెడద ఉండదన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపుకు ఈమేజిక్ డ్రైన్ దోహదపడుతుం దన్నారు. మండలానికి ఒకటి చొప్పున ప్రస్తుతం నిర్మిస్తున్నట్లు నాగరాజు తెలిపారు.

# ఆదివాసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు



**అరకులోయ, నవంబర్ 16 (మనసులో మాట):** బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లో జరిగిన కార్యక్రమంలో ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ చేసిన ప్రసంగం ఆదివాసీల సమస్యలను పూర్తిగా విస్మరించినట్టుగా ఉందని, ఇది ఆదివాసీ సమాజానికి చేసిన ద్రోహమని సి. పి. ఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకానదం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేస్తూబిర్సా ముండా వంటి మహానుభావుడి జయంతిని పురస్కరించుకొని రాజకీయం చేయడం సరికాదని ఒడిశా ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో రాష్ట్ర సరిహద్దు సమస్యలను పూర్తిగా విస్మరించారన్నారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య ఉన్న సరిహద్దు వివాదాలు, ముఖ్యంగా కోటియా పంచాయతీ వంటి ప్రాంతాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని ఇది ఆదివాసీల హక్కులను రక్షించాల్సిన బాధ్యతను విస్మరించినట్టైననిఅంతేకాకుండా, గిరిజన మంత్రి సంధ్య రాణి అభ్యర్థన ను కూడా లెక్క చేయకుండా వ్యవహరించడం ఆదివాసీ సమాజానికి చేసిన అవమానమని లోకనాదం విమర్శించారు. ఆదివాసీలకు సంబంధించిన పదవులు, ప్రాతినిధ్యం విషయంలో ఒడిశా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇది వారి స్వార్థ రాజకీయ ఉద్దేశాలను బట్టబయలు చేస్తోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల చట్టాన్ని (ఫారెస్ట్ రైట్స్ యాక్ట్) సవరణ చేసి బలహీనపరచడం ద్వారా ఆదివాసీల జీవనోపాధిని కాలరాయడమేనని కార్పొరేట్ కంపెనీ లకోసం పెసా, గ్రామ సభ కున్న అధికారని దిక్కరించి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఎంతవరకు సమంజసం అని లోకనాథంఆరోపించారు. బిర్సా ముండా ఉత్సవాల పేరుతో ఆదివాసీ సమస్యలను అవహేళన చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. భూమి హక్కులు, అటవీ ఉత్పత్తులపై అధికారాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించడం ద్వారా బిర్సా ముండా ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల సమస్యలను పరిష్కరించకుండా, కేవలం ఉత్సవాలు జరపడం ద్వారా ఆదివాసుల సమస్యలను పక్కకు నెట్టడమేననిబిర్సా ముండా వంటి స్వాతంత్ర్య సమరయోధుడి ఆశయాలు ఆదివాసీల భూమి, అటవీ, సంస్కృతి రక్షణపై ఆధారపడి ఉన్నాయని అయితే ఒడిశా ముఖ్యమంత్రి ప్రసంగం ఈ విషయాలను పూర్తిగా పక్కనపెట్టి, రాజకీయ ప్రకటనలకే పరిమితమైందని ఒడిస్సా సీఎం చేసిన ప్రకటనపై సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, ఆదివాసీల హక్కులకోసంనిరంతరంపోరాడుతామన్నారు. ప్రభుత్వాలు తక్షణమే సరిహద్దు సమస్యలు, అటవీ హక్కులు, గిరిజన ప్రాతినిధ్యం విషయాల్లో ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు చర్చల ద్వారా సంప్రదింపులు జరపాలని లోకనాథం సలహా ఇచ్చారు.
ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స, మండల కార్యదర్శి కె. రామారావు పాల్గొన్నారు.

### యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో
# కార్తీక మాస సమారాధన మహోత్సవం



**పాయకరావుపేట (మనసులో మాట) నవంబర్ 17..** పాయకరావుపేట కురుమళ్ల లేఔట్ లో ఆదివారం యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస సమారాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుని టిడిపి నాయకులు యనమల రాజేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా కార్తీక మాస వన సమారాధన కార్యక్రమానికి విచ్చేసిన యాదవ సోదర సోదరీమణులకు యనమల రాజేష్ అభినందనలు తెలియజేశారు. యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో యనమల రాజేష్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని అద్యంతం ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోనే గురవయ్య,వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ,గదుల నూకరాజు,నమ్మి రమణబాబు,కోడి బోయిన మాణిక్యం,కురందాసు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

### గాదిగుమ్మి జలపాతం ఆహ్లాదకరమైన
# సుందర దృశ్యం



కొయ్యూరు నవంబర్ 16 (మనసులో మాట): అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో ఉన్న గాదిగుమ్మి జలపాతం ఒక సుందర దృశ్యం. ప్రతి యేటా ఈ నవంబర్ నెల నుండి ఏప్రిల్ నెల వరకు పర్యాటకుల తాకిడి ఉంటుంది.యేళ్ళ తరబడి ఉన్న గాదిగుమ్మి జలపాతం చూసేందుకు ఎక్కడెక్కడి నుండో పర్యాటకులు వస్తూ ఉంటారు. జాలువారే నీరు రాయిపై నుండి కిందకు వస్తూ ఉంటే ఆహ్లాదకరమైన అందమైన సుందర దృశ్యం చూడటానికి పర్యాటకులు తరలివస్తూ ఉంటారు. చాలా మందికి ఇదొక పిక్నిక్ స్పాట్ కూడా. పాత స్నేహితులు కలుసుకోవడానికి,పూర్వపు విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకోవడానికి ఆనందంగా గడపడానికి ఇదొక అందమైన పర్యాటక ప్రాంతంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వం దీనిపై చొరవ తీసుకుని అభివృద్ధి చేస్తే మరింత ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని పర్యాటకులు చెప్తున్నారు.

# ఆరోగ్య చికిత్సలపై సరైన అవగాహన ఉండాలి
### అల్లూరి జిల్లా జిల్లా వైద్యాధికారి నాయక్ వెల్లడి



**గూడెం/సీలేరు నవంబర్ 16:(మనసు లో మాట)..** నేడు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి తన సహ సిబ్బందితో తన కార్యాలయంలో మార్యాద పూర్వకంగా కలిసి తమ సంస్థ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యాక్రమాలపై నిర్వహిస్తున్న ఉచిత అవగాహన కార్యాక్రమాలను వివరించారని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ తెలియజేసారు. షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మండలాల పరిధి గ్రామాలలో సందర్శించి గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు కాలానుగునంగా ఎదుర్కుంటున్న వ్యాధుల గూర్చి, ఆరోగ్య చికిత్సలపై సరైన అవగాహన లేక నిర్లక్ష్యం చేయుట గూర్చి, గర్భిణీలు తీసుకొనే పౌష్టికాహారం గూర్చి రక్తహీనత నివారణకు తీసుకొను జాగ్రత్తల గూర్చి, డోలి మోతల నివారణ గూర్చి మరియు ఇతర వైద్య సేవలపై తమ సంస్థ తరుపున గిరిజ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సేవలపై అవగాహన కార్యాక్రమాలపై వివరించడం జరిగింది. పై విషయమై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న మండలాల పరిధి గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు నిరక్షరాస్యులు అధికంగా ఉండటం వలన ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి సుదూర ప్రాంతం ఉండుట, అధిక గ్రామాలకు రోడ్డు వసతి లేక పోవుట మున్నగు సమస్యలు ఉన్నందున స్వచంద సేవా సంస్థల యాజమాన్యం స్పందించి గ్రామాలలో విరివిగా సందర్శించి ప్రభుత్వ శాఖ చేపట్టు వైద్య ఆరోగ్య కార్యాక్రమాలపైన, మాతా శిశు సేవల పైన, గిరిజన ప్రాంతంలో ప్రభాలే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలపైన, విద్యార్ధిని విద్యార్థులకు మరియు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యాక్రమాలు, సదస్సులు నిర్వహించాలని కోరారు.
ఈ కార్యాక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి కృష్ణమూర్తి నాయక్ షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మొస్య ప్రసన్న కుమారి మరియు సిబ్బంది పాల్గున్నారు.

# బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్‌లి



**బుచ్చయ్యపేట, నవంబర్ 16 మనసులో మాట:** ఆకస్మిక తనిఖీల లో భాగంగా విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, ఐపీఎస్ ఆదివారం బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై ఏ.శ్రీనివాసరావు డీఐజీ కి సాదర స్వాగతం పలికారు. డీఐజీ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, దర్యాప్తు విధానాలు, పెండింగ్ కేసుల ప్రగతిని ఖచ్చితంగా పరిశీలించి, అవసరమైన సూచనలు అందించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు, తరచూ ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడే వారిని గుర్తించి కౌన్సిలింగ్, రెహాబిలిటేషన్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణ కోసం గ్రామ స్థాయిలోనే ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, బ్యాంకు ఖాతాలు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను రహస్యంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ప్రజల్లో నాటాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల తగ్గింపు లక్ష్యంగా ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్ - సీట్‌బెల్ట్ వాడకం పై నిరంతర తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను త్వరితగతిన డిస్పోజ్ చేయాలని తెలిపారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, మహిళా చట్టాలపై అవగాహన, హెల్ప్‌లైన్‌ల వినియోగంపై గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు.నేరాల నిరోధకతలో కీలకమైన సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి, వాటి ఏర్పాటు కోసం గ్రామస్థులతో సమన్వయం చేయాలని ఆదేశించారు. తరువాత సిబ్బందితో సమావేశమై, నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజాసేవ ధోరణితో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ తనిఖీలో ఎస్సైలు ఏ.శ్రీనివాసరావు, రఘువర్మ, నారాయణరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




### సుజాతనగర్ లో ఆదర్శ్ విద్యార్థుల

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 16 :** జీవిఎంసీ 97వ వార్డు సుజాతనగర్ లో ఆదర్శ్ డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆంధ్రా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్తంగా నవంబర్ 17 నుండి 23 వరకు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆదర్శ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు. ఈ క్యాంపులో మొదటి బ్యాచ్ గా 50 మంది ఆదర్శ్ విద్యార్థులు, పీఓ మంజుల పాల్గొంటారని తెలిపారు. నవంబర్ 18 న మెడికవర్ హాస్పటల్ భాగస్వామ్యంతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని, క్యాన్సర్ టెస్ట్ (సర్వేకల్ క్యాన్సర్), ఈసీజీ (2%ఱ% ఎకో టెస్ట్), షుగర్ టెస్ట్, బీపీ, జనరల్ మెడిసిన్స్, డాక్టర్ కన్సల్టెన్సీ తదితర ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని ఆదర్శ్ ఎన్ఎస్ఎస్ పిఓ మంజుల తెలియజేశారు. ఈ సదావకాశాన్ని సుజాతనగర్ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి. థియోఫిలస్ మాట్లాడుతూ 7 రోజుల స్పెషల్ క్యాంపులో మెడికల్ క్యాంప్ ఒక భాగమని ఈ మెడికల్ క్యాంప్ వలన సమాజక సేవలో ఆదర్శ్ భాగమవడం ఆనందదాయకం అన్నారు. స్పెషల్ క్యాంపులో పర్యావరణ, జీవవరణ వ్యవస్థపై అవగాహన, నీరు, విద్యుత్ ప్రాధాన్యత, భూ రక్షణ, ప్లాస్టిక్ నిషేధం, కలుషిత నీరు వలన వచ్చే రోగాలు, స్వచ్ఛభారత్, క్లీన్ అండ్ గ్రీన్ మొదలగు కార్యకలాపాలు నిర్వహించి, ఆదర్శ్ విద్యార్థులు సమాజ సేవలో ముందుంటున్నారని తెలిపారు.

## వ్యాసరచన పోటీలు



**విజయనగరం (మనసులో మాట):** నవంబర్ 16::58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను రెండవ రోజులో భాగంగా గురజాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉదయం 10 గంటల నుండి పుస్తక ప్రదర్శన హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మధ్యాహ్నం ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు న్యాయ నిరీ?తలుగా విశ్రాంత ఉపాధ్యాయులు పశుపర్తి సన్యాసిరావు మరియు ఎస్కే భాషా వ్యవహరించారు అనంతరం గ్రంథాలయంలోని వివిధ రకముల్కెన పుస్తకాలను విద్యార్థులకు పుస్తక ప్రదర్శన ద్వారా వీక్షించడం జరిగింది కార్యక్రమంలో కార్యదర్శి బి. లక్ష్మి గ్రంథాలయ అధికారి ఎస్. జ్యోతి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెయిట్ లిఫ్టర్ మృతి



**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 16:** రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్తున్న వెయిట్ లిఫ్టర్‌ను మృత్యువు కబళించింది. పోటీల్లో పాల్గొనేందుకు స్కూటీపై వెళ్తున్న ఆ వెయిట్ లిఫ్టర్ కు లారీలు రూపంలో మృత్యువు వెంటాడిరది. ఇందుకు సంబంధించిన వివరాలను టూ టౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నెల్లిమర్ల మండలం కొండవెలగాడ గ్రామానికి చెందిన తాడుతూరి భాస్కరరావుకు తాడుతూరి సత్య జ్యోతి (26),సరోజా గాయిత్రి ఇద్దరు కుమార్తెలు.ఇద్దరు వేయు వెయిట్ లిఫ్టింగ్ లో మంచి పథకాలు సాధించారు.సత్య జ్యోతి ప్రస్తుతం విశాఖపట్నం వాల్తేరు రైల్వే డివిజన్లో కార్యాలయంలో క్లర్కుగా పనిచేస్తుంది. శనివారం రాత్రి కొండవెలగాడ గ్రామంలో వెయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతున్నాయి. ఆ పోటీల్లో పాల్గొనేందుకు సత్య జ్యోతి తో పాటు తన అక్క సరోజ గాయత్రి స్కూటీపై కొండవెలగాడ వెళ్తున్నారు. విజయనగరం పట్టణం వైయస్సార్ నగర్ దాటాక ప్రక ృతి లేఔట్ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ స్కూటీ నీ ఢీ కొనడంతో సత్య జ్యోతి అక్కడికక్కడే మ ృతి చెందింది. విషయం తెలుసుకున్న రెండో పట్టణ సిఐటి శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని మ ృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కొండవెలగాడ లో విషాద ఛాయలు...వెయిట్ లిఫ్టర్ సత్య జ్యోతి మృతిచెందన్న వార్త కొండవెలగాడ గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు క్రీడాకారులు తీవ్ర విషాదంలోకి వెళ్లారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తుందని తన స్నేహితులకు చెప్పిన సత్య జ్యోతి ఇంతలోనే లారీ లోపంలో అనంత లోకాలకు చేరడానికి వారు జీర్ణించుకోలేకపోతున్నారు

# పూడిమడక లో ఎంపీటీసీ పనులు నిలిపివేయాలి



**అచ్చుతాపురం (మనసులో మాట): నవంబర్ 16:** ఒకటవ ఎంపీటీసీ. పూడిమడకలో ఎంపిటిసి పనులు నిలిపివేయాలని పూడిమడక లో గ్రామ సభ పెట్టి ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ మేరకు ప్రభుత్వం నడవాలని కోరుకుంటూ అలాగే రెండవ ఎంపిటిసి పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ పనులు వెంటనే ప్రారంభించాలని మూడవ ఎంపీటీసీ పరిధిలో పూడిమడకలో పెండింగ్ ఉన్న ప్యాకేజీలు అమలు చేయాలని ఇక్కడ ఉన్న ఎస్ సి జెడ్ లో కంపెనీలో పూడిమడక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పూడి దగ్గర ఉన్న ఎఫ్లిన్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి విడుదలవుతున్న విషవాయువులు నుండి వచ్చే గాలి కాలుష్యం వల్ల పూడిమడక ప్రజలు తీవ్రమైన అనారోగ్యం గురవుతున్నారని ఈ సమస్యలన్నీ స్థానిక ఎమ్మెల్యే విజయ్ కుమార్ చెప్పడానికి పూడిమడక ప్రజలు ప్రయత్నం చేయగా వినకుండా వెళ్లిపోయిన ఎమ్మెల్యే ఇలాగే జరిగితే రానన్న రోజుల్లో పూడిమడక నుండి అతి భారీ స్థాయిలో ఉద్యమాలు జరిగితాయని కూటమి ప్రభుత్వానికి పూడిమడక వైయస్సార్సీపి హెచ్చరిస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఉమ్మడి జగన్ ఉమ్మడి అప్పారావు పైడయ్య అప్పారావు శ్రీను అప్పలరాజు పోలయ్య మల్లికార్జున జగదీష్ ఎర్రయ్య రాజు తాతారావు నూకరాజు తదితర మత్స్యకారులందరూ పాల్గొన్నారు.

# సత్యసాయి జయంతి..రాష్ట్ర పండుగా?!

### భారత నాస్తిక సమాజం ఎద్దేవా



**విజయనగరం (మనసులో మాట): నవంబర్ 16:** సమాజంలో మూఢనమ్మకాలను ప్రోదిచేసి గాల్లో విభూది..నోటిలో శివలింగం తీసి ప్రజలను మూఢనమ్మవాకలవైపు నెట్టిన పుట్టపర్తి సాయిబాబా జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా చేయడం గర్హనీయమని భారత నాస్తిక సమాజం నేషనల్ కో-ఆర్డినేటర్ జె.రవి ఎద్దేవా చేశారు. ఆదివారం పాత్రికేయుల సమావేశాన్ని కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సత్యసాయి ఆశ్రమానికి లక్షలాది రూపాయలు వచ్చాయని అదీగాక ఇప్పుడు ప్రజావిరాళాలు, రాష్ట్ర ప్రభుత్వ ఖర్చులతో వేడుకలు నిర్వహించడం సరైయినది కాదని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జోగినాయుడు మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలపై భారత నాస్తిక సమాజం ఎప్పుడూ నిఘూ పెడుతుందని.... తాయెత్తులు, చిల్లంగి లాంటి వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని అన్నారు. మూడనమ్మకాలతో ప్రజల విశ్వాసాన్ని సొమ్ముచేసుకోవడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మూడనమ్మకాల నిర్మూలనకు ప్రత్యేక చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఆ చట్టం అమలులో ఉందని గుర్తు చేశారు. మహిళా రాష్ట్ర నాయకురాలు సునీత నూతన కార్యవర్గం నుంచి ఎస్సీ కృష్ణప్రసాద్ (జిల్లా అధ్యక్షులు) బి.జోగినాయుడు (ప్రధాన కార్యదర్శి) కమిటీ సభ్యులు పి.షణ్ముక రావు, మీసాల సీతారాం కార్యవర్గ సభ్యులుగా పాల్గొన్నారు.

# టిటిడిలో భగవద్గీత శ్లోక పోటీలకు స్పందన



**విజయనగరం: (మనసులో మాట): నవంబర్ 16:** తితిదే.హిందూధర్మ ప్రచారపరిషత్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం టిటిడి ప్రాంగణంలో వచ్చేనెల 1న గీతా జయంతిని పురస్కరించుకుని భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. నలభైమంది విద్యార్థినులు పాల్గొని భక్తిభావంతో తమప్రతిభ వ్యక్తంచేసారు. వీరిలో సీనియర్స్ విభాగంలో ప్రథమస్థానం ఎం.హామిని (8వతరగతి)కె.మౌనిక .8వతరగతి .ద్వితీయ స్థానం డి.శరణ్య (ఆరవతరగతి) తృతీయ స్థానంలో, జూనియర్స్ విభాగంలో ఏడవ తరగతి విద్యార్థినులు ఎం.పల్లవిదుర్గ ,కె.రోషిణి, కె.రంజిత లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు.వీరికి గీతాజయంతి న జరుగు సభాకార్యక్రమంలో బహుమతులు అందజేస్తున్నట్లు హెచ్ డిపిపి ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యాంసుందర్ తెలిపారు. ఎస్.కోట రామన్ విద్యామందిర్ ఉపాధ్యాయులు కె.శ్రీనివాసాచార్యులు, కె.శ్రీనివాసరాజు, రఘుమండ జడ్పి ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థలకు ప్రశంసాపత్రాలు అందజేసారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి శ్రీనివాస్



**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 16:** విద్యాలయం, దేవాలయం వలె గ్రంథాలు కొలువైయున్న గ్రంథాలయం కూడా పవిత్రమైన ప్రదేశమేనని దేవాలయం వంటిదని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు . జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ ఆధ్వర్యంలో గురజాడ స్మారక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అనునిత్యం చదువుకుంటూ వారానికి ఒక్కసారైనా గ్రంథాలయానికి వెళ్లి అభ్యసించడం అలవాటు చేసుకోవాలని అప్పుడే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ మంచి పుస్తకం తల్లిలా లాలించి, తండ్రిలా నడిపించి, గురువుగా మనసులో జ్ఞానాన్ని నింపుతుందని, మిత్రుడిలా మన వెంటే ఉండి, సమాజంలో గౌరవం తెస్తుందని, కష్ట సమయంలో తోడుగా నిలిచి, సరైన మార్గాన్ని చూపుతుందని పేర్కొన్నారు . కార్యక్రమాన్ని విజయనగరం వాసవి ఫౌండేషన్ అధ్యక్షులు మండవిల్లి వెంకటరాజు , సంఘం గౌరవ అధ్యక్షురాలు పెనుమజ్జి విజయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ సందరరేగా జిల్లాలో 15 పాఠశాలలకు చెందిన 300 మంది ఉత్తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి లక్ష్మి , సంఘం ఉపాధ్యక్షులు గీతాంజలి శ్రీనివాస్ ,కార్యదర్శి ఎం సుభద్రా దేవి ,గిరిజా ప్రసన్న ,దుద్దు కామేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### 14 మంది ప్రముఖ వైద్య నిపుణులు హాజరైన ఈ శిబిరం లో 250 మంది రోగులకు వైద్య సేవలు అందాయి






**అనకాపల్లి, నవంబర్ 16 (మనసులో మాట):** ఆనకాపల్లి గవరపాలెం జివిఎంసి చిన్న హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ భువన మెమోరియల్ ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు కు విశేష స్పందన లబించింది. ఈ ఉచిత బహుళ వైద్య విభాగాల వైద్య శిబిరం ను లీడర్ సంపాదకులు, రైటర్స్ అకాడమీ ఛైర్మెన్ వి. వి రమణమూర్తి, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ప్రారంభించారు. ఈ శిబిరం విశాఖ ఉక్కు ప్లాంటు డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పనిచేసిన, ప్రసిద్ధ రచయిత, కార్టూనిస్ట్, కాలమిస్టుగా పేరు గాంచిన డాక్టర్ ఎం.వి.జె. భువనేశ్వరరావు స్మృతికి అంకితమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు మాట్లాడుతూ యువ వైద్యులు అందరూ నెలలో రెండు రోజులు ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. లీడర్ దినపత్రిక సంపాదకులు వి.వి రమణమూర్తి మాట్లాడుతూ వైద్యం ఖరీదు అయిపోవడం వల్ల పేద ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని స్వర్గీయ డాక్టర్ ఎం.వి.జె భువనేశ్వరరావు కుమారులు డాక్టర్ మల్ల నవ్య తేజ (అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ సర్జరీ, జిఐఎంఎస్ఆర్) డాక్టర్ హర్ష చైతన్య నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరం నిర్వహించినందుకు వారికి పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కాగా ఈ శిబిరంలో 14 మంది ప్రముఖ వైద్య నిపుణులు హాజరై వైద్య సేవలు అందించారు.శిబిరం లో 250 మంది రోగులకు వైద్య సలహాలు ఇచ్చి, 150 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 30 మంది రోగులకు ఉచిత కంటి (క్యాటరాక్ట్) శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు గుర్తింపు జరిగింది. అనంతరం శిబిరానికి హాజరైన వ్య నిపుణులను మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అభినందిస్తూ జ్ఞాపికలు అందించారు. అలాగే డయాగ్నాస్టిక్ వైద్య నిపుణులను రైటర్స్ అకాడమీ ఛైర్మెన్ వి.వి రమణమూర్తి అభినందించడం జరిగింది. అలాగే గవరపాలెం ఎం.జి.హెచ్ స్కూల్ ఎన్ సిసి విద్యార్థులు స్వచ్ఛందంగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిహెచ్ మహాలక్ష్మీ,ఎన్ సిసి ఆఫీసర్ కె. జనార్ధన్, ఎస్. వి నరసింహం, మళ్ల సత్యనారాయణ, శిలపరశెట్టి బాబి, హర్ష, రాజు, గణేష్,ఎన్. మహేష్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# 95వ వార్డులో శరవేగంగా అభివృద్ధి పనులు

### కార్పొరేటర్ ముమ్మన దేముడు

**పెందుర్తి (మనసులోమాట) నవంబరు 16..** జీవీఎంసీ 95వ వార్డులో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు వెల్లడించారు. వార్డు పరిధిలోని చీమలాపల్లి నియర్ ఎమ్ఈఎస్ లే అవుట్ కోలనిలో జీవీఎంసీ నిధులు 35.10 లక్షలతో జరుతున్న నూతన సిమెంట్ రోడ్డు పనులను ఆదివారం పెందుర్తి బిజెపి నాయకులు, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ ముమ్మన మాట్లాడుతూ 95 వ వార్డులోఎక్కడా లేనంతగా పనులు జరుగుతున్నాయని, వార్డులో అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాగా నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలని వాటరింగ్ తప్పనిసరని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ భద్ర, బిజెపి 95,97వ వార్డుల సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన వెంకట సంతోష్, టిడిపి సీనియర్ నాయకులు సబ్బవరపు డాక్టర్ ప్రకాష్, కోలని ప్రతినిధులు బొట్ట గోవింద్, ఫణి, సత్తిబాబు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థుల 'స్పైస్' సందడి




**పాయకరావుపేట (మనసులోమాట) నవంబరు 16..** శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు "స్పైస్" (శ్రీ ప్రకాష్ ఇంటర్ క్రియేటివ్ ఎనర్జీస్ ) ప్రోగ్రాం పేరిట సందడి చేశారు.విద్యార్థులంతా కలసి శనివారం,ఆదివారం ఆట పాటలతో రోజంతా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. రోజంతా నృత్యాలతో సందడి చేశారు. విద్యార్థులకు తమ దైనందిన కార్యక్రమాలకి విభిన్నంగా పూర్తిగా ఆటపాటలతో గడపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇంచార్జి డి. శ్రీ లక్ష్మి, శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్య పఠనంతోనే మానసిక వికాసం

### రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు




**పాయకరావుపేట నవంబర్ 16 మనసులో మాట..** పద్య పఠనంతోనే విద్యార్థులకు మానసిక వికాసం లభిస్తుందని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు అన్నారు.మూడవ రోజు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు విచ్చేశారు.చిన్నారులు పాఠకులు కోసం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం గ్రంధాల ఇన్చార్జ్ అధికారి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో మూడవరోజు విద్యార్థులకు పద్య పఠనం పోటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట నాటక అకాడమీ డైరక్టర్ పల్లా విలియం కేరి,కంకిపాటి వెంకటశ్వరావు, బొంది కాశీ విశ్వనాథ్,పెదిరెడ్డి శ్రీను, గొర్రెల రాజ బాబు,మజ్జురి నారాయణరావు,గూటూరి శ్రీను,గొల్లపల్లి నాగు,వేములపూడి అప్పారావు, అది రాజన్, ఉపాధ్యాయలు,గ్రామ పెద్దలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో పాత్రికేయులదే కీలకపాత్ర

### - మేయర్ విజయలక్ష్మి





**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 16:** సమాజంలో పత్రికలు ఎంతో కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య పత్రికలు వారధి లాంటివని, స్వాతంత్ర ఉద్యమంలో పత్రికలు ఎంతో కీలక పాత్ర పోషించాయని నగర మేయరు మేయర్ వెంపడాపు విజయలక్ష్మి శ్లాఘించారు. ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబటిసత్రం జంక్షన్ వద్దనున్న ప్రసిద్ధ పాత్రికేయులు సర్ సి.వై. చింతామణి విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు సీనియర్ జర్నలిస్టులను ఆమె సత్కరించారు.కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజాన్ని జాగ ృతి చేసి సమాజానికి మంచి ఫలితాలను రాబట్టడంలో పత్రికా ప్రతినిధులు అహర్నిశలు శ్రమించడం గొప్ప విషయమని అన్నారు. పత్రిక ప్రతినిధులకు అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శివప్రసాద్, మహాపాత్రో, లింగాల నర్సింగరావు, ఎం.ఎస్.ఎన్.రాజు, పంచాది అప్పారావు,రాధకృష్ణ, సముద్రాల నాగరాజు,డేవిడ్ రాజ్, ఎలి శెట్టిసురేష్, జీవి.ప్రసాద్, లక్ష్మణరావు , వై.ఎస్ పంతులు, సీనియర్ పాత్రికేయులు ఎలి శెట్టిసురేష్, జీవి.ప్రసాద్, ఎం.విజయభాస్కర్‌లను నగర్ మేయర్ విజయలక్ష్మి చేతులమీదుగా యూనియన్ సత్కరించింది. అలాగే మహిళా పాత్రికేయులు దేవి, సీమ, విజయలక్ష్మి, సునీతరెడ్డిలను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అల్లూరి పార్కును సందర్శించిన ఐజేయు సెక్రెటరీ జనరల్ సోమసుందర్

**గొలుగొండ (మనసులో మాట) నవంబర్ 16 :** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ సోమసుందర్ ఆదివారం గొలుగొండ మండలం కృష్ణా దేవి పేటలో గల అల్లూరు పార్కును సందర్శించారు. చింతపల్లిలో నిర్వహించిన పాత్రికేయుల శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. అనంతరం కృష్ణాదేవిపేటలో అల్లూరి పార్కును సందర్శించి అల్లూరి, గంటన్న దొర సమాధులకు నివాళులర్పించారు. అలాగే కృష్ణదేవిపేట పాత్రికేయులు ఏర్పాటుచేసిన జాతీయ పత్రిక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ, కృష్ణదేవిపేట పాత్రికేయులు పాల్గొన్నారు.

## భారీ అన్నసమారాధన



**గాజువాక (మనసులోమాట) నవంబర్ 16:** దయాల్ నగర్ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా 7 వేల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు కష్టం పంటలను తెలియజెప్పేలా ఏర్పాటు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నరసింహ పాత్రుడు, టీడీపీ నేత పల్లా రమణ, పెంటకోట నాగేశ్వరరావు, పేర్ల సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

## నేను నా యువత కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్యుతాపురం నవంబర్ 16 మనసులో మాట..** మండలంలోని పూడిమడకలో నేను నా యువత కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గలు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఎరిపల్లి కిరణ్, మాజీ సర్పంచి మెరుగు బాపు నాయుడు, ఒరుపుల శంకర్, ఏం. కాసుబాబు తెలుగుదేశం మరియు జనసేన బీజెపి కూటమి నాయకులు మత్స్యకారులందరూ పాల్గొన్నారు.

## జర్నలిజం తోనే సమాజ శ్రేయస్సు

### టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు



**అనకాపల్లి, నవంబర్ 16 (మనసులో మాట):** సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ, ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునేది పాత్రికేయులేనని తెలుగుదేశం పార్టీ జిల్లా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం సంధర్భంగా ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు నవంబర్ 16 న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ను ఏర్పాటు చేశారని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం నవంబర్ 16 న జాతీయ పత్రికా దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నిరక్షరాస్యత రూపుమాపడంలో పత్రికారంగం పాత్ర ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా నిరుద్యోగ సమస్యను ఎక్కడకక్కడ వెలుగు తీసి ప్రభుత్వాన్ని మేల్కొల్పడంలో పత్రికలు ముందుండే నడిపించాయన్నారు. అలాగే మహిళలు చేపట్టిన సారా ఉద్యమానికి చక్కని స్ఫూర్తిదాయకమైన మద్దతును ఆనాడు పత్రికా రంగం ముందుండి నడిపించిందని, పత్రికలు లేని సమాజాన్ని చూడలేమన్నారు. అందుకే అంతటి ప్రాధాన్యత కల్గిన జర్నలిస్ట్ లకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు వెంకటరావు తెలియజేశారు.

# సత్యసాయి సంస్థల సేవలు గొప్పవిరి

## సీపీ శంకబ్రత బాగ్చీ



**గాజువాక (మనసులో మాట) నవంబర్ 16..** త్రాగునీరు, విద్య, వైద్య రంగాల్లో సత్యసాయి ట్రస్టు చేస్తున్న సేవలు ఆమోఘమని విశాఖ నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ అన్నారు. సత్యసాయి శతవర్ష జన్మదినోత్సవ వేడుకలు పెదగంట్యాడ సమీపం వెంపళ్ళ నగర్ లో పెదగంట్యాడ సమితి, వెంపళ్ళ నగర్ భజన మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 400 మంది నారాయణులకు 40 రకాల నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవ అన్నది సత్యసాయి ఆలోచన విధానం నుంచి పుట్టుకొచ్చిందన్నారు. ఆయన చూపిన మార్గంలో దేశవ్యాప్తంగా ఉన్న సత్యసాయి భక్తులు పేదలకు అనేక సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరిలోనూ ఆధ్యాత్మిక భావాలు, సేవా లక్షణాలు కలిగినప్పుడే సమాజం అభివృద్ధి వైపు వెళ్తుందని అన్నారు. మానవ సేవ అన్నింటికన్నా గొప్పదని పేర్కొన్నారు. శంకర్ సాయిరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంకటరామయ్య, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, చందు, టీడీపీ నేత పల్లా రమణ, సిఐలు శ్రీనివాస్, కామేశ్వరరావు, సమితి కన్వీనర్ బీరా బాబూరావు, భజన మండలి కన్వీనర్ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ అభివృద్ధికి కృషి చేయండి



**నక్కపల్లి నవంబర్ 16 మనసులో మాట..** నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంఘ గౌరవాధ్యక్షులు శ్రీపాద సత్యదేవ శర్మ అన్నారు. ఆదివారం తాలూకా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పెనుగొల్లు జాతీయ రహదారి పక్కన కొబ్బరి తోటలో వన సమారాధన ఘనంగా నిర్వహించారు. లక్కపల్లి ఎస్ రాయవరం మండలాలకు చెందిన బ్రాహ్మణ బంధువులు విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు సత్యదేవ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఎవరికైనా సాయం చేసే దిశగా ఎదగాలని అన్నారు. అనంతరం అధ్యక్షుడు డి.వి.రామారావు మాట్లాడుతూ దాతలు సహకారంతో నక్కపల్లి లోని సంఘ భవనం నిర్మాణం పూర్తయిందని దాని నిమిత్తం బ్రాహ్మణ బంధువులు ఎవరైనా శుభకార్యముల కొరకు వినియోగించుకోవాలనుకుంటే అందుబాటులోకి వచ్చిందని అన్నారు. ఎవరైనా సభ్యులకు ఇబ్బంది కలిగితే సంఘం తరఫున పోరాడి సాయం చేయాలని అన్నారు. ఉదయం ఉసిరి వృక్షం వద్ద పూజల నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే వన సమారాధన కార్యక్రమంలో భాగంగా భారీ భోజన ఏర్పాట్లు నిర్వహించారు. అనంతరం మహిళలు, పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలో పాటలు ఆడి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో గుమ్ములూరు సిద్ధాంతి గారు, గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, ఆచంట రామకృష్ణ, శ్రీపాద ప్రణవరాం, దాతారం మురళీకృష్ణ, పెద్ద బాబి గారు, దేవులపల్లి బాబి గారు, తదితర పెద్దలు సంఘ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# తుక్కు దుకాణంలో వ్యర్థ రసాయనాలు అగ్నికి ఆహుతి



**పరవాడ, (మనసులో మాట) నవంబర్ 15..** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం గొల్లపేట తుక్కు దుకాణంలో ఫార్మా వ్యర్థ రసాయనాలు భగ్గు మన్నాయి. పరవాడ ఫార్మాసిటీ పరిసరాలలో తుక్కు దుకాణాలు విచ్చలవిడిగా ఏర్పడ్డాయి. అటు అనకాపల్లి పిసిబి అధికారులు, ఇటు పరవాడ పోలీస్ అధికారుల సహకారంతో ఫార్మా వ్యర్థ రసాయనాలు కంటైనర్ లను తుక్కు దుకాణాల ముసుగులో నిల్వ ఉంచుతున్నారు. వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకి కొంతమేర వ్యాపించడంతో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. తుక్కు దుకాణాల సమీపంలో నిప్పు పుడితే పెను ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పరవాడ మండల పరిధిలో ఎంఎస్ ఎంఈ పార్కులో గతంలో అనేకసార్లు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. వీటిపై పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ కాలుష్య కారకాలు ఎక్కడ కానరాలేదని పిసిబి అధికారులు సమాధానమివ్వడం చూస్తే ఆందోళన కలగక మానదు. శనివారం మధ్యాహ్నం లంకెలపాలెం గొల్లపేట ప్రాంతంలోని స్క్రాప్ దుకాణంలో మంటలు ఎగిసిపడుతున్నాయి. వ్యర్థ రసాయనాలు దహనం కారణంగా దట్టమైన కాలుష్య పొగలు వ్యాపించాయి. ఈ దట్టమైన పొగలు కాలుష్య కారకాలను పర్యావరణంలోకి విడుదల చేస్తున్నాయి. ఇంత జరిగిన పిసిబి అధికారులు కనీసం స్పందించకపోవడం ప్రజల్ని భయాందోళనకు గురిచేస్తుంది. పరవాడ అనకాపల్లి అగ్నిమాపక దళాలు గంటల కొలది శ్రమించి ఎట్టకేలకు మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ కాలుష్యం మేఘాలు కమ్మేయడంతో ప్రజలు ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇనుప తుక్కు నిల్వ కేంద్రాలకు కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని ఇటీవల జిల్లా కలెక్టర్ ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాటలు బఖేకాతరు చేస్తూ ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు రాజకీయ సిఫార్సులతో విద్యుత్ సరఫరా చేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కూడా అగ్ని ప్రమాదాలకు కారణం అవుతుంది. జనవాసాల మధ్య తుక్కు దుకాణాలు ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాలతో ప్రజల్ని భయ ఆందోళనలకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## ఎంపీడీఓ కు చెప్పినా

# వీధి బల్బులు వేయించని వైనం



**కొయ్యూరు నవంబర్ 16 (మనసులో మాట):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రావణాపల్లి పంచాయితీలోని తోటలూరు గ్రామంలో వీధి బల్బులు సరిగా వెలగటం లేదని గత మూడు నెలల క్రితం గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శి కి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కి చెప్పటం జరిగింది. గ్రామస్తులు చెప్పిన నెల రోజుల తర్వాత కొన్ని చోట్ల మాత్రమే వీధి లైట్లు వేయించారు. కొన్ని చోట్ల మాత్రమే వీధి బల్బులు వేయించి మరి కొన్ని చోట్ల ఎందుకు వదిలేసారని పంచాయితీ కార్యదర్శిని గ్రామస్తులు అడగగా మిగిలిన చోట్ల కూడా వేయిస్తానని సుమారుగా నెల రోజుల నుండి అదే మాట చెప్తున్నారు కానీ వేయించటం లేదు. దీంతో ఈ విషయమై కొయ్యూరు ఎంపీడీఓ కు చెప్పి వారం రోజులు అవుతున్నా కూడా నేటికీ వీధి బల్బులు వేయించలేదు. దీనిని బట్టి కొయ్యూరు మండలంలో ప్రజల కోసం సక్రమంగా పని చేయాల్సిన అధికార యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తుందో ఇంత కన్నా ఉదాహరణ మరొకటి చెప్పాల్సిన అవసరం లేదనే చెప్పుకోవాలి. మరి వీధి బల్బులు పూర్తిగా ఎప్పుడు వేయిస్తారో చూడాలి మరి. దీనికి తోడు ఈ మధ్య మొంథా తుఫాన్ తర్వాత కూడా రెండు మూడు రోజులు వరకు కొన్ని చోట్ల నీరు కూడా అలాగే నిల్వ ఉండింది. పంచాయితీ స్థాయి అధికారులు కనీసం బ్లీచింగ్ చల్లించాలనే ఆలోచన కూడా చేయకపోవడం గమనార్హం.

# ఘనంగా ఉమా గౌరీసమేత రామలింగస్వామి వారి రుద్ర పూజ కార్యక్రమం

## అకట్టుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్, వైధిక ధర్మసంస్థాన్ అధ్వార్యన స్వామి నిర్మలానంద ప్రవచనాలు



**అనకాపల్లి, నవంబర్ 16 (మనసు లో మాట):** అనకాపల్లి గవరపాలెం శ్రీ పెదరామ స్వామి దేవస్థానంలో ఆదివారం ఆర్ట్ ఆఫ్ లివింగ్, వైదిక ధర్మ సంస్థాన్ ఆధ్వర్యంలో స్వామి నిర్మలానంద చే శ్రీ ఉమా గౌరీ సమేత రామలింగేశ్వర స్వామి కి రుద్ర పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శాస్త్రోకంగా వేద మంత్రాలు నడుమ ఓం నమశ్శివాయ మంత్ర ధ్వని తో స్వామి నిర్మలానంద రుద్ర పూజ జరిపారు. ఈ సందర్భంగా స్వామి నిర్మలానంద ప్రసంగించారు కర్మ సిద్ధాంతం, ఆధ్యాత్మిక విషయాల పై భక్తులకు మంచి జ్ఞానాన్ని పెంపోందించే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, కొణతాల సత్యనారాయణ, జివిఎంసి కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ విల్లూరి పైడారావు, బోతుల సురేష్, మళ్ల శ్రీను, కర్రీ శివుడు, బొడ్డేడ శంకర్రావు, కర్రీ అప్పాజి, విల్లూరి రాజశేఖర్, ఒమాల కాశి, పెతకంశెట్టి శ్రీనివాసరావు, కొణతాల అప్పలనాయుడు, కోరిబిల్లి ఆరుద్ర పాల్గొన్నారు.



# నూతన బోర్ ప్రారంభోత్సవం

**గాజువాక (మనసులోమాట) నవంబర్ 16..** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీ లక్ష్మిపురం శ్రీ సత్య సాయి బాబా మందిరం సమీపంలో నూతనంగా బోర్ వేయడం జరిగింది. ఈ బోర్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం (జగన్) పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సత్యసాయిబాబా శత జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. అందులో భాగంగా బాబా గుడి సమీపంలో జీవీఎంసీ నిధులతో ఒక బోర్ వెయ్యడం జరిగింది ఈనెల 23వ తారీకున జరగబోయే జయంతి వేడుకల్లో వార్డ్ ప్రజలందరూ పాల్గొని బాబా కృపకు బాధ్యతలు అవుతారని. కార్యక్రమంలో భాగస్వామి చేసిన కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్ రాజు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, చొప్ప నూకరాజు, బొడ్డేటి దేముళ్ళు, గండేపల్లి రాము, మాటూరి రాము, కర్రి కృష్ణ, ఆదినారాయణ, రాంబాబు నాగేశ్వరావు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## ధూళి దుమ్ము బూతులతో ఇబ్బంది పడుతున్న

# దిబ్బపాలెం నిర్వాసితులు



**అచ్యుతాపురం నవంబర్ 16 మనసులో మాట..** దిబ్బపాలెం ఎస్ఈ జెడ్ కాలనీలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి. సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వాసితులతో నిరసన. సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము సిఐటియు మండల కన్వీనర్ కె సోము నాయుడు మాట్లాడుతూ ఎస్ఈజెడ్ నిర్వాసిలంతా ఫార్మా కంపెనీలు వ్యర్థాలు కాలుష్యం కోరల్లో ఇబ్బంది పడుతున్నారు మూల్గే నక్క మీద తాటి కాయ పడినట్టుగా ఎస్ఈ జెడ్ కాలనీలో భారీ వాహనాలు రాకపోకలతో రోడ్లు పెద్ద గుంతలు పడ్డాయి దీనివలన వాహనాలు రాకపోకలతో దుమ్ము ధూళి గాల్లో కలిసి చుట్టుపక్కల ఇళ్లపై పెద్ద ఎత్తున దుమ్ము చేరుతుంది పిల్లలు, వృద్దులు ప్రజలు దుమ్ము ధూళితో దుమ్ము ధూళితో సతమతమవుతున్నారు ఎగురుతున్న దూళిపై కనీసం నీరు కూడా కొట్టడం లేదు వెంటనే అధికారులు ఈ రోడ్లపై భారీ వాహనాలు నియంత్రణ చేసి దుమ్ము ధూళి రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లాలం సంజీవి, లాలం బుల్లి దొర, జి. రమేష్ శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పత్రిక దినోత్సవం



**చింతపల్లి. నవంబర్ 16 ( మనసులో మాట)...** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సెక్రటరీ జనరల్ సోమ సుందర్, చింతపల్లి మండల కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో చింతపల్లి సీఐ వినోద్ బాబు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బి.ఎల్. స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. నాగరాజు, ఎపి ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియే రాష్ట్ర కార్యదర్శి కిషోర్, చింతపల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు వి.దయానంద్, అధ్యక్షుడు డి.సతీష్, కార్యదర్శి పద్మరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ చింతపల్లి ఏరియా అధ్యక్షుడు వనరాజు, కార్యదర్శి అప్పలరాజు, విద్యా సాగర్. ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఏడి బాబు, నర్సీపట్నం ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విజయ్, పలువురు జర్నలిస్టులు జాతీయ పత్రిక దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు.

## అరబుపాలెంలో ఘనంగా ముసలి తల్లి అమ్మవారి పండుగ



**మునగపాక, నవంబర్ 16, మనసులో మాట..** మండలంలో గల అరబుపాలెం గ్రామంలో ఆదివారం ముసిలి తల్లి అమ్మవారి పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామ వీధుల్లో సినిమాను రాట భక్తులకు కనువిందు కలిగేలా తిప్పించారు. కోలాటాలు డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ముసిలి తల్లి ఆలయ కమిటీ చైర్మన్ కోయిలాడ గంగాధర్, శరగడం లక్ష్మీనారాయణ, దొడ్డి బుజ్జి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ సురేష్ కుమార్ కి అల్లూరి జాప్ యూనియన్ సత్కారం



**గూడెం/సీలేరు నవంబర్ 16:(మనసు లో మాట).** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో రెండు రోజులుగా సి.ఆర్.మీడియా అకాడమీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా పాత్రికేయుల పునఃచరణ తరగతులను చింతపల్లి ప్రెస్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పునః చరణ శిక్షణ తరగతుల ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పున చరణ తరగతుల కార్యక్రమానికి చింతపల్లి విచ్చేసిన ప్రెస్ కౌన్సిల్ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ కి అల్లూరి జిల్లా జాప్(%జీూూ్రా%) యూనియన్ తరపున అభినందనలు తెలిపి సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జాప్ యూనియన్ అధ్యక్షులు పనసల చిట్టిబాబు, జాప్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిన లక్ష్మణరావు, అల్లూరి జాప్ ఉపాధ్యక్షులు గబులంగి హనుమంతరావు, సభ్యులు సాగిన శివశంకర్, గేమ్మిల చిన్నారావు, రీమెల సాగర్, రాజు పలువురు పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## కోస్తాంధ్ర

| | | |
|---|---|---|
| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

సోమవారం 17 నవంబర్ 2025




### డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ

# పవన్ కళ్యాణ్ విన్నపం..



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 16** ఈ భూమి పై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.నడవడానికి 2 సంవత్సరాలు. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు ఓటు హక్కు కై 18 సంవత్సరాలు ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు పెళ్ళికోసం 25 నుండి 30 సంవత్సరాలు. ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.కానీ ఓవర్ టేక్ చేసే సమయంలో వాహనాలు నడుపు తున్నపుడు 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు రోజులు వారాలు నెలలు అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.దయచేసి సరైన వేగం సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ హెల్మెట్ వాడుతూ వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.మీ కోసం మీ యొక్క కుటుంబ సభ్యులు పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి జాగ్రత్తగా వెళ్ళండి.

## రాజమండ్రిలో..

# రాజకీయ హీట్!





- భరత్ టార్గెట్ గా టీడీపీ ఆరోపణాస్త్రాలు
- ఆడియో లీకులే ప్రధానాస్త్రంగా వైసీపీ..

### వైసీపీ - టీడీపీ ఎత్తుకు పై ఎత్తు

### మద్యం చుట్టూ రాజకీయ రచ్చ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** రాజకీయ చైతన్యానికి మారు పేరైన రాజమహేంద్రవరం.. ప్రస్తుతం అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ మధ్య మాటల తూటాలతో రాజకీయ వాతావరణం సెగలు పుట్టిస్తోంది. ఎత్తుకు పై ఎత్తులతో పావులను కదుపుతున్నారు. తమదైన రాజకీయ వ్యూహాలతో ఒకరికొకరు చెక్ పెట్టాలనే లక్ష్యంతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల మద్యం సిండికేట్లతో టీడీపీ సిటీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఆ తరువాత టీడీపీ నేత మాజీ కార్పోరేటర్ కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడిన ఆడియోలు లీకవటం..వాటిని వైసీపీ మీడియా సాక్షిగా ప్రశ్నించడం తెలిసిందే. మాజీ ఎంపీ, వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్..ఈ ఆడియోల లీక్ ల నేపథ్యంలో టీడీపీ అధిష్టానం తక్షణం చర్యలు తీసుకుని సిటీ ఎమ్మెల్యేను పదవి నుంచి తొలగించాలని, పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండు చేశారు. అలాగే లిక్కర్ సిండికేట్లతో ఎమ్మెల్యే కోసం బేరసారాలు మాట్లాడిన నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, ఎమ్మెల్యే బంధువు మాజీ కార్పోరేటర్ కిలపర్తి శ్రీనివాస్ ను తక్షణం పార్టీ నుంచి బహిష్కరించాలని భరత్ డిమాండు చేశారు. అంతే కాదు..పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. మద్యం సిండికేట్లతో దందాలకు దిగిన టీడీపీ నేతలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అధికార పార్టీ నేతల వత్తిడికి లొంగి పోలీసులు ఎటువంటి చర్యలూ తీసుకొనకపోతే న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తానని హెచ్చరించారు. ఇదిలా ఉంటే.. ఆ ఆడియోలు వైసీపీ నేత భరత్ సృష్టించినవే అని, అతనికి ఇటువంటి ఫేక్ ప్రచారాలు అలవాటేనని టీడీపీ నేతలు ఆరోపించారు. నిజానికి తాము లిక్కర్ సిండికేట్లతో మాట్లాడలేదని..ఆ ఆడియోలు 'ఫేక్' అంటున్నారు. ఫేక్ ఆడియోలతో తమ పరువు ప్రతిష్టలకు తీరని భంగం కలిగించిన మాజీ ఎంపీ భరత్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీడీపీ లీగల్ సెల్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఈ ఆడియోలపై మీడియా అడిగిన ప్రశ్నకు వివరణ ఇస్తూ "ఆ ఆడియోలు ఫేక్ అని, ఏఐ తో క్రియేట్ చేసినవని అంటున్నారు.. ఏది నిజమో ఏది అబద్ధమో తెలియటం లేదు" అన్నారు. ఈ విషయాన్ని తాను పెద్దగా పట్టించుకోలేదనే భావం వచ్చేలా సమాధానం చెప్పారు. అయితే ఈ ఆడియో లీకుల కలకలం నగరంలో మోతెక్కింది. చర్చనీయాంశం అయింది. టీడీపీ పైకి పట్టించుకోనట్టు కనిపించినా ఆ పార్టీ శ్రేణులలో ఒక్క కుదుపు కుదిపింది. ఒక వైపు కూటమి ప్రభుత్వం కల్తీ లిక్కర్ వ్యవహారంలో క్రియాశీలకంగా ఉన్న వైసీపీ నేతలపై కేసులు, అరెస్టులు చేస్తున్న తరుణంలో, సీఎం చంద్రబాబు చాలా సీరియస్ గా ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్న సమయంలో.. రాజమండ్రిలో టీడీపీ నేతలు లిక్కర్ సిండికేట్లతో "ఎమ్మెల్యేకు, ప్రెస్ కు, ఎక్సైజ్ అధికారులకు ఇవ్వాలని" చెప్పి బేరసారాలు చేయటం..జిల్లాలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనాన్ని కలిగించింది. ఈ ఆడియోలు ఫేకా, ఏఐ సృష్టా అనేది తరువాత విషయం. ఆ స్వరం మాది కాదు..మేము మాట్లాడలేదని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ బుకాయించినా..ఏది వాస్తవం తేల్చాల్సింది చట్టం. ఈ విషయంలో పోలీసులు కూడా ఇప్పటి వరకూ ఎటువంటి దర్యాప్తు చేయకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. అధికార పార్టీ నేతల వత్తిడుల కారణంగానే పోలీసులు మౌనం వహిస్తున్నారని నగరంలో ప్రచారం గట్టిగా వినిపిస్తోంది. ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ నేతలు భరత్ పోరాటానికి సహకరించకపోవడం మరో మైనస్. వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఈ విషయం తనకేమీ తెలియదన్నట్లే వ్యవహరిస్తున్నారు. దీనికి కారణం ఆ పార్టీలో అంతర్గత విభేదాలేనని అంటున్నారు.

ఇదిలా ఉంటే..మాజీ ఎంపీ భరత్ బాల్య స్నేహితుడు పీ రామశర్మ..మీడియా సాక్షిగా భరత్ పై పెద్ద బాంబు వేశారు. భరత్ అవినీతి చిట్టా బయట పెట్టారు. భరత్ చీకటి వ్యాపారాలకు తాను ప్రత్యక్ష సాక్షినని చాలా ధైర్యంగా చెప్పుకొచ్చారు. ఇసుక, గ్రావెల్ ముడుపులు, పేపర్ మిల్లు కార్మిక నేత ప్రవీణ్ చౌదరి ఇచ్చిన కోటీ యాభై లక్షలు ఒకే నెలలో మూడు దఫాలుగా భరత్ కు ఇచ్చిన వైనం..ఇలా ఒకటొకటి చెప్పి మీడియానే అవాక్కయ్యేలా చేశారు. భరత్ తనకు చిన్న నాటి మిత్రుడని, భరత్ వల్ల నిలువునా అప్పుల్లో మునిగిపోయానని ప్రెస్ ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. భరత్ అనుచరుడు పీతా రామకృష్ణ కు నాలుగు లక్షలు అప్పు ఉండటం వల్ల మా తల్లిదండ్రులను వేధిస్తున్నాడని, రామకృష్ణ వేధింపులు తట్టుకోలేక వారు ఆత్మహత్య చేసుకోవాలని కూడా నిర్ణయించుకోవటం వల్లే మీడియాను ఆశ్రయించినట్టు రామశర్మ చెప్పుకొచ్చారు. భరత్ ప్రోద్బలంతోనే రామకృష్ణ మా ఇంటికి వచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వృద్ధులైన తన తల్లిదండ్రులను వేదనకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రుడు తల్లిదండ్రులను వేధిస్తుంటే భరత్ వారించకపోవడం తనను తీవ్రంగా కలచివేసిందని రామశర్మ వాపోయారు. భరత్ కు కానీ, పార్టీకి కానీ తన వల్ల ఎటువంటి నష్టం కలగలేదని, వివిధ వ్యాపారాలలో ఉన్న మిత్రులను వైసీపీ లో చేర్పించానని తెలిపారు. భరత్ ఆర్థిక వ్యవహారాలన్నీ చూసిన తనను చులకన చేయడం, తన మాటపై వచ్చిన ప్రదీప్, అబ్దుల్లా తదితరుల అవసరం తీరిపోయాక పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. రామశర్మ వద్ద భరత్ డబ్బులు తీసుకున్నారా లేదా అనేది పక్కన పెడితే..16 నెలలుగా అజ్ఞాతంలో ఉన్న రామశర్మ ఒక్కసారిగా రాజమండ్రి ప్రెస్ క్లబ్ కు వచ్చి..ఇవిగో మాజీ ఎంపీ భరత్ అవినీతి అక్రమాలు అని చెప్పడం వెనుక టీడీపీ నేతల ప్రోద్బలం ఉందనే ప్రచారం వినిపిస్తోంది. రామశర్మ చెప్పిన విషయాలను, ఆవేదనను ఎవరూ ఖండించడం లేదు. ఒక్క వైసీపీ భరత్, మరో నలుగురైదుగురు నేతలు తప్పించి. ఆడియో లీకులతో టీడీపీ నేతలపై అనుమానపు నీడలు కమ్ముకున్న వేళ..రామశర్మను వెతికి పట్టుకుని.. అతని చేత ప్రెస్ క్లబ్ లో మీడియా ఎదుట మాట్లాడేందుకు తగిన ఏర్పాట్లు చేసింది టీడీపీ. ఇదే విషయాన్ని మాజీ ఎంపీ భరత్ చెప్పారు.

**ఆరోపణలు కాదు ఆధారాలు చూపండి..**

ఇదిలా ఉంటే రామశర్మ తనపై చేసిన ఆరోపణలలో ఆధారాలు ఉంటే చూపమని మాజీ ఎంపీ భరత్ సవాల్ విసిరారు. సిటీ ఎమ్మెల్యే తనపై కావాలనే బురద జల్లుతున్నారని, ఇటువంటి బెదిరింపులకు భయపడేది లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా ఉద్యమం సక్సెస్ కావడం, టీడీపీ నేతలు లిక్కర్ సిండికేట్లతో సాగించిన దందాల పర్వానికి సంబంధించిన ఆడియోలు లీకవటంతో..ప్రజలలో ఏర్పడిన సందేహాలు, అనుమానాల నుంచి మరల్చడానికి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని మండిపడ్డారు. ఇటువంటి నీఛ నికృష్ట రాజకీయాలు ఈవీఎం ఎమ్మెల్యే మానాలని స్థానిక 9వ వార్డు రచ్చబండ కార్యక్రమంలో భరత్ హితవు పలికారు. తమ నోరు, గళం నొక్కేందుకు టీడీపీ నేతలు రకరకాల కేసులు బనాయించారన్నారు. ఎన్నికల ముందు కూడా తనపై అనేక ఆరోపణలు చేశారన్నారు. అభివృద్ధి పనుల్లో 25 శాతం కమీషన్లు తీసుకున్నట్టు, గౌతమీ సూపర్ బజార్ స్థల వివాదంలో రూ.5 కోట్లు తీసుకున్నట్టు నగరంలో కరపత్రాలు జల్లారని, ఇప్పుడు అధికారంలో ఉన్నది మీ ప్రభుత్వమే కదా విచారణ జరపవచ్చు కదా అని భరత్ ప్రశ్నిస్తున్నారు. సీబీఐ విచారణకైనా నేను సిద్ధమే అని భరత్ స్పష్టం చేస్తున్నారు.

**త్వరలో కార్మిక నేత ప్రవీణ్ చౌదరి తెరపైకి..**

మాజీ ఎంపీ భరత్, సిటీ ఎమ్మెల్యే వాసు..ఇద్దరి మధ్య వాదోపవాదాలు శృతిమించుతున్నాయి. అమ్ముల పొదిలోని ఆయుధాలు బయటకు తీస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు భరత్ చెంతన చేరిన పేపర్ మిల్లు కార్మిక నేత ప్రవీణ్ చౌదరిని కూడా త్వరలో రాజమండ్రి ప్రెస్ ముందు నిలబెట్టేందుకు టీడీపీ యత్నిస్తోంది. పేపర్ మిల్లు కార్మిక నేతగా పరంపరలో కార్మికుల ఉద్యోగాల నిమిత్తం భారీ స్థాయిలో సొమ్ములు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. భరత్ కు ప్రవీణ్ చౌదరి ఇచ్చిన కోటీ యాభై లక్షలు తానే ఇచ్చినట్లు రామశర్మ వెల్లడించారు. ఇప్పుడు ఆ కార్మిక నేత ప్రవీణ్ చౌదరి చేతనే వాస్తవాలు చెప్పించి భరత్ కు మరో ఝలక్ ఇవ్వాలనేది టీడీపీ యోచన.

**రకరకాలుగా మలుపులు తిరుగుతున్న రాజకీయాలు..**

వైసీపీ, టీడీపీల మధ్య అనూహ్య రాజకీయ మలుపులు ఆసక్తికరంగా మారాయి. ఈ వైకుంఠ పాళి ఆటలో ఎవరిది పై చేయి అవుతుందో వేచి చూడాలి. ఎవరికి వారే సత్యహరిశ్చంద్రుడి మాదిరిగా తమపై పడ్డ ఆరోపణలను ఖండిస్తున్నారు. ఆధారాలు చూపాలని భరత్, ఆ ఆరోపణలలో వాస్తవం లేదని నిరూపించుకోవాల్సింది భరతే అని టీడీపీ నేతలు అంటున్నారు. చివరికి ఎవరు నీతిమంతులు, ఎవరు అవినీతిపరులో కాలమే చెప్పాలి. అంత వరకూ ఎవరు ఏమి చెబితే దానిని ఆహా ఓహో..అవునా..అనుకుని వేచి చూడటమే.



### నేడు యథాతథంగా

# పీజీఆర్ఎస్

**-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** జన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నేడు (సోమవారం) యథావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రజలు తమ డివిజన్, మండల, గ్రామ, వార్డు సచివాలయాల్లోనే అర్జీలు సమర్పించవచ్చని సూచించారు. 1100 టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా ఫిర్యాదులు ఇవ్వడమే కాక, గత అర్జీల స్థితి కూడా తెలుసుకోవచ్చని చెప్పారు. అదనంగా 'మీకోసం.ఏపీ.జీఓవీ.ఇన్' (meekosam.ap.gov.in) ద్వారా కూడా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారం కోసం ప్రభుత్వం అందించిన 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ సేవను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

# రామోజీ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న నన్నయ వీసీ ప్రసన్నశ్రీ

**- అవార్డు ప్రదానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- హాజరైన భారత ఉప రాష్ట్రపతి, తెలంగాణ గవర్నర్, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి ప్రతిష్ఠాత్మకమైన రామోజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవం వ్యవస్థాపక చైర్మన్ రామోజీరావు జయంతి సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గౌరవ అతిథులుగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ, భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రి కే రామ మోహన్ నాయుడు, గనుల మంత్రి జీ కిషన్ రెడ్డి, రామోజీ గ్రూప్ చైర్మన్ అండ్ డైరెక్టర్ కిరణ్ హాజరయ్యారు. తమ తమ రంగాలలో అత్యుత్తమ కృషి చేసి, తమ ఆదర్శప్రాయమైన విజయాల ద్వారా సమాజానికి స్ఫూర్తినిచ్చిన ప్రముఖ వ్యక్తులను సత్కరించడానికి రామోజీ గ్రూప్ రామోజీ ఎక్సలెన్స్ అవార్డులను ఏర్పాటు చేసింది. రామోజీ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 కి కళ, సంస్కృతి విభాగంలో వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అవార్డు కైవసం చేసుకున్నారు. అంతరించిపోతున్న గిరిజన భాషలకు లిపిని రుపొందించి, సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా రూ. 10 లక్షలు నగదు అవార్డు, పతకం, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ మాట్లాడు తూ రామోజీ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని తెలిపారు. అధినేత రామోజీరావు జీవించిన కాలంలో తన సేవలకు నిదర్శనంగా వసుంధర అవార్డును అందించి ప్రోత్సహించారని స్మరించుకున్నారు. మహనీయుడు నేడు లేకపోయినా రామోజీ గ్రూప్స్ తనను గుర్తించి రామోజీ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపిక చేయడం హర్షనీయమన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వీసీ ప్రసన్నశ్రీ కి శుభాకాంక్షలు తెలిపారు.





### నిరుద్యోగులకు

# 16 లక్షల ఉద్యోగాలు

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 16:** నిరుద్యోగ యువకులు అందరికీ ఐటీ రంగంలో ఉపాధి కల్పించేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారని పిఠాపురం తెలుగుదేశం ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం పట్టణం స్థానిక రాజా వారి కోట ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఐటీ శాఖలో కీలక పెట్టుబడులను ఆకర్షించేందుకు దావోస్, లండన్ పర్యటనలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ లు తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ సమ్మిట్ లో వందలాది కంపెనీలు పాల్గొని 13 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయన్నారు. తద్వారా 16 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొజ్జా సతీష్, నీటి సంఘం చైర్మన్ సోము సత్యనారాయణ, పట్టణ జనరల్ సెక్రటరీ కోరుప్రోలు శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి చిన్న, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు మూర్తి. టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిద్దాంతపు ప్రదీప్, అడ్డూరి శ్రీను, మాజీ కౌన్సిలర్ యర్రంశెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



### మా దృష్టి అంతా

# నగరాభివృద్ధి పైనే

**- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తాము నగర అభివృద్ధి పైనే దృష్టి సారించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. అధికారంలోకి వచ్చిన మరుసటి రోజే నగరంలో ప్రధాన సమస్య అయిన ముంపుపై దృష్టి పెట్టి ప్రణాళికాబద్ధంగా నగరంలోని మేజర్ డ్రెయినేజీల్లోని సిల్టు తొలగింపునకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. అటు తరువాత నగరంలోని ప్రతి డివిజన్‌లో మెయిన్ రోడ్లకు అనుసంధానంగా ఉన్న వీధుల్లోకి సీసీ రోడ్లు, డ్రెయినేజీలను నిర్మించడం జరిగిందని, నగరంలో ప్రస్తుతం దాదాపుగా రూ. 270 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. వాటిలో కొన్ని ప్రారంభోత్సవాలు చేసుకోగా మరికొన్ని అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే నగరంలో సుమారు 30 పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రధానంగా ఐదు పార్కులను పలు అంశాలతో థీమ్ పార్కులుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. అలాగే గత పాలకులు అనాలోచితంగా చేపట్టిన పనులను కూడా సరిచేస్తున్నట్టు పేర్కొన్నారు. పుష్కరాల నాటికి నగరం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే భాగంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు.



## రేపు మహా రుద్ర హోమం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** శ్రీ వివేకానంద సనాతన ధర్మ ప్రచార సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల నిర్వహిస్తున్న మాస శివరాత్రి లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన కార్యక్రమంలో భాగంగా కార్తీక బహుళ చతుర్దశి మాస శివరాత్రి సందర్భంగా ఈ నెల 18న మహా రుద్ర హోమం నిర్వహిస్తున్నారు. స్థానిక గోదావరి గట్టు లాంచీలరేవు ఎదురుగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి భవనంలో పురోహితుడు తొయ్యేటి సీతారామశర్మ ఆధ్వర్యంలో ఉదయం 9 నుండి రాత్రి 7 గంటల వరకు గణపతి పూజ, గోపూజ, గోదావరి నది పూజ, మహాన్యాసము, మహా రుద్రాభిషేకం, సూర్య నమస్కారాలు, చండీ పారాయణ, శివ దశ సహస్రనామ పారాయణ, విష్ణు సహస్ర పారాయణం, లింగార్చన, సుందరకాండ పారాయణ, నవగ్రహ ఆరాధన, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి అర్చన జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నందీశ్వర పూజ, లక్ష బిల్వార్చన,లక్ష కుంకుమార్చన మహా రుద్ర హోమం పూర్ణాహుతి అనంతరం శ్రీ పార్వతీశ్వర కల్యాణం, నీరాజన మంత్రపుష్పాలు, వేదాశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ వైభవంగా జరుగుతాయని కాకి వారి భవనం వంశపారంపర్య ధర్మకర్తలు కాకి నాగేశ్వరరావు అండ్ బ్రదర్స్ తెలియజేశారు.

### ప్రతీ ఒక్కరు సహనం తో వ్యవహరిస్తే
## గొప్ప శక్తి లభిస్తుంది



**కాకినాడ (మనసులో మాట) నవంబరు 16:** జీవితంలో మంచి వారికి కూడా నిందలు అపనిందలు ఎదురు కావచ్చని వాటిని సహనంతో అధిగమిస్తే శాంతియుతమైన జీవితాన్ని సాగించవచ్చని ఆధ్యాత్మికవేత్త కే సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ సహన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భిన్న మతాలు వృత్తులు భిన్న జాతులు ఎప్పుడూ ఉంటాయన్నారు. జాతుల పట్ల వ్యక్తుల పట్ల అసూయ మతాల పట్ల అసహనం ద్వేషం ఇవన్నీ మానవుని పతనానికి దారి తీస్తాయన్నారు. దీంతో మనశ్శాంతి దూరమవు తుందన్నారు. భగవంతుడు మనిషిని బాగు చేయడం కోసం కొన్ని పరీక్షలకు గురి చేస్తాడని వాటిని వినయంతో సహనంతో భరిస్తే శాంతియుతంగా జీవించవచ్చని అన్నారు .మనిషికి జయం కలిగినప్పుడు సంతోషం అపజయం కలిగితే చిరాకు ద్వేషం ఆవహిస్తాయిని వాటితో విరోధులు కూడా పెరుగుతారని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ పి. ధర్మచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

### కార్తీక వన సమారాధన ద్వారా ఐక్యమత్యం తో పాటు ఆహ్లాదకరమైన సామూహిక ఆనందం లభిస్తుంది...
**– కాపు నాయకులు...**



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 16** కాకినాడ గ్రామీణ ప్రాంతం లో పెనుమర్తి రహదారి లోని మామిడి తోటలో రాయుడుపాలెం శ్రీ బాల గణపతి కాపు సేవా సంఘం 8 వ కాపు వనసమారాధన ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాపు నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కార్తీక మాసంలో వన భోజనాలతో ఆహ్లాదకరమైన సామూహిక ఆనందం కలుగుతుందన్నారు. మనలో సామూహిక జీవనం మరింత బలపడుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ సంఘ అధ్యక్షులు యు. బుల్లయ్య కార్యదర్శి వి. ఏసుబాబు కోశాధికారి గాది చక్ర రావు ప్రసాద్ నాయుడు ఎస్. శ్రీ నగేష్ హరిబాబు తదితరులు పెద్ద సంఖ్యలో ఈ కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు



### చరవేగంతో చెముడులంక
# సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 16:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి కూరగాయల మార్కెట్ నుండి చొప్పెల్ల రైస్ మిల్లు వరకు నిర్మిస్తున్న సర్వీస్ రోడ్డు పనులు అధికారులు వేగవంతం చేశారు. రావులపాలెం నుండి రాజమండ్రి వెళ్లే జాతీయ రహదారి లో ఆలమూరు మండలం మడికి వద్ద మెయిన్ రోడ్డును ఆ నుకొని పలుచోట్ల ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించి హోటల్స్ పాన్ షాప్ లు కూరగాయల షాపులు ఇల్లు నిర్మించుకున్నారు. ఆక్రమించిన స్థలాన్ని నేషనల్ అధికారులు ఖాళీ చేయించి సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సర్వీస్ రోడ్డును ఆనుకొని కాంక్రీట్ డ్రైనేజీ నిర్మాణం పనులు కూడా జరుగుతున్నాయి. ఈ సర్వీస్ రోడ్లో చెముడులంక నుండి మడికి వరకు ట్రాఫిక్ రద్దీగా ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. హైవే రోడ్డు ను ఆనుకొని అక్రమంగా నిర్మించిన ఇల్లు,షాపులను అధికారులు తొలగించే కార్యక్రమం చేపట్టారు. దీంతో రోడ్డు పక్కన స్థలం ఆక్రమించి షాపులు హోటల్స్ ఇల్లు నిర్మించుకున్న వారు ప్రభుత్వం నుండి నష్టపరిహారం చెల్లించాలని అధికారులను నిలదీయగా 1999 లో 216 జాతీయ రహదారి రోడ్డు కోసం నాలుగు లైన్లు రోడ్డును విస్తరించడానికి అప్పట్లో ప్రభుత్వం భూసేకరణ చేపట్టిందని నేషనల్ అధికారులు బాధితులకు తెలిపారు. వారం రోజుల్లో ఈ సమస్య అన్నిటికి పరిష్కారం చూపుతామని అధికారులు వారికి తెలిపారు. ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణంతో ట్రాఫిక్ అంతరాయం, ప్రమాదాలు తగ్గుతాయని అలాగే సర్వీసు రోడ్డు డ్రైనేజీ నిర్మాణంలో పలు విద్యుత్ లైన్లు మార్చవలసి ఉందని దీనికోసం విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటికే మూడు కోట్ల అంచనా తో ప్రణాళిక రూపొందించి అధికారులకు అందజేసినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 16:** కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో కార్మికులకు వ్యతిరేకంగా రోజుకు 8 గంటల పనిని 10 గంటలకు పెంచుతూ తీర్మానం చేసిన ఐ ఎఫ్ టీ యూ నవంబర్ 17న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని పిలుపునిచ్చింది. అందుకు సంబంధించి కొన్ని వేల కరపత్రాలు ప్రచురించింది. ఆ కరపత్రాలను ఈరోజు కాకినాడ ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికు చట్టాలను,హక్కులను, సౌకర్యాలను హరిస్తూ నిర్ణయాలు తీసుకుంటున్నాయని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని, ఆ లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను పెట్టుబడుదారులకు కట్టు బానిసలు చేయడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. చంద్రబాబు కూటమి ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లో నడుస్తూ"అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న" అన్న చందంగా అసెంబ్లీలో పని గంటలు పెంచుతూ జీవో నెంబర్ 23 ను విడుదల చేశాడని విమర్శించారు. కార్మిక వర్గం తమపై సాగుతున్న ఈ దాడులకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, నవంబర్ 17న కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
జీవో నెంబర్ 23 ను రద్దుచేసి, కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అంగన్వాడి, ఆశ, మిడిల్ డే మీల్ వంటి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి కార్మికుడికి నెలకు 26 వేల రూపాయల జీతం చెల్లించాలని, బిఓసి బోర్డును కొనసాగిస్తూ, ప్రభుత్వాలు వాడుకున్న నిధులను బిఓసి బోర్డుకి జమచేసి, సంక్షేమ పథకాలను కొనసాగించాలని, ఆటో, మోటార్, హమాలి రంగాలకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని, పర్యావరణాన్ని దెబ్బతీసే గూగుల్ డేటా సెంటర్లను నిలిపివేయాలని, విశాఖ ఒక ప్రైవేటీకరణ ఆపాలని, విశాఖ ఉక్కులో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి గుబ్బల ఆదినారాయణమూర్తి, నాయకులు కె నరసింహ, తాతారావు, చంద్రరావు, ఆది విష్ణు, అప్పలరాజు, మహేష్, త్రినాథ్, స్వామి, వరలక్ష్మి, శ్రీకాంత్, దుర్గా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు



**తణుకు (మనసులో మాట) నవంబరు 16:** గ్రంథాలయ ఉద్యమాన్ని గ్రామ, పట్టణ, నగరాల్లో వ్యాప్తి చేసిన మహానుభావులైన అయ్యంకి వెంకట రమణయ్య, డా.ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం,వెలగా వెంకటప్పయ్య చిరస్మరణీయులని రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకుడు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ అన్నారు.గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం స్థానిక పురుషుల శాఖా గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో కోట రామ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాలయ ఉద్యమాన్ని ప్రోత్సహించిన వారి గురించి వివరించారు.సభలో ముందుగా ప్రముఖ న్యాయవాది, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి, కౌరు వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. సభకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు వావిలాల సరళాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వావిలాల సరళాదేవి మాట్లాడుతూ, గ్రంథాలయ ఉద్యమానికి తమ జీవితాలను త్యాగం చేసిన మహానుభావులందరికీ అందరూ కృతజ్ఞులై ఉండాలనీ, వారి స్ఫూర్తితో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకట రమణయ్య, డా.ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరి నాగభూషణం, వెలగా వెంకటప్పయ్య చిత్రపటాలకు వేదికను అలంకరించిన ప్రముఖులు, సభకు హాజరైన ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.సభలో మరో అతిథి న్యాయవాది, మాజీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కౌరు వెంకటేశ్వర్లు "రాజ్యాంగం – బాలల హక్కులు" అనే అంశంపై సుదీర్ఘంగా ప్రసంగించారు. బాల బాలికలు స్వేచ్ఛగా జీవించే హక్కు, చదువుకునే హక్కు, సమానత్వపు హక్కు, భారత దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు రాజ్యాంగం కల్పించిందని వివరించారు. బాల బాలికలు తమ ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి పోలీసు వారి రక్షణ పొందాలని తెలియజేశారు.గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలబాలికలు గ్రంథాలయం సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హితవు పలికారు.గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు యం. ఉమా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి గ్రంథ పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని హితవు పలికారు. చివరిగా, ఈ సభలో ప్రసంగించిన ముఖ్య అతిథులుగా వచ్చిన కోట రామ ప్రసాద్, కౌరు వెంకటేశ్వర్లు లను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిలాల సరళాదేవి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, చీకటి శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి గుత్తికొండ కృష్ణారావు మరియు గుత్తికొండ స్రవంతి, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు యం.ఉమా జ్యోతి, ప్రముఖ కవి, విశ్రాంత తెలుగు పండితుడు వి.ఎస్.వి.ప్రసాద్ ప్రభృతులు దుశ్శాలువాలతో సత్కరించారు.ఇంకా సభలో కెమిస్ట్ కె.శ్రీనివాస్, వేద గణిత ఉపాధ్యాయురాలు వి.లక్ష్మీ దేవి, రికార్డ్ అసిస్టెంట్ చదువరులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సభలో సభాసదులను, విద్యార్థినీ విద్యార్థులను తమ నటనతో టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ అలరించారు.

# కాపులకు త్వరలో కొత్త సంఘం ఏర్పాటు
### - ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ప్రకటన



**కాకినాడ(మనసులో మాట), నవంబర్ 16:** పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో జరిగే కాపు కార్తీక మన సమారాధన కార్యక్రమం ఆదివారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల జిల్లాలతో పాటు కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నాయకులు కాపు కులానికి చెందిన అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహించి ఆ దేవదేవుడు మహా శివుడికి అభిషేకం చేసి ప్రసాదం స్వీకరించి శుభం కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వచ్చి నాయకులు మాట్లాడారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ కార్తీక కాపు వన సమారాధనకు వచ్చిన వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి ప్రయోజకులను చేకూర్చేలా పని చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ ఎవరో ఏదో చేస్తారని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎదురు చూడకుండా తమ పిల్లలను మంచి ఉన్నతమైన చదువులు చదివించి సమాజంలో మంచి నడవడిక నేర్పించి కాపు అంటే ఇలా ఉండాలి అనే విధంగా పెంచలన్నారు. తను ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో మైలవరం నియోజవర్గంలో కాపు సంగం సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యామని, ఆ కార్యక్రమానికి ఒక వ్యక్తి వచ్చి కాపులంటే చిన్న కమ్మవారిని అనడం తనకు చాలా బాధనిపించిందన్నారు. కాపులకి ఒక చరిత్ర ఉన్న విషయం ఆయనకు తెలియక పోవడం చాలా బాధాకరమని ఇది తప్పు అని ఆయనకు తెలిసే విధంగా కాపులు ఏకతాటిపై ఉండాలని పిలుపు నిచ్చారు త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా కాపులందరినీ ఒక తాటిపైకి తెచ్చి సంఘం ఏర్పాటు చేసి కాపు అనే వాడికి ఏ కష్టం వచ్చినా సహాయం చేసే విధంగా ఒక సంఘం ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, రాష్ట్ర సివిల్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఇంజనీర్ గట్టి సత్యనారాయణ, దుగ్గన బాబ్జి, చిట్నీడి శ్రీనివాస్, జానపాముల నాగబాబు, ఆకుల వెంకటరమణ, రంబల వెంకటేశ్వరరావు, సంగిశెట్టి అశోక్, పెండెం బాబ్జి, తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.





### జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో
# కార్తీక వన సమారాధన

**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 17..** జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో కొత్త నరసింహారావు పామాయిల్ తోటలో కార్తీక మాస వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు), జగ్గంపేట మండల ఆర్యవైశ్య సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు అత్తులూరి సాయిబాబా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వం కొత్త కొండబాబుని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి మేమెంటో అందించారు. అనంతరం లక్కీ డిప్ ద్వారా విజేతలకు ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిత్రపు బాబు అధ్యక్షతన జరిగిన సభలో అత్తులూరి సాయిబాబా మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ వన సమారాధన చేసుకుంటున్నామంటే దానికి ముఖ్య కారణం కీ. శే కొత్త నరసింహారావు అని అన్నారు. మన ఆర్యవైశ్య కులంలో ఉన్న పేదలను అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. పార్టీని, నాయకుడిని నమ్ముకున్న కొండబాబుకి ఈరోజు రాష్ట్రస్థాయిలో పదవి రావడం చాలా సంతోషమని అన్నారు. కొత్త కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఆర్యవైశ్యులకు అందవలసిన సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని అదేవిధంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో వాసవి పెనుగొండ జిల్లాగా ఒక జిల్లాకు పేరు పెట్టడమే కాకుండా వాసవి మాత ఆహుతైన రోజున అధికారిక కార్యక్రమం నిర్వహించడం ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ పొట్టి శ్రీరాములు స్మృతివనంతో పాటు 58 అడుగుల ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం కూడా చేశామని అన్నారు. జగ్గంపేట మండలం ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల ఆర్యవైశ్యులు పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు.

## కమ్మ వన సమారాధనలో ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు (మనసులో మాట) నవంబరు 16:** కార్తీక మాసం సందర్భంగా ఆదివారం తూర్పు గోదావరి జిల్లా కమ్మ మహాజనుల కార్తీక వన సమారాధన కార్యక్రమంలో తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడారు. ఇటువంటి కార్యక్రమాలు రోజువారీ బిజీ బిజీ గజిబిజి జీవితాల్లో మానసిక పునరుత్తేజానికి ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఒకరికి ఒకరు సహాయం చేయటానికి ఈ వనసమారాధనలు ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు.

## పెదపూడి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మల్లిఖార్జున్



**పెదపూడి, (మనసులో మాట) నవంబరు 16:** పెదపూడి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా దోమాడ గ్రామానికి చెందిన ఒబిలిశెట్టి మల్లిఖార్జున్ రావు ఎన్నికయ్యారు. ఆదివారం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం సభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పులవర్తి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల శాఖ అధ్యక్షులుగా ఒబిలిశెట్టి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా సిరివిశెట్టి సూర్యప్రకాష్, కోశాధికారిగా ఒబిలిశెట్టి గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. సామాజిక సంకేమానికి, సమాజ అభివృద్ధికి, సేవా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు ఆర్యవైశ్య సంఘం నిరంతరం కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో చందవోలు రామకృష్ణ, గుడిమెట్ల గంగాధర్ రావు, చందవల శ్రీనివాసరావు,ఆర్యవైశ్య సంఘం నేతలు పాల్గొన్నారు.

## పుట్టినరోజులు పండుగలా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు



**గండేపల్లి (మనసులో మాట) నవంబరు 16:** తమ ఇద్దరు కుమార్తెల పుట్టినరోజునగ్రామంలో వృద్ధులకు, వికాలంగులకు భోజనాలు, బట్టలు అందజేస్తున్న కుటుంబం. నేను బతికున్నంత కాలం నాకుమార్తెలకు ఇలానే చేస్తానంటున్న ఉండవల్లి వరప్రసాద్. కుమార్తెలపై ఉన్న ప్రేమతో వారి పుట్టినరోజు సందర్భంగా బట్టలు కొనడం లేదా బంగారం కొనడం మనం చూస్తుంటాం. కాని తమ కుమార్తెలపై ఉన్న ప్రేమ, వారు బాగుండాలనే తపనతో తల్లిదండ్రులు ఏటా తమ ఇద్దరి కుమార్తెల పుట్టినరోజున వృద్ధులకు, వికాలంగులకు భోజనాలు పెట్టి, బట్టలు పంపిణీ చేస్తున్నారు. గండేపల్లి మండలం జడ్ రాగంపేట గ్రామానికి చెందిన ఉండవల్లి వరప్రాసద్, భార్య పరిపూర్ణ వెంకటలక్ష్మి దంపతులకు శ్రీలక్ష్మి ఖ్యాతిక, సత్య విజయ అన్సిక ఇద్దరు కుమార్తెలు. వీరు పుట్టిన దగ్గర నుంచి సుమారు 16 సంవత్సరాలుగా ఎప్రియల్ 9వ తేదిన, నవంబర్ 16వ తేదిన గ్రామంలోని సుమారు 120 మందికి కుల మతాలకు అతీతంగా భోజనాలు పెట్టి, వారికి బట్టలు పంపిణీ చేస్తూ పండుగలా నిర్వహిస్తున్నారు. ఈ బట్టలు తీసుకున్న వారందరు కుమార్తెలను దీవించి వెళ్తుంటే అందులోనే తల్లిదండ్రులు సంతృప్తి చెందుతున్నారు. ఆదివారం చిన్న కుమార్తె సత్యవిజయ అన్సిక పుట్టినరోజు సందర్భంగా సుమారు 60 మందికి పైగా భోజనాలు పెట్టి, బట్టలు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కందుల గోవింద చౌదరి, తాతబ్బాయి ఉండవల్లి వరలక్ష్మి, అనురాధ, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా మహా రుద్రయాగ మహోత్సవాలు

**- నేడు కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి**
**- ఉప్పంగలలో ఆధ్యాత్మిక సందడి**

**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 16:** మండల పరిధిలోని ఉప్పంగల గ్రామంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో మహా రుద్రయాగ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కొత్తలంక వాస్తవ్యులు తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతివర్ష పండితులు బ్రహ్మశ్రీ బాదంపూడి ప్రసాద్ శర్మ బ్రహ్మత్వంలో శైవాగమ శాస్త్ర ప్రకారం 10 వ రోజైన ఆదివారం యాగశాలలో రుత్విక్కుల బృందం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు కొండూరీ సత్యనారాయణ మూర్తి, నాయకులు వేగేస్న భాస్కరరాజు, శాఖ శంకరుడు మాట్లాడుతూ వేద పండితులు కీ.శే. తాతపూడి రామకృష్ణ అవధానులు ఆశీస్సులతో మహా రుద్రయాగ మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. లోక కల్యాణార్ధం నిర్వహించే ఈ మహా రుద్రయాగ మహోత్సవాలు తుది దశకు చేరాయన్నారు. ఉత్సవాల చివరి రోజైన సోమవారం కుంభాభిషేకం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలను తిలకించి సాయంత్రం స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పూళ్ల రామలింగేశ్వర శర్మ , కొండూరి వీరభద్ర విశ్వేశ్వర పార్వతీశ్వరరావు (విస్సుబాబు), నాయకులు దవులూరి శ్రీరామ్మూర్తి, నల్లా శ్రీను, పైడికొండల లోవరాజు, శాఖా రామకృష్ణ, పైడికొండల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలాలు క్రమబద్ధీకరించుకోవాలి

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 16:** అనధికార లే అవుట్ లు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కమిషనర్ పి. రవివర్మ ఒక ప్రకటన లో తెలిపారు. క్రమబద్ధీకరణ గడువును 23 జనవరి 2026 వరకూ పెంచిన నేపథ్యంలో అనధికార లే అవుట్ లో ఫ్లాట్లు కలిగిన వారు క్రమబద్ధీకరించు కోవాలన్నారు.

## నేడు యధావిధిగా పీజీఆర్ఎస్

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 16:** ఈ నెల 17న కాకినాడ జిల్లాలో యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో నవంబర్ 17, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 01 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. అర్జీదారుడు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ద్వారాపూడి అయ్యప్పస్వామి గుడికి మాజీ మంత్రి ధర్మన కృష్ణదాస్



**అనపర్తి(మనసులో మాట)16:** మాజీ మంత్రి, శ్రీకాకుళం జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఆయన కుమారుడు నరసన్నపేట నియోజకవర్గం పోలాకి జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ఆదివారం ద్వారాపూడి అయ్యప్పస్వామివారి ఆలయానికి విచ్చేశారు. స్వామి మాల ధారణ చేసిన వారు ఇరుముడు సమర్పణ సందర్భంగా, ఆంధ్ర శబరిమలగా ప్రసిద్ధి చెందిన ద్వారపూడి అయ్యప్ప స్వామి గుడికి విచ్చేశారు. వారిని గుడి వద్ద అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితో పాటు ర్యాలీ కృష్ణ, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, సత్తి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), కోణాల సత్యనారాయణ రెడ్డి తదితర వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన భోజనాలా... కుల భోజనాలా!

**కార్తీక వనభోజనాల అర్ధం మారిందా? - ఎవరి స్వార్థాల కోసం, ఎవరి స్వప్రయోజనాల కోసం ఈ మార్పు?**





**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 16:** ఈ దేశంలోని ప్రతి ఆచారం, సంప్రదాయం వసుదైక కుటుంబ భావనను తెలియజేసేదిగానే ఉంటుంది. అటువంటిది ఐకమత్యమనే ఉన్నతమైన భావనతో ప్రారంభమైన కార్తీక వన సమారాధనలు ఉభయ గోదావరి జిల్లాల్లో రాను రాను కొందరి స్వార్థ బుద్ధితో కుల సమారాధనగా మారిపోయాయి.ముఖ్యం గా డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఈ వన భోజనాలు కుల భోజనాలుగా పరిడివిల్లుతున్నాయి. కాపు, మాల, మాదిగ, శెట్టిబలిజ, గౌడ, కమ్మ, రెడ్డి, వైశ్య, క్షత్రియ,రజక, నాయి బ్రాహ్మణ, బ్రాహ్మణ, పద్మ సాలీలు, కుమ్మరి, విశ్వ బ్రాహ్మణ, ఎరుకుల ఇలా ఒకటేంటి అన్ని కులాలు వారు వారి వారి బలం చూపించుకోవడం కోసం కుల భోజనాలు పెట్టుకుంటున్నారు ఐకమత్యాన్ని పెంచాల్సిన కార్తీక వన సమారాధనలు కాస్తా కులాల మధ్య ఐకమత్యం లోపించి కులాలు, వర్గాలుగా విడిపోవడానికి కారణం అవుతున్నాయా అంటే అవును అనే సమాధానమే వినిపిస్తోంది. మహోన్నతమైన ఈ సంప్రదాయం, ఈ సంస్కృతి కులాల రంగు పులుముకుని సమాజాన్ని విభజించే విష సంస్కృతిగా మారుతూ వస్తోంది. దీని ప్రభావంతో దైనందిన జీవితంలో వ్యాపారాల్లో పనుల్లో, రాజకీయం గా సొంత కులస్తులకే మద్దతు పలికే దుస్థితి ఏర్పడింది. దీనివల్ల ఇతర కులాలకు కొన్ని కులాలు దూరమయ్యే పరిస్థితి కూడా లేకపోలేదు.

**అసలు కార్తీక మాసంలో వనభోజనాలు ఎందుకు చేసుకుంటామో తెలియజేసే పురాణ గాధ ఉంది:**
పూర్వం కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో పచ్చటి చెట్లు జమ్మి, ఉసిరి చెట్ల మధ్య శివ కేశవులను ఆహ్వానించి బంధువులు,కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరివార సభ్యులతో కలిసి పరమాత్మను, ప్రకృతిని ఆరాధించి ఆ ప్రకృతితో మమేకమై కులమత భేదాలు లేకుండా భోజనాలు చేసేవారని పురాణాలు చెబుతున్నాయి. దీనివల్ల చక్కటి ఆరోగ్యం, కులాల మధ్య ఐకమత్యం ఉండేదని పూర్వీకులు చెబుతున్నారు. అసలు మన హిందూ ధర్మం ప్రకారం హైందవ ధర్మంలో కులాలే లేవు వర్ణాలు తప్ప. కనుక ఈ కుల భోజనాలు అనేవి లేవు అనేది నిర్వందమైన విషయం. కానీ ఇప్పుడు కార్తీక వనభోజనాలు అంటేనే కుల భోజనాలు అన్నంతగా మారిపోయిన పరిస్థితి **కళ్ళముందు కనిపిస్తోంది.**
పోనీ సొంత కులాల వాళ్లయిన ఏమైనా ఐక్యతగా ఉన్నారా అంటే అది కూడా లేదు. ఎవరి దగ్గర పలుకుబడి ఉంటుందో, ఎవరి దగ్గర డబ్బు ఉంటుందో వారికి పెద్ద పీట వేస్తూ.. ఆర్థికంగా కింద స్థాయిలో ఉన్న వారిని చులకనగా చూసే పరిస్థితి అన్ని కులాల్లోనూ ఉంది. ఈ మాత్రం దానికి వనభోజనాలు అని పేరు పెట్టి ఆ వంకతో చందాలు వసూలు చేసి కొంతమంది పెద్దలు తమ జేబు నింపుకొనే పనిలో ఉంటున్నారు అనేది ఎక్కువగా వినిపిస్తున్న విమర్శ.
**ఇదంతా ఒక ఎత్తు అయితే ఆధ్యాత్మిక భావనతో జరుపుకోవలసిన వన భోజనాలు కాస్త రాజకీయ వేదికలుగా మారడం అనేది మరొక ఎత్తు.**
కులాలుగా విడిపోయి జరుపుకుంటున్న వనభోజనాలకు రాజకీయ నాయకులు రావడం తో ఆ కార్యక్రమాన్ని రాజకీయ లబ్ధి కోసం మార్చుకోవడం పరిపాటిగా మారింది. దాంతో రాజకీయ నాయకులు అన్ని కులాల సమారాధన కార్యక్రమాలకు హాజరై ఆయా కులాలకు అది చేస్తాం, ఇది చేస్తాం అంటూ హామీలు ఇస్తున్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిస్తున్నారు. అక్కడితో ఆగకుండా ఏ కులానికి సంబంధించి వనభోజన కార్యక్రమానికి వెళితే ఆ కులాన్ని విపరీతంగా పొగడడం, కొన్నిచోట్ల అయితే విమర్శనాత్మక వ్యాఖ్యలు చేయడం కూడా అనేకసార్లు చూస్తూనే ఉన్నాం. ఇదే పరిస్థితి కొనసాగితే సామాజిక ఐకమత్యం విచ్చిన్నమై, ప్రమాదకర పరిస్థితులు వస్తాయని పలువురు సామాజికవేత్తలు, మేధావులు హెచ్చరిస్తూనే వస్తున్నారు.
ఆధ్యాత్మికంగా సమాజ శ్రేయస్సు పరంగానే కాకుండా న్యాయపరంగా కూడా కార్తీక వన భోజనాలకు కులం రంగు పులమడం అనేది అతిపెద్ద తప్పిదం.
గత నెల అలహాబాద్ హై కోర్ట్ కులం పై ఇచ్చిన తీర్పును అనుసరించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది పోలీసు రికార్డుల్లో కుల ప్రస్తావన అభ్యంతరకర పరిణామాలకు దారి తీస్తోందంటూ అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తదనుగుణంగా చర్యలకు ఉపక్రమించింది. పోలీసు రికార్డులతోపాటు పబ్లిక్ నోటీసుల్లో ఎటువంటి కుల ప్రస్తావన ఉండరాదని స్పష్టం చేసింది. మోటారు వాహనాల చట్టం ప్రకారం వాహనాలపై కులం ఆధారితంగా స్టిక్కర్లు, నినాదాలను ప్రదర్శించరాదని కూడా తెలిపింది.
ఈ మేరకు దేశం లో అన్ని పోలీస్ స్టేషన్లకు, జిల్లా యంత్రాంగాలకు ఉత్తర్వులు జారీ చేశారు. కులపరమైన వివక్షను తొలగించాలంటూ ఈ నెల 16వ తేదీన హైకోర్టు వెలువరించిన ఆదేశాల మేరకు ఈ చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపింది. వాహనాలపై కులానికి సంబంధించిన స్టిక్కర్లు, నినాదాలను ప్రదర్శించే వారిపై చలాన్లు విధించాలని కూడా అధికారులకు ఆదేశించారు. పట్టణాలు, గ్రామాల్లో కులాలను గురించి గొప్పగా చెప్పుకుంటూ ఏర్పాటు చేసే బోర్డులను తొలగించాలన్నారు.
ఈ వీధి లేదా ఈ ప్రాంతం ఫలానా కులానికి చెందినదంటూ బోర్డులను ఏర్పాటు చేయరాదన్నారు. రాజకీయ లాభాపేక్షతో కులం పేరుతో ర్యాలీలు, బహిరంగ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయరాదన్నారు. కులాలను గురించి గొప్పగా చెప్పుకుంటూ సోషల్ మీడియాలో వచ్చే సమాచారం పై నిఘా ఉంచాలన్నారు. కులాధారిత శత్రుత్వాన్ని ప్రచారం చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలకు లోబడి పై ఆదేశాలకు అనుగుణంగా అధికారులు తక్షణమే స్పందించాలని, దిగువ స్థాయి అధికారులకు ఈ విషయంలో తగు శిక్షణను కూడా ఇవ్వాలని పేర్కొన్నారు.
ఇకనైనా భారతదేశాన్ని, ఈ దేశ సంస్కృతి సంప్రదాయాలు, ఆచారాల వెనుక ఉన్న మహోన్నతమైన భావనను సరిగ్గా అర్థం చేసుకొని, కులాలకు అతీతంగా ఐకమత్యంగా కార్తీక వనభోజనాలను జరుపుకునే దిశగా అందరూ అడుగులు వెయ్యాలి.అప్పుడే సామాజిక ఐకమత్యం తద్వారా సమాజాభివృద్ధి జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.


## జగన్మోహిని కేశవస్వామి అన్నదానానికి సుమారు రూ.50 వేలు విరాళం




**ఆత్రేయపురం( మనసులో మాట) నవంబర్ 16..** జిల్లా లోనే ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన పథకానికి హైదరాబాద్కు చెందిన దండు వెంకట సత్యనారాయణ రాజు, పద్మ, రూ 25 వేలు116, హైదరాబాద్ కు చెందిన దండురాజ్ గోపాల్ రాజు, వందన, రూ, 25వేలు116, రావులపాలెం చెందిన పెన్మత్స సిరి చందన రూ 5వేలు 116, నరసాపురం చెందిన రుచిత రూ, 6,వేలు116, ఏలూరు కి చెందిన ఎం తిరుమల దేవి రమేష్, రూ15వేలు, హైదరాబాద్కు చెందిన గన్నవరపు సత్య సుబ్బారావు లక్ష్మి దంపతులు రూ, 5వేలు116, ఆలయ ఈవో బాగావత్తుల వెంకటరమణమూర్తి కి అందజేశారు, దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం స్వామివారిస్వామి చిత్రపటాన్ని అందజేశారు

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్బంగా...

**- స్వాతంత్ర పోరాటంలో భారతీయులను చైతన్యవంతులు చేసి.....**
**- స్వాతంత్ర ఉద్యమంలో వారి పాత్రను ప్రముఖం చేసి....**
**- దేశ స్వాతంత్రం ఉద్యమంలో మీడియా పోషించిన పాత్ర మరువ లేనిది...**
**- ప్రస్తుతం మీడియా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది...**
**- ప్రెస్ తరచుగా వాయిస్ లేని వారి వాయిస్‌గా మారింది ...**




**కాకినాడ (మనసులో మాట) నవంబరు 16:** శక్తివంతమైన పాలకులు పాలించబడుతున్న వారి మధ్య అనుసంధానంగా పనిచేయాల్సిన వారు మీడియా యాజమాన్యాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పరిస్థితి నేడు నెలకొని ఉంది....
**జాతీయ పత్రికా దినోత్సవం**
**భారతీయ మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లు కొన్ని చూద్దాం...**
ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపుకుంటారు. దేశంలో పత్రికా స్వేచ్ఛను కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను జాతీయ పత్రికా దినోత్సవం తెలియ జేస్తుంది. పత్రికా వ్యవస్థ సమాజం లోని దుష్ప్రవర్తనను కూడా బయటకు తెస్తుంది .... సమస్యలకు పరిష్కారాలను కనుగొనడం లో ప్రభుత్వానికి సహాయపడుతుంది. అందువల్ల సాధారణ ప్రజానీకం ప్రత్యక్షంగా పాల్గొన గలిగే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ...భారతదేశం లో ఉన్నా ప్రజాస్వామ్యం లో నాల్గవ స్తంభంగా పిలువబడుతుంది. ఇటీవలి కాలంలో భారతదేశం లోని మీడియా పరిశ్రమ దాని స్వంత పనితీరును దెబ్బతీసే అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. మీడియా సంస్థలు ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సవాళ్ళు మీడియా సంస్థలు లేదా జర్నలిస్టులు ఏకపక్ష అభిప్రాయాలను ప్రచారం చేయడం కథనాన్ని స్వతంత్రంగా వ్యక్తీకరించ లేకపోవడం..మీడియా ట్రయల్స్ పేరిట... మీడియా సంస్థలు కోర్టు తీర్పుకు ముందు చర్చలు చర్చల ఆధారంగా ఒక వ్యక్తిని దోషిగా లేదా నిర్దోషిగా ప్రకటించేస్తున్నాయి. మీడియా ట్రయిల్ వీక్షకుల మనస్సులలో నమ్మకాలను ఏర్పరుస్తుంది. తద్వారా కేసు యొక్క మెరిటోక్రసీని ప్రభావితం చేయాలి. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మాదకద్రవ్యాల కేసు జెస్సికా లాల్ హత్య కేసులలో మీడియా బాటకు సరైన ఉదాహరణ కనిపిస్తుంది.
**రిపోర్టేజీలో వైవిధ్యం లేకపోవడం విచారం**
భారత దేశంలో వేర్వేరు వార్తా ఛానెల్‌లు ఉన్నప్పటికీ రోజువారీ వార్తాపత్రికలు ఉన్నాయి...ఎక్కువ శాతం ఉత్తరాది ప్రాంతానికి జాతీయ పత్రికలు అనబడేవి ప్రాధాన్యతనిస్తున్నాయి. ఈశాన్య దక్షిణ భారతదేశం టైప్ -3 నగరాలు వంటి అనేక మారుమూల ప్రాంతాలు జాతీయ మీడియాలో తక్కువ కవరేజీని పొందుతున్నాయి.
**మీడియా యాజమాన్యం**
భారతీయ మీడియా హౌస్‌లు దాదాపు రాజకీయంగా అనుసంధానించబడిన వ్యక్తులు లేదా వ్యాపారవేత్తల యాజమాన్యంలోకి వెళ్లి పోయాయి...ప్రస్తుతం ఏదో ఒక రాజకీయ పార్టీ వైపు మొగ్గు చూపే పరిస్థితి నెలకొన్నాయి.
**జర్నలిస్టుల పై దాడులు**
మన దేశం లోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యల్లో బెదిరింపు కాల్స్ ఒకటి. ముఖ్యంగా న్యూస్ రిపోర్టర్ గౌరీ లంకేష్ మరణానంతరం జర్నలిస్టులకు ప్రాణహాని వస్తుందనే భయం లేకుండా ఏ విషయంలోనైనా న్యాయమైన రిపోర్టింగ్ అందించడం చాలా కష్టంగా మారుతోంది.... ప్రజాస్వామ్యం లో నాల్గవ స్థంభంగా భావించే మీడియా దేశ ఎదుగుదల పాలనలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుతం మీడియా పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజలకు నిజమైన నమ్మదగిన వాస్తవాలను వ్యాప్తి చేయడం ద్వారా ప్రశంసనీయమైన పనిని చేస్తున్న కొన్ని మీడియా సంస్థలు ఉన్నాయి. ఈ జాతీయ పత్రికా దినోత్సవం నాడు భయం పక్షపాతం లేకుండా వార్తలను అందిస్తున్న పత్రికలు పాత్రికేయులను తల వంచి నమస్కరిస్తూ అభినందిద్దామా మరి...



## కళింగ కార్తీక వన సమారాధనలో ముళ్ళపూడి

**తణుకు (మనసులో మాట) నవంబరు 16:** తణుకులో కళింగ సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో కొండాలమ్మపుంత రోడ్డులో ఆర్టీవో ఆఫీస్ పక్కన కార్తీక వన సమారాధన మహోత్సవము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తణుకు మున్సిపల్ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. కార్తీకమాస పుణ్యకాలంలో కళింగ సంక్షేమ సేవాసంఘం వనభోజనాలు ఆధ్యాత్మిక ఆనందం, ఐక్యత, అభివృద్ధిని అందించాలన్నారు.
ఈ పవిత్రనెలలో కార్తీక దామోదరుడు ఆశీస్సులు ప్రతి కుటుంబం పైన ఉండాలని కోరారు.ఈ సందర్భంగా కళింగ సామాజిక వర్గానికి చెందిన పలువురు ముళ్ళపూడి రేణుకను సత్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సనపల రమణ భాస్కర రావు , చింతాడ సంజీవరావు , మొదలవలస యతిరాజు(రాజు) , చింతాడ త్రినాథ్ రావు మరియు కార్యవర్గసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇర్రిపాకలో శివకేశవులకు పంచామృతాభిషేకం




**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 16..** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నది తీరాన వేయించేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి, వేంచేసి ఉన్న శివకేశవుల దేవస్థానం నందు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని నవంబర్ 17వ తేదీ ఆఖరి కార్తీక సోమవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు శివ కేశవులు ఇరువురికి ఏకకాలంలో పంచామృతాభిషేకం నిర్వహించబడుతుంది. ఈ అభిషేకం ఒక వెయ్యి 108 బిందెల ఏలేరు నదీ జలాల తో భక్తుల చేతుల మీదుగా ఈ అభిషేకం జరిపించబడుతుంది. ఈ మహత్కార్యాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండల సభ్యుడు, శివకేశవుల ఆలయ ధర్మకర్త జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారాయుడు సునీత దంపతులు ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ సోమవారం శివ కేశవులకు పంచామృత అభిషేకం 1108 బిందెలతో ఏలేరు జలాల అభిషేకం నిర్వహిస్తున్నామని కార్తీక మాసం ఆఖరి సోమవారం యావన్మంది భక్తులు విచ్చేసి ఎవరి బిందె వారి తీసుకొచ్చి మీ స్వహస్తాలతో అభిషేకం చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. అభిషేకం అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అభిషేకం నిర్వహించిన రుద్రాక్షను కూడా భక్తులకు అందజేయడం జరుగుతుంది అని ఈ మహత్కార్యం పాల్గొని ఆ శివకేశవుల ఆశీస్సులు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, సోమవరం రామ టిడిపి అధ్యక్షుడు మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల వీరభద్రరావు,రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాముల వారి సన్నిధిలో శెట్టి భజన హరి భజన బృందాల గీతాలాపన



**కోటనందూరు (మనసులో మాట) నవంబర్ 16..** కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామంలో రామాలయ పునర్నిర్మాణము జరిగి నేటికి సంవత్సరమైనా సందర్భంగా రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు లెక్కల సోమనాయుడు మాస్టారు శెట్టి భజన హరి భజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ రామాలయం కోటి 20 లక్షలతో పునర్మా నిర్మాణం జరగడానికి కారణం గ్రామ పెద్దలు, ప్రజలు దాతల సహకారంతో ఇంత సుందరమైన రామాలయాన్ని నిర్మించుకోగలిగామని మా రామాలయంలో రాములవారిని దర్శించుకుని వెళ్తే ఏ పనైనా పూర్తవుతుందని అన్నారు.బజనా బృందాలను లెక్కల సోమనాయుడు మాస్టారు గ్రామ పెద్దల సమక్షంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తా

**- ఎమ్మెల్సీ పేరాబత్తుల**



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 16:** మండల కేంద్రమైన తాళ్ళరేవు లో తెలగ అభ్యుదయ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం తెలిపారు. ఆదివారం తాళ్ళరేవు బైపాస్ రహదారిలోని గుండా బత్తుల శివరామమూర్తి వారి స్థలంలో నిర్వహించిన 25వ కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాళ్ళరేవు తెలగా అభ్యుదయ సంక్షేమ సంఘం 25 వ సంవత్సరం లోకి అడుగపెడుతున్న సందర్భంగా సంఘ భవనానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, పిల్లలు చదువులకు తల్లి తండ్రులు ప్రోత్సహించాలని కోరారు. కాపు సోదరులందరూ ఐక్యంగా ఉండి ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నామన వీఎస్ సూర్యప్రసాద్, కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కాట్నం నారాయణరావు, ఉప కార్యదర్శులు తొగరు శివరాం, ఆకుల సతీష్, కోశాధికారి దూళిపూడి ఫణి కుమార్ గౌరవ అధ్యక్షులు పుప్పాల రెడ్డి నాయుడు, నామన నరశింహరావు, గాలి వీర బద్రరావు, వడగన కోటేశ్వరరావు, డైరెక్టర్లు వడగన ప్రసాద్, నాయుడు వీర రాఘవ, రోళ్ళ చక్రవర్తి, ధూళిపూడి వెంకటరమణ, విల్ల వీర, వి ఆర్ ఎన్ బి ప్రసాద్ కొప్పిశెట్టి బాబి, కొండిశెట్టి ఈశ్వరరావు, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కు ఘన సత్కారం

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 16..** గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామానికి చెందిన రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోతుల మోహనరావును రాజమండ్రిలో జరిగిన కాకతీయ కమ్మ వన సమారాధన కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి, రాజమండ్రి ఏం.పి దగ్గుపాటి పురందరిశ్వరి చేతులమీదుగా పోతుల మోహనరావును ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన మోహన రావు కమ్మ కులంలో పేదవారిని ప్రభుత్వం ద్వారా వచ్చే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా కృషి చేయాలని కమ్మ కుల అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా మోహన రావు మాట్లాడుతూ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ గా అవకాశం వచ్చిందని నా పరిధిలో గల ఏ అవకాశం ఉన్న కమ్మ కులం అభివృద్ధికి కమ్మకులంలో పేదవారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆత్మనిర్భర్



**రామచంద్రపురం(మనసులో మాట)నవంబరు 16..** మండలం అన్నాయిపేట గ్రామంలో మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, మండల బిజెపి ఆత్మనర్భర్ భారత్ సంకల్ప్ అభియాన్ కన్వీనర్ హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, యువమోర్చా నాయకుడు తోలేటి సూర్య తదితర బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ స్టిక్కర్స్ ఇంటింటా అంటించి గ్రామస్థులకు స్వదేశీ వస్తువులు వాడకంపై అవగాహన కల్పించారు. స్వదేశీ మన జీవన విధానంలో భాగంగా అలవర్చుకోవాలని గ్రామస్థులకు సూచిస్తూ, బిజెపి నాయకులు గ్రామ యువత అందరూ కలిసి స్వదేశీ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అనాలా పాపారావు, మండల బిజెపి నాయకులు,అన్నాయిపేట గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉప్పాడ గ్రంథాలయంలో ఉద్యమకారుల సంస్మరణ



**పిఠాపురం (మనసులో మాట) నవంబరు 16:** పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రంథాలయ అధికారి తుమ్మలపల్లి జయకృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గ్రంథాలయ ఉద్యమకారులు గ్రంథాలయల పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పాఠకులు, ఉప్పాడ ప్రజలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అయ్యంకి వెంకటరమణ గ్రంథాలయానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి 1972లో ప్రభుత్వం వారు పద్మశ్రీ బిరుదుతో సత్కరించారని తెలిపారు. ఆయన 1915లో గ్రంధాలయ సర్వస్వం పత్రికా స్థాపనలోనూ పత్రిక సంపాదికుడుగాను ఎనలేని సేవలు అందించారని తెలిపారు. 1968 నుండి ప్రతి సంవత్సరం ఆయన సేవలు గుర్తించి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయాలు అందరికీ అందుబాటులోనికి రావడానికి ఎన్నో త్యాగాలు చేసినారు అని వారి యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ గ్రామ పెద్దలు గ్రంథాలయ పాఠకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాపులు రాజ్యాధికారం సాధించాలి

### - ఎమ్మెల్సీలు తోట, పేరాబత్తుల యానాంలో ఘనంగా కాపు కార్తీక వన సమారాధన



**యానాం (మనసులో మాట), నవంబరు 16:** కాపులందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాధించాలని ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, పేరాబత్తుల రాజశేఖర్ అన్నారు. ఆదివారం కేంద్ర పాలిత ప్రాంతమైన యానంలో కాపు కార్తిక వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. యానం బైపాస్ రహదారిలోని పెద్దిరెడ్డి కృష్ణ వినాయకరావు కాపు కళ్యాణమండపంలో తెలగా అభ్యుదయ సంఘం అధ్యక్షుడు కాటంశెట్టి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కాపులందరూ ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధించగలమని తెలిపారు. త్వరలో జరగనున్న యానాం అసెంబ్లీ ఎన్నికలలో కాపులందరూ ఐక్యతతో పనిచేసి మళ్లీ కాపు నాయకుడినే ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. రాజ్యాధికారం సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తద్వారా కులం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు విద్యకు అధిక ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లా విష్ణు, తోట రాజు, నల్లా వెంకన్న, గొల్లపల్లి చంటిబాబు, చిక్కాల నరసింహ మూర్తి, సాధనాల బాబు, మంచాల సత్య సాయి కుమార్, ఉంగరాల వెంకటేశ్వరరావు, ముత్యాల జయలక్ష్మి, చెక్కల అరుణ్ కుమార్, గుండబతుల ప్రసాద్, సుబ్బారావు, రత్న నాయుడు, కేదార్నాద్ తదితరులు పాల్గొన్నారు.

# సగర కార్పొరేషన్ డైరెక్టర్లకు ఘన సత్కారం



**పిఠాపురం, (మనసులో మాట నవంబరు) 16 :** జిల్లా సగర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పిఠాపురం పట్టణంలోని సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది రాష్ట్ర సగర కార్పొరేషన్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన పిఠాపురం నియోజకవర్గ చిన్న జగ్గంపేట గ్రామానికి చెందిన మొగిలి అప్పారావు తుని నియోజకవర్గ అంశవరం గ్రామానికి చెందిన ములికి సూరిబాబులను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా సగర సంఘం నాయకులు నూతన కార్పొరేషన్ డైరెక్టర్లు ఇరువురిను దుశ్శాలువాలుతో సన్మానించారు. ఈ సన్మాన సభ సగర సంఘం లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కొత్తగా నియమితులైన డైరెక్టర్లు సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమింపబడిన మొగలి అప్పారావు మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ కు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేషన్ డైరెక్టర్ గా తనపై నమ్మకం ఉంచి నియమించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అలాగే సగర కుల ఉన్నతిదిశగా పనిచేస్తానన్నారు.

తుని నియోజకవర్గ నాయకుడు కార్పొరేషన్ డైరెక్టర్ ములికి సూరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మరియు తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్యకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సగర కుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ములికి సత్యనారాయణ సభ్యులు ఏపూరి శ్రీనివాసరావు, ములికి రాఘవరావు,నక్క అప్పారావు, నక్క కిషోర్, గుర్రం మహాలక్ష్మి, ములికి సూరిబాబు, కర్నాటి అప్పలస్వామి, నక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆరాధనకు పట్టుకొమ్మలు వన సమారాధనలు



**అనపర్తి (మనసులో మాట) నవంబరు 16:** సహజమైన సంపదకు అసలైన అర్థం ఏమిటో తెలుసుకోవడం, ఆ సంపదను అందరూ సంపూర్ణంగా అనుభవించేందు కోసం మన పెద్దలు వన సమారాధన కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. ప్రకృతి ఆరాధనకు అసలైన పరమార్థం తెలుసుకోవడం, దానిని మనం పూర్తిగా అనుభవించేందుకు మన పూర్వీకులు పలు సంప్రదాయాలు, ఆచారాలు పేరిట అందించారు. వాటిని నిత్య జీవితంలో ఆచరించేలా అలవాటు చేశారు. ఇలా ఏర్పాటు చేసినవే కార్తిక మాసంలో నిర్వహించే వనభోజనాలు. పూర్తి ఆధ్యాత్మిక వాతావరణంలో పూజలు ఆచరించడం, బంధుమిత్రులతో కలసి వంటలు చేయడం, అందరూ ఆటపాటలతో ఆనందించడం, సహపంతి భోజనాలు, ఆహ్లాదకరమైన సామూహిక ఆనందాలను పంచుకోవడం, కార్తిక మాసంలో వన సమారాధనల అర్థం, పరమార్థం. ప్రస్తుత కార్తీకమాసంలో ఆఖరి ఆదివారం ఎల్ వి వి ఎస్ ఎస్ ఫణి కుమార్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అనపర్తి శివారు కొత్తూరులోని వనంలో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు బీవివి రమణ. ఎన్ తాతారెడ్డి. చంటిబాబు. రాజీవ్. మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# సోలో వీడియోలు మాని మాతో చర్చకు రండి

### మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి కి సవాల్ - టిడిపి నేత కృష్ణారెడ్డి



**అనపర్తి( మనసులో మాట) నవంబరు 16:** మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సోలో వీడియోలు మానుకొని మీరు చేసిన ఆరోపణ పైన దమ్ముంటే చర్చ కి రావాలని, టిడిపి నేత మల్లిడి కృష్ణారెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం అనపర్తి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పై ఆయన పై విధంగా స్పందించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి పసలేని ఆరోపణ చేస్తున్నారని, మేము ఎమ్మెల్యేకి డబ్బు ముట్ట చెప్పామని చేసిన ఆరోపణలు రుజువు చేయలని తెలిపారు. అనపర్తి లో బెల్ట్ షాపులు నడుపుతున్నారని రుజువు చేస్తే తాను ఐదు లక్షలు ఇస్తానని, రుజువు చేయలేని పక్షంలో వినాయకుడి గుడిలో ప్రమాణానికి అయినా సిద్ధమా, అని అడిగారు. తాము గతంలో తన వెనుక ఉన్నప్పుడు 2014లో సూర్యనారాయణ రెడ్డి పోటీ చేస్తే అనపర్తి లోనే 1900 మెజార్టీ వచ్చిందని, 2019లో తాము మరల మీ వెంటే మేము ఉంటే 9000 మెజార్టీ వచ్చిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. 2024లో మాతోపాటు ప్రజలందరూ విడిచిపెట్టారని, అందువల్లే 243 మెజార్టీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి వచ్చిందని తెలిపారు. పసలేని ఆరోపణ మానుకొని మాతో నేరుగా చర్చకు రావాలని, లేకపోతే అర్థం లేని ఆరోపణలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో బాసి, నరేంద్ర చౌదరి, వీర రాఘవ రెడ్డి రాంబాబు చౌదరి, పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల స్థలాల హామీని

# వెంటనే కూటమి ప్రభుత్వం నెరవేర్చాలి



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 16:** కాకినాడ జిల్లా తాళ్లరేవులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ తెలిపారు. డిసెంబర్ 4 5 తేదీలలో జిల్లా మహాసభలు తాళ్ళరేవు నందు జరుగుతాయన్నారు. ఆదివారం పిఠాపురం మండలం రాయవరం గ్రామంలో మండల మహాసభ సంఘం నాయకులు కే సింహాచలం అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో మండల కార్యదర్శి ఉబ బుల్లి అబ్బాయి సంఘం కార్యకలాపాల నివేదికను అందించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. పేదలు దళితులు చేతుల్లో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములను సంపన్నులకు కట్టబెట్టే ఫ్రీ హోల్డ్ పై నిషేధం ఎత్తివేయడం దారుణం అన్నారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు వ్యవసాయ కార్మికులకు రోజురోజుకీ ఉపాధి లేకపోవడంతో వలసలు పెరిగిపోతున్నాయి అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు ఉపాధి కల్పించి వలసలను నివారించాలన్నారు. వ్యవసాయ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతన కమిటీ 17 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయానికి సంఘం నాయకులు ఉబ బుల్లబ్బాయి, రుద్రవరపు భూలోకం, కలదారి రాఘవ, దవ్వల కృష్ణ,మామిడి ఆశీర్వాదం, డెక్కల లాజరు, తంగేటి పల్లి పాప,బోడ మహాలక్ష్మి,పెద్దపూడి దుర్గారావు, నాగరాజు, పల్లెటి నాగేశ్వరరావు మేడపాటి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి(మనసులో మాట)నవంబర్ 16:** ఈనెల 25 నుంచి డిసెంబర్ 2 వరకు జరిగే బిక్కవోలు శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 'షష్ఠి మహోత్సవాలు సందర్భంగా, గోడ పత్రికను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు మండలాల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు తంగిశెట్టి మధుసూదన్ రావుకు చిరు సన్మానం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 16..** పవిత్ర కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తంగిశెట్టి మధుసూదన్ రావు ను కాపు సద్భావన సంఘాము సభ్యులు ఆదివారం చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా మధుసూధన రావు మాట్లాడుతూ తనకు 84 సంవత్సరాల వయసు వచ్చిందని పాత్రికేయు రంగంలో తాను సుమారుగా 62 సంవత్సరాల క్రితం తన ప్రస్థానం ప్రారంభించారని అప్పటికీ ఇప్పటికీ విలువలతో కూడిన పాత్రికే రంగానికి కట్టుబడి పనిచేస్తున్నానని చెప్పారు. ఈ వృత్తి తనకు చాలా చాలా సంతృప్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ గుండు శ్రీనివాసరావు బిందాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేకున్నా నాకు పవన్ కళ్యాణ్ మావయ్య ఉన్నారు

### - కొయ్య లోవబాబు

### నా జీతం మీ జీవితం కోసం కార్యక్రమంలో భాగంగా చిన్నజగ్గంపేటలో నెలసరి ఆర్థిక సహాయం



**గొల్లప్రోలు( మనసులో మాట)నవంబరు 16:** గొల్లప్రోలు మండల పరిధి చిన్న జగ్గంపేట గ్రామంలో కొయ్య లోవబాబు కుటుంబానికి ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతినెల తన జీతంలో నుంచి నా జీతం మీ జీవితం కోసం కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు లేని దేవుని పిల్లలకు చేయూతనందిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఐదు వేల చెక్కును ఆదివారం కొయ్య లోవబాబు కుటుంబానికి పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్, జనసేన నాయకుల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.కొయ్య లోవబాబు మాట్లాడుతూ... నాకు తల్లిదండ్రులు లేకపోయినా నాకు మావయ్య లాంటి పవన్ కళ్యాణ్ ఉన్నారని, ప్రతి నెల పంపిస్తున్న ఐదు వేల రూపాయలు నాకు తల్లిదండ్రులు లేని లోటును తీరుస్తున్నాయని, అంతేకాకుండా నేను బాగా చదువుకొని డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కి మంచి పేరుని తీసుకొస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫైవ్ మాన్ కమిటీ సభ్యుడు ఓదురి కిషోర్ మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్ సామాజిక సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని, పేదలకు అండగా నిలబడటమే తన జీవిత లక్ష్యమని తరచూ చెబుతారని తెలిపారు. మాట ఇచ్చి నిలబెట్టుకునే అరుదైన నాయకుడిగా పవన్ కళ్యాణ్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. అంతేకాకుండా పేద ప్రజలని తన కుటుంబంలా చూసే నాయకుడు ఎవరైనా ఉన్నారు అంటే ఒక పవన్ కళ్యాణ్ మాత్రమే అని పేర్కొన్నారు.ఇలాంటి నాయకుడి కింద పనిచేయడం అనేది గత జన్మ పుణ్యఫలం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పవన్ కళ్యాణ్ చూపుతున్న మంచితనం, మానవతా దృక్పథం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మొగలి అప్పారావు, జనసేన నాయకులు ఇసరపు శ్రీను యాదవ్, సారిపల్లి వెంకటరమణ, మంగం అశోక్,మంగం నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## సుంకరపాలెం ప్రధాన రహదారికి ఎమ్మెల్యే దాట్ల శంకుస్థాపన



**తాళ్ళరేవు (మనసులో మాట), నవంబరు 16:** మండల పరిధిలోని సుంకరపాలెం ప్రధాన రహదారిని రూ. కోటి 88 లక్షలతో సిసి రహదారిగా అభివృద్ధి చేసేందుకు ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. జాతీయ రహదారి 216 నుంచి ఎండిపేట వరకు ఏడు మీటర్ల వెడల్పుతో సీసీ రహదారి నిర్మించనున్నారు. ఆయా పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. అత్యంత రద్దీగా ఉండే ఈ రహదారి కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి డిఈ సత్యనారాయణ, ఏఈ ప్రసన్న, నాయకులు దూళిపూడి వెంకటరమణ, టేకుమూడి లక్ష్మణరావు, మోపురి వెంకటరెడ్డి నాయుడు, మోపురి వెంకటేశ్వరరావు, చిక్కం హనుమంతరావు , నాగబత్తుల సత్యనారాయణ, గుంటముక్కల సూరిబాబు, పెద్దిరెడ్డి విఘ్నేశ్వరరావు, దుర్గాపు సాయిరాం, సుంకర రామచంద్రరావు, చీకట్ల నాగేశ్వరరావు, వంగా వీరబాబు, పోలీశెట్టి చిట్టి నాయుడు, మాగాపు రామకృష్ణ, గుత్తుల రామకృష్ణ, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ హబ్ గా తీర్చిదిద్దడంలో సిఐఐ సదస్సు కీలకపాత్ర పోషించనుంది

**పల్నాడు,నవంబర్ 16,(మనసులో మాట):** విశాఖను గ్లోబల్ డిజిటల్ హబ్గా తీర్చిదిద్దడంలో ఈ సిఐఐ సదస్సు కీలక పాత్ర పోషించనుందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు.ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విశాఖ సిఐఐ సమ్మిట్ జరిగింది.గత ఐదేళ్లు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక విధ్వంసం అనుకునేవాళ్ళు..నేడు వికాసం అనుకుంటున్నారన్నారు.మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు రావడానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 17 నెలల్లో పెట్టుబడుల ప్రవాహం మొదలైందన్నారు.ఇప్పటివరకు రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని,613 ఒప్పందాల ద్వారా రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు.రాష్ట్ర యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పించాలనే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ విదేశీ పర్యటనలు పెట్టుబడి దారులను ఆకర్షించడం లో పూర్తిగా విజయవంతం అయ్యారని, పరిశ్రమల స్థాపనకు కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. విశాఖపట్నం లో గూగుల్ 15 బిలియన్ డాలర్ల (రూ.1.33 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టబోతోందని. విశాఖను గ్లోబల్ డిజిటల్ హబ్గా తీర్చిదిద్దడంలో ఈ సిఐఐ సదస్సు కీలక పాత్ర పోషించనుందన్నారు. 2019-24 మధ్య రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద కంపెనీలను సైతం వైసీపీ నేతలు పారిపోయేలా చేశారని.జగన్ రెడ్డి పాలనలో పెట్టుబడులు రాష్ట్రాన్ని పూర్తిగా వదిలి వెళ్లాయనీ, పరిశ్రమలకు వేధింపులు, అనిశ్చితి, పన్నుల హింస పెట్టారన్నారు.

## నేడు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం



**పిఠాపురం, ( మనసులో మాట )నవంబరు 16:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమం ఈరోజు పిఠాపురం పట్టణంలో పాత బస్టాండ్ వద్దగల పాడా కార్యాలయంలో జరుగుతుందని ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో అర్జీదారులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ పిజిఆర్ఎస్కు నేరుగా హాజరు కాలేని వారికోసం ఆన్లైన్లో అర్జీలు సేకరించుకునేందుకు సదుపాయం ఉన్నట్లు తెలిపారు. ఆన్లైన్ లో(మీకోసం ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులకు 'తెలుగు శతక పద్య పోటీలు'

### జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం పాఠశాల విద్యార్థినీ-విద్యార్థులకు "తెలుగు శతక పద్య పోటీలు" నిర్వహించారు. ఈ పోటీలకు పీవీఎస్ కృష్ణారావు అధ్యక్షత వహించగా, పీవీ రాంబాబు (విశ్రాంత ఇంజనీరు), ముంగండి సూర్యనారాయణ (విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు) న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని వందేమాతరం గీతంతో ప్రారంభించి జనగణమన గీతంతో ముగించారు. వివిధ పాఠశాలల నుండి 20 మంది విద్యార్థినీ-విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వన సమారాధనలు

# ఐక్యతను చాటు కోవాలి

### -ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**రామచంద్రపురం (మనసులో మాట), నవంబరు 16:** దేశంలో వివిధ పదవుల్లో కాపులు పాలకులుగా ఉండి సుభిక్షంగా పాలించి పేరెన్నికగన్నారని, వన సమారాధనల ద్వారా కాపుల ఐక్యతను చాటు కోవాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. రామచంద్రపురం అరిగెల కృష్ణవేణి వీర రాఘవులు కాపు కల్యాణ మండపంలో కాపు సంఘం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కాపు వన సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విచ్చేసి తొలుత ఉసిరి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాపులంతా ఒక్కటేనని ఐకమత్యంగా ఉంటూ కులాభివృద్ధికి పాటుపడాలన్నారు. అతి త్వరలోనే ద్రాక్షారామలో నియోజకవర్గ స్థాయి కాపు కల్యాణ మండపం నిర్మిస్తామన్నారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, చిక్కాల దొరబాబు, దామిశెట్టి గంగాపురుషోత్తం, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను), అరిగెల నాగేశ్వరరావు, నారపరెడ్డి బలరాం తదితర కాపు నాయకులతోపాటు రామచంద్రపురం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి రథోత్సవ పాదయాత్ర

### - వేలాదిగా పాల్గొన్న భక్తులు - ఆధ్యాత్మిక భక్తి తరంగాలతో మారుమ్రోగిన యాత్ర




**గొల్లప్రోలు (మనసులో మాట), నవంబరు 16:** గొల్లప్రోలులో వెలసిన విజయదుర్గ ఆలయం నుంచి అన్నవరం శ్రీ సత్యదేవుని సన్నిధి వరకు కార్తీక మాసం సందర్భంగా మహా పాదయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. కమిటీ ఆధ్వర్యంలో 4వ సంవత్సర రథోత్సవం పాదయాత్ర కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభించారు. తెల్లవారు జాము నుండి ప్రత్యేక పూజలు, భజనలతో ప్రారంభమైన ఈ యాత్రలో వేలాదిగా భక్తులు శ్రీ సత్యదేవుని నామ స్మరణ చేస్తూ పాల్గొన్నారు. డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి , పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామి రథోత్సవ వాహనంతో పాటు వేలాదిగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో 'జై సత్యదేవా.. అన్నవరం స్వామి కోర్కెలు తీర్చేవాడా..' నినాదాలతో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లారు. యాత్రలో భాగంగా మార్గ మధ్యలో ప్రత్యేక హారతులు, అన్నదాన కార్యక్రమాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడాల సూరిబాబు , కదారి నాయుడు , జ్యోతుల శ్రీనివాస్ , బలిరెడ్డి గంగబాబు , పర్ల రాజా , తలారి శ్రీనివాస్ , బి.ఎన్.రాజు, వేలాది భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామికి లక్ష తులసీదళాలు పూజ



**ప్రత్తిపాడు ( మనసులోమాట) నవంబర్ 16..** ప్రత్తిపాడు మండల కేంద్రంలోని తోట కాలనీలో షిరిడి సాయి మందిరంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు లక్ష తులసీదళాల పూజ వైష్ణవ గురువు వాడపల్లి గోపాలచార్యుల వారి బృందం ఘనంగా నిర్వహించారు ఉదయం విశ్వక్సేనుని పూజిత ప్రారంభమైన అర్చన స్వామివారికి వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు సకల దేవతలను ఆవహింపచేసి అగ్నిహోత్ర హోమం వెంకటేశ్వర స్వామి నామాలతో వైష్ణవ ఆచార్యులు నిర్వహించారు మహిళా భక్తులు చేత అమ్మవారికి కుంకుమార్చన జరిపించారు లలితా సహస్రనామం విష్ణు సహస్రనామం పారాయణలు ప్రవచనాలు భక్తులు చేత గోవింద నామాలు ఆచార్యులు ఆలా పింప చేశారు లక్ష తులసి దళాల పూజా కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకుడు జల్లిగింపల ప్రభాకర్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు చిలకమర్తి సాయిప్రసాద్ సోషల్ వెల్ఫేర్అధికారి తేజోమూర్తుల వీరభద్రప్రసాద్ కిర్లంపూడి మండలం విద్యాశాఖ అధికారిని భాష్యం నీరజ స్థానిక వేణుగోపాల స్వామి దేవస్థానం నిర్వాహకులు తాతాజీ కిర్లంపూడి విజ్ఞాన భారతి ఉపాధ్యాయురాలు సంధ్య గాయత్రి తోట కాలనీ మహిళా సంఘం అధ్యక్షురాలు అని సింగ రాజు వాణి ఏలేశ్వరం మండల పరిషత్ అదనపుఅభివృద్ధి అధికారి రామరాజు వర్మ కేసవరపు సత్యరాజు ఓమ్మంగి మహిళా సమాఖ్య యానిమేటర్ వైదేహి పలు శాఖలకు చెందిన ఉద్యోగులు మహిళలు తోట కాలనీ కిచెందినభారీ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు షిరిడి సాయిబాబాదేవాలయ అర్చకులు చంద్రబాబు చంద్రంబాబు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 16:** కాకినాడ నుండి భీమవరం వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ అమలాపురం నుండి అంబాజీపేట మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని బలంగా ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దీనికి సంబంధించ అమలాపురం రూరల్ ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .అంబాజీపేట మండలం జయంతి నగర్ కు చెందిన పడమట యేసు రత్నం (65 )అనే వ్యక్తి తన మోటార్ సైకిల్ పై అమలాపురం నుండి అంబాజీపేట వెళ్తున్న క్రమంలో అమలాపురం రూరల్ బండారులంక సమీపంలో కాకినాడ నుండి భీమవరం వైపు వెళ్తున్న అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ బలంగా కొట్టిందన్నారు. ఈ ఘటనలో యేసు రత్నం అక్కడికక్కడే మృతి చెందాడన్నారు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మర్రెడ్డి తొలగింపు పై తుమ్మల బాబు స్పష్టత



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 16:** పిఠాపురం జనసేన ఇన్చార్జి మార్పు వ్యవహారంపై గత కొంతకాలంగా జిల్లా రాజకీయాలలో తీవ్ర చర్చలు నడిచాయి. ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మర్రెడ్డి శ్రీనివాస్ తీరుపై పలువురు ఫిర్యాదు చేయడంతో ఆ చర్చలన్నింటికీ అడ్డుకట్టుగా పవన్ కళ్యాణ్ ఇన్చార్జి వ్యవస్థకు ప్రత్యామ్నయంగా రెండు నెలల క్రితం అందుబాటులోకి ఐదుగురు సభ్యుల కమిటీని తీసుకువచ్చారు. ఐదుగురు సభ్యుల కమిటీలో ను మరెడ్డి శ్రీనివాస్ ను ఇప్పుడు తొలగించి నట్లుగా తెలుస్తుంది. దీనిపై జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు స్పష్టత ఇచ్చారు.మర్రెడ్డి శ్రీనివాస్ కు అనపర్తి నియోజకవర్గం పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. దీంతో పిఠాపురంలో మర్రెడ్డికి ఇన్చార్జిగా గాని కమిటీలో గాని ఎలాంటి బాధ్యతలు ఉండవని స్పష్టం చేశారు. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇక నుండి ఐదుగురు సభ్యుల సమన్వయ కమిటీలోకి నూతనంగా ఓదూరి కిషోర్ ను తీసుకున్నట్లు తుమ్మల బాబు వెల్లడించారు.

## 'అటజని కాంచెన్' సినిమా ట్రైలర్ రిలీజ్ చేసిన తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి



**తణుకు (మనసులో మాట) నవంబర్ 16..** తణుకు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు అడబాల నాగార్జునసాగర్ సమర్పిస్తూ,అడబాల లక్ష్మీ ప్రసాద్, కోటిపల్లి రామారావు నిర్మాణంలో, రాహుల్ రాయ్ అడబాల రచన, దర్శకత్వం వహిస్తున్న "అటజని కాంచెన్" సినిమా ట్రైలర్ ని తణుకు శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ విడుదల చేసారు. స్టూడియో రాగా సంగీతం మరియు ఎమ్మెస్ క్రియేషన్స్ ఎడిటింగ్ లో ప్రధాన తారాగణంగా రాజా మైలవరపు, చరణ్ జుత్తిగ, మేఘన, ఆదిత్య కుంచనపల్లి నటిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమా చక్కటి ఘనవిజయం సాధించాలని, ప్రజాదారణ పొందాలని, మరిన్ని సినిమాలు తీయాలని కోరారు. సినిమా ట్రైలర్ చూస్తుంటే విజయం సాధించే విధంగా ఉందని ఎమ్మెల్యే ఆరమిల్లి అన్నారు.



## జీవితాంతం తెలుగుదేశం పార్టీలోనే

## పాలకునిగా కాదు సేవకునిగా ఉంటా

### వన సమారాధనలో కోటి రూపాయలు భూరి విరాళం ప్రకటించిన మంత్రి సుభాష్

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 16:** జీవితాంతం తెలుగుదేశం పార్టీలో ఉంటానని రాష్ట్ర ప్రజలకు ఏ కష్టం కలిగిన వారి వెంటే ఉంటూ నా జీవితం ప్రజాసేవకే అంకితం చేస్తానని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు .ఆదివారం అమలాపురం లో సత్తెమ్మ తల్లి ఆలయం ఆవరణలో జరిగిన ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న శెట్టిబలిజ కులస్తులను తీసుకొచ్చి వారిలో ఐక్యత నింపే ఉద్దేశంతో ఈ ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశామన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి లక్షలాదిగా తరలివచ్చిన కుటుంబ సభ్యుల చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో మాపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడితే జాతి సభ్యులంతా కొండంత అండగా బలం చూపించడంతో దిగి వచ్చినా గత ప్రభుత్వం కేసులు ఎత్తివేసిందన్నారు. గత ప్రభుత్వం అక్రమ కేసుల్లో తోనే ఎస్ఏఎఫ్ (శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్ )స్థాపన జరిగిందని దీనికోసం తన వ్యక్తిగతంగా కోటి రూపాయలు విరాళాన్ని మంత్రి ప్రకటించారు. సాధారన కార్యకర్త నుండి ఎమ్మెల్యే ,మంత్రిగా నిలబెట్టిన రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం ,ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ రావు, పెచ్చేటి చంద్రమౌళి కడలి ఈశ్వరి పెచ్చేటి విజయలక్ష్మి గుత్తుల సాయి వాసంశెట్టి చినబాబు చొల్లంగి వేణుగోపాల్ మట్టపర్తి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నాకు నచ్చిన కథల పుస్తకంపై.. డిబేట్

### - ఇన్నీస్ పేట లో ఆసక్తికరంగా సాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు..

### - లైబ్రరీ బెస్ట్ రీడర్ వానపల్లి శ్రీరామచంద్రమూర్తి కి సన్మానం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 16:** జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాలు మూడవ రోజు ఆదివారం ఇన్నీసు పేట శాఖ గ్రంథాలయంలో 'నాకు నచ్చిన కథల పుస్తకం'పై డిబేట్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పంతం కొండలరావు (సీసీసీ ఛానల్ అధినేత), డాక్టర్ ఆనంద్ కుమార్ పింగళి (ఏఎస్ఆర్ హోమియోపతి మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ తాడేపల్లిగూడెం) విచ్చేసి గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య విగ్రహానికి పుష్పమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. "గ్రంథాలయంలో మీకు నచ్చిన కథల పుస్తకం అనే అంశంపై జూనియర్లకు, సీనియర్లకు తెలుగు పండిట్ బీవీవీ శ్రీకాంత్ సమక్షంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా ప్రధాన వక్త డాక్టర్ ఆనంద్ కుమార్ పింగళి మాట్లాడుతూ గ్రంథాలయంలో విజ్ఞాన సంపదను ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయ ఉద్యమాల కృషి ఫలితంగా గ్రంథాలయాలు ఏర్పడ్డాయని, గ్రంథాలయాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలని తెలిపారు. తదనంతరం ఇన్నిసుపేట గ్రంథాలయం బెస్ట్ రీడర్ గా వానపల్లి శ్రీరామచంద్రమూర్తి ని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, రాజమహేంద్రి చారిటబుల్ ట్రస్టు సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి టీ నగర్ గ్రంథాలయ కమిటీ ప్రెసిడెంట్ వాడ్రేవు అలివేలు, సభ్యుడు పాల సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు రమేష్, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 21వ వార్డు ఇన్చార్జ్ కొమ్మ రమేష్ బాబు, మారిశెట్టి సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శి, స్థానిక పాఠకులు ఆర్ వీవీ నరసింహమూర్తి, మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం, సీతాపతి, సీహెచ్ దేవా తదితరులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలకు చెందిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరగాళ్లకు పోలీసుల క్లాస్: దారి తప్పితే జైలుకే!



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 16:** పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతున్నట్లు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు తెలిపారు. ఆదివారం పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ నందు నేర చరిత్ర కలిగి ఉన్న పాత నేరస్థులకు తరచుగా చట్టాల వల్ల పాల్పడుతున్న వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పిఠాపురం సర్కిల్ పరిధిలో గల పిఠాపురం పట్టణం, పిఠాపురం రూరల్,గొల్లప్రోలు,యూ. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ల లో పాత నేరస్తులను , నేర చరిత్ర కలిగిన వారిని,రౌడీ షీటర్లకి సత్ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాసు నేర చరిత్ర కలిగిన వ్యక్తులను ఉద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడకూడదని, సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. పదే పదే చట్టాల ఉల్లంఘన చేస్తే సహించబోమన్నారు. కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ శాఖ నిరంతరం నేరస్తుల యొక్క కదలికలపై నిఘా ఉంచుతుందన్నారు. పాత షీట్ హోల్డర్లు, నేరు చరిత్ర కలిగిన వారందరినీ సంబంధిత ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వద్ద బైండోవర్ ప్రక్రియ ద్వారా భవిష్యత్తులో నేరాలకు దూరంగా ఉండే విధంగా బాండ్లు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మణికుమార్, జాన్ బాషా, రామకృష్ణ, ఎస్సై వెంకటేశు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 17 నవంబర్ 2025 పేజీ : 11



## చారిత్రాత్మక వేదికగా నిలిచిన
# విశాఖ సిఐఐ సదస్సు

- పెట్టుబడులకు ఏపీని గమ్య స్థానంగా నిలిపిన చంద్రబాబు
- అన్ని ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు
- వేగంగా అభివృద్ధి చెందనున్న రాయలసీమ
- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

**పలమనేరు ( మనసులో మాట) నవంబర్ 16 :** ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మిక వేదికగా విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సు నిలిచిందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. విశాఖలో రెండు రోజులు పాటు జరిగిన సిఐఐ సమ్మిట్ విజయవంతం కావడంపై పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ సదస్సు ద్వారా పెట్టుబడుల యుగానికి పునాది పడడం మాత్రమే కాదని మన రాష్ట్రంపై గ్లోబల్ దృష్టిని మళ్లీ కేంద్రీకరించిందన్నారు. పెట్టుబడులు ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర మూడు ప్రాంతాలకు సమానంగా రావడం ప్రభుత్వ వికేంద్రీకరణ నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ప్రతి రాష్ట్రం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుంటే ఏపీ అందుకు భిన్నంగా స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ ను అనుసరిస్తుండడంతో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13,25, 716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు రావడం రాష్ట్ర అభివృద్ధి పట్ల పెట్టుబడిదారుల నమ్మకానికి ప్రత్యక్ష సాక్ష్యం అని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్ ను పెట్టుబడుల హబ్ గా మార్చేందుకు సీఎం చంద్రబాబు మరియు మంత్రి లోకేష్ వ్యూహాత్మకంగా చేసిన కృషికి ఈ సదస్సు ప్రతిఫలంగా నిలిచిందని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి వారిరువురు ప్రధాన పరిశ్రమను తీసుకొచ్చి అభివృద్ధిలో ముందు ఉంచుతున్నారని తెలిపారు. ఈ సమ్మిట్ లో పవర్ సెక్టర్ లో కుదుర్చుకున్న అధిక శాతం పెట్టుబడులు రాయలసీమకే రావడం ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతోందన్నారు. దీంతో ఉమ్మడి కర్నూలు డ్రోన్ హబ్ గా, అనంతపురం, కడప,కర్నూలు జిల్లాలు రెన్యూవల్ ఎనర్జీ హబ్ గా, తిరుపతి మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు టెక్స్టైల్ హబ్ లుగా నిలువనున్నయన్నారు. ఇక రాయలసీమ కేంద్రంగా ఏరో స్పేస్ రంగాల్లో 1200 కోట్లతో రేమాన్ సంస్థ పెట్టుబడులు పెట్టడం భవిష్యత్తులో రాయలసీమ ఏరోస్పేస్ సిటీగా ఎదిగేందుకు దోహదం కానందున్నారు. గతంలో రాయలసీమలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజ వేసిన కంపెనీలు ఇప్పుడు ప్రభుత్వ స్థిరత్వం, పారదర్శకత చూసి ముందుకు వస్తుండడంతో రాయలసీమ వేగంగా అభివృద్ధి చెందనుందని సంతోషం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## టీడీపీని సంస్థాగతంగా
# బలోపేతం చేద్దాం

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్

**పెనుమూరు, నవంబర్ 16 (మనసులో మాట):** టీడీపీని సంస్థాగతంగా బలోపేతం చేద్దామని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ పిలుపు నిచ్చారు. పెనుమూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఆదివారం టీడీపీ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. సుమారు రెండు వేల మంది కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పి.రుద్రయ్యనాయుడు (పెనుమూరు), స్వామిదాస్ (జీడీనెల్లూరు), జయశంకర్ నాయుడు (ఎస్ఆర్ పురం), తాలూరి శివనాయుడు (పాలసముద్రం), పి.మోహన్ మురళి (వెదురుకుప్పం), పి.చెంగల్రాయ యాదవ్ (కార్వేటినగరం) మండలాల అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ వీరిచే ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ టీడీపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాల్సిన బాధ్యత మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో పాటు కార్యకర్తలు తీసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేసినపుడే ఇది సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకునేలా టీడీపీ కార్యకర్తలు చూడాలని ఆయన కోరుకున్నారు. కాగా అంతకుమునుపు టీడీపీ శ్రేణులు పెనుమూరులో భారీ ప్రదర్శన నిర్వహించారు.



## ఆర్టిసి డిపోలో పనిచేస్తున్న కార్మికులు నూతన కమిటీ ఏకగ్రీవం

**పలమనేరు (మనసులో మాట)నవంబర్ 16 :** పలమనేరు మండలంలో సి.ఐ.టి.యు కార్యాలయం నందు ఆదివారము 16వ తేదీన ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కార్మికులు ఔట్ స్కోరింగ్ కార్మికులు వాటర్ బస్ క్లినిక్ గ్యారేజీలో పనిచేస్తున్న కార్మికులు స్వీపర్లు ఆఫీస్ బాయ్ కాంటాక్ట్ శ్రామిక మిత్రా పనిచేస్తున్న కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది. సి.ఐ.టి. యు జిల్లా అధ్యక్షుడు గిరిదర్ గుప్తా మాట్లాడుతూ.... కార్మిక వర్గము ఎవరు వచ్చినా ఐక్యంగా పోరాడితే ఏ విషయమైనా సాధించగలము అదే ఉంటే తమ హక్కులను కాపాడడానికి సిఐటియు అండదండలుగా ఉంటామని తెలిపారు.వారికి ఉన్న సమస్యల పైన సిఐటియు అండదండల ఉంటారని తెలిపారు. నూతన కమిటీఅధ్యక్షుడిగా దావత్ కార్యదర్శిగా నిరంజన్, కోశాధికారి మోహన్, ఉప అధ్యక్షులుగా ఆనంద్,సహాయ కార్యదర్శులు గజేంద్ర, పూర్ణ,చాందిని, సైమాన్, కమిటీ సభ్యులు గుర్రమ్మ, హనీష్,ఆఫ్రిజిల్,నీలిమ, కృష్ణమ్మ, ను నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగినది.

## అనాధశవానికి అంత్యక్రియలు



**పలమనేరు (మనసులో మాట) నవంబర్ 16 :** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నున్న అనాధశవానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆసంఘం సభ్యులుమాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణిలో 2 రోజుల క్రితం మృతి చెందాడ నన్నారు. అయితే మృతుని తరపున వ్యక్తులు ఎవరూ రాకపోవడంతో పంజాణి ఎస్సై మారెప్ప సూచనల మేరకు ఆ శవానికి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ శివ, షణ్ముగ,తేజ,నరేంద్ర పాల్గొన్నారు.

## ఆర్డిటి క్రికెట్లో సత్తా చాటిన ధర్మవరం జట్టు..

### ఆర్డిటి క్రికెట్ కోచ్ రాజశేఖర్



**ధర్మవరం నవంబర్ 16 (మనసులో మాట)..** ఆర్ డి టి యొక్క ప్రతిష్టాత్మక గ్రామీణ కిర్కెట్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఆర్సిఎల్ 2025 లో భాగంగా ధర్మవరం ఆర్డిటి క్రీడా మైదానంలో ధర్మవరం క్రికెట్ జట్టు మంచి ప్రతిభను ఘనపరచడం జరిగిందని కోచ్ రాజశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రికెట్ మైదానంలో బత్తలపల్లితో ఆటలాడగా, టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ధర్మవరం 40 ఓవర్లలో 284/5 పరుగులు చేసింది అన్నారు. గోవర్ధన్ 69 బంతుల్లో 72 పరుగులు చేయగా, వేద వ్యాస్ 41 పరుగులు చేసి నాటౌట్ గా నిలవడం జరిగిందన్నారు. బత్తలపల్లికి చెందిన కుశల్ 2 వికెట్లు పడగొట్టాడు అని, బత్తలపల్లి జట్టు 55 పరుగులకే ఆలౌట్ కాగా, ధర్మవరానికి చెందిన సాయి సంతోష్ , కుందన్ చెరో 3 వికెట్లు చేయడం జరిగిందన్నారు. కే ఎల్ ఎం ఎస్ సిల్క్ హౌస్ ఓనర్ చింతా రవి , ధర్మవరం ఏరియా టీమ్ లీడర్ శ్రీనివాసులు గారు టాస్ వేసి మ్యాచ్ ని స్టార్ట్ చేయడం జరిగిందన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి..

### - రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు -





**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 16..** ప్రభుత్వ వైద్య కళాశాల ను ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, ప్రముఖ న్యాయవాదులు సుమలత, అతావుల్లా, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుంపర్తి పరమేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి, జిల్లా కార్యదర్శి పెద్దన్న ,తదితర నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్జీవో హోం లో రాయలసీమ అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులతో పాటు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్హెచ్ భాష, చేనేత కార్మిక సంఘం నాయకులు ఖాదర్బాషా, సన్నప్పయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతులయ్య, ఎం ఎస్ యు ఐ రావుల చెరువు సురేష్ ,ఏపీ ఎస్ ఎఫ్ బండి శివ, సిఐటియు నాయకులు ఆదినారాయణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, షబ్బీర్, నరేష్, సాకే హరీష్, మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షులుగా డాక్టర్ ఆదిశేషు నిర్వహించారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పీపీపీ పద్దతి ద్వారా వైద్య విద్యని పూర్తిగా ప్రైవేట్ శక్తులకు ఇవ్వాలిఅన్న నిర్ణయం మంచిది కాదన్నారు పెనుకొండ పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్య కళాశాలను కూడా 2023 లో గత ప్రభుత్వం ప్రారంభించి, సుమారు 30 కోట్ల వరకు ఖర్చు పెట్టింది అని, ఇంత ఖర్చు పెట్టి ప్రైవేట్ వారికి ఇవ్వాలసిన అవసరం ఏముంది? తక్షణమే కూటమి ప్రభుతం, ప్రైవేటికరణను విరమించు కోవాలి అని తెలిపారు.ప్రస్తుతం ప్రభుత్వ మెడికల్ కాలేజీల అవసరం చాలా వుంది అని, 500కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసి, వెనుక బడిన ప్రాంతం, కొత్త జిల్లా, పెనుకొండలో సత్వరం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రారంభించాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వ మెడికల్ కాలేజ్లలో ఫీజులు వుండవు, ప్రభుత్వం బాధ్యత వహించి వైద్య సేవలు అందిస్తుంది అని అన్నారు. ఇక్కడ మెడికల్ కాలేజీ వస్తే సూపర్ స్పెషల్టీస్ గుండె, మూత్రపిండం, మెదడుకు, నాడి వ్యవస్థకు సంభందించిన బ్రాంచెస్ వస్తాయి అని, పేద మధ్య తరగతి వారికి ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీ వస్తే ఫీజుల భారం పడుతుంది అని, ఆరోగ్యం అత్యంత ఖరీదై పోతుంది అని, పి పి పి పరం చేయడం అంటే ఓట్లు వేసిన ప్రజలను మోసం చేయడమేనని, ప్రభుత్వం భాధ్యతల నుండి తప్పు కోవడం దుర్మార్గం అని తెలిపారు. కార్పొరేట్ లకు వేలకోట్లు అప్పులు మాఫీ చేస్తారు కానీ, మెడికల్ కాలేజీ ల నిర్మాణానికి 3వేల కోట్లు ఖర్చు చేయకపోవడం దివాలా కోరుతనంకు నిదర్శనం అన్నారు. అదేవిధంగా పి పి పి మోడల్ సక్సెస్ కాలేదన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా క్లిష్ట సమయాల్లో లో ఆదుకున్నది ప్రభుత్వ వైద్యమే అని, ప్రైవేట్ పరం చేస్తే పేదలకు, మధ్య తరగతికి విద్య, వైద్యం దూరం అవుతాయి అన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిత్రీ విధానం చేయకుండా ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మొత్తం మీద రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# సందడిగా కార్తీక వనభోజనాలు

### పలమనేరు పరిరక్షణ సమితి - ఏపీఎన్జీజీవో సంఘం సంయుక్త ఆధ్వర్యంలో..



**పలమనేరు నవంబర్ 16 (మనసులో మాట):** గంగవరం మండలం మామడుగు అటవీశాఖ గజారామం నర్సరీ నందు జరిగిన కార్తీక వనభోజనాలు ఘనంగా సందడిగా నిర్వహించబడినది. పిల్లలు మహిళలు, కుటుంబ సభ్యులతో కలిసి వందలాది మంది పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం రంగురంగులుగా మారింది. పి.పి.ఎస్ అధ్యక్షులు నరసింహులు, ఎన్జీఓ సంఘ అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ...కులమతాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాలను ఒకేచోట చేర్చడమే ఈ కార్యక్రమ ఉద్దేశం అని తెలుపుతూ “మన సంప్రదాయాలను పునరుజ్జీవింపజేసే కృషిలో ప్రజల భాగస్వామ్యం మా ప్రయత్నాన్ని విజయవంతం చేసింది” అని పేర్కొన్నారు.ఉసిరి వనంలోసాంప్రదాయబద్ధంగా భోజనాల ఏర్పాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమం విజయవంతం కావడానికి నిర్వాహకులైన పిపిఎస్ కార్యవర్గ సభ్యులు విజయ్ కుమార్ రెడ్డి, పొన్నుడి శ్రీపురం సీతారామయ్య, సుబ్రహ్మణ్యం పిళ్ళై,నారాయణ, రామచంద్ర, సన్నీ రాజు, విజయ్ కుమార్, రెడ్డప్ప,నాగప్ప, వెంకట్, దొరస్వామి, సాంబయ్య, జీలు భాయ్, ఫర్హాన్, సునంద, వీర భద్ర గౌడ్, జలాల్, సుదర్శనాచారి అంజమ్మ తదితరుల సేవలను పలువురు అభినందించారు. మహిళలు, పిల్లల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తెచ్చింది. ఉచితంగా బస్సులు అందజేసిన శ్రీ చైతన్య, బ్రహ్మర్షి, నేషనల్ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి నారాయణ, బ్యాంక్ మేనేజర్ ప్రభాకర్ రాజు, ఎన్జీఓ కార్యదర్శి జయమ్మ, ఎన్జీఓ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, సంఘం ఉపాధ్యక్షుడు హరి, జిల్లా అధ్యక్షులు రమణ, తులసినాధం నాయుడు, శేగు రాఘవయ్య, సుకుమార్, సత్యప్రకాష్, బాస్ అధ్యక్షులు రూపేష్, కాప్పల్లి రవీంద్ర రెడ్డి, కోటి, డా. యుగంధర్, ఆనంద తీర్థ, హరి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయరాదు





**పలమనేరు నవంబర్ 16 (మనసులో మాట):** గత ప్రభుత్వం ప్రారంభించిన 17 మెడికల్ కళాశాలలలో 5 ఇప్పటికే ప్రారంభం కాగా మిగిలిన వాటిని పిపిపి విధానంలో నిర్వహిస్తామని ప్రస్తుత ప్రభుత్వం చెప్పడం సరికాదని, ఆ 12 కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించాలని చిత్తూరు జిల్లా మేధావులు ఫోరం ఏకగ్రీవ తీర్మానం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పలమనేరులోని మధు కళాశాల ఆవరణలో మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎన్.సోమచంద్రారెడ్డి అధ్యక్షతన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు ఖర్చు పెడితే కాలేజీల నిర్మాణం పూర్తయి మెరుగైన వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. రూ.5000 కోట్లు వెచ్చించడం ప్రభుత్వానికి ఒక లెక్క కాదన్నారు. ఇప్పటికే ప్రజలలో ఈ విషయమై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం అవుతుందని, కనుక ప్రభుత్వ నిర్ణయాన్ని పునః పరిశీలన చేసి ప్రైవేటీకరణను ఆపాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుష్పరాజ్ మాట్లాడుతూ.... ప్రైవేటీకరణ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, ఇతర పేద వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. రాష్ట్ర విభజన జరగక ముందు మెడిసిన్ లో 15 వేల ర్యాంకు వరకు కన్వీనర్ కోటాలో సీటు వచ్చేదన్నారు. అయితే విభజన అనంతరం 5 వేల ర్యాంకుకు కూడా ఎస్సీ వర్గానికి సీటు రాలేదన్నారు. వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సహ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ.... ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాల్సిందేనన్నారు. ఇప్పటికే పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేస్తున్నామన్నారు. శివాలయం మాజీ చైర్మన్ టి.కె. షణ్ముగం మాట్లాడుతూ.... ప్రభుత్వ రంగంలో వైద్య కళాశాలలు ఉండడం వల్ల సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ.... ప్రైవేటు రంగం వల్ల కోటీశ్వరుల పిల్లలే విద్య అభ్యసించే పరిస్థితి వస్తుందన్నారు. పెన్షనర్స్ వింగ్ నియోజకవర్గ అధ్యక్షులు నాగభూషణం మాట్లాడుతూ.... ప్రైవేటు విధానం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు కూడా ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. బిజెపి నాయకులు శరవణన్ మాట్లాడుతూ... మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలో నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఖర్చు భరిస్తుందన్నారు. చత్తీస్గడ్ లాంటి చిన్న రాష్ట్రాలు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారంతో మెడికల్ కళాశాలను తెచ్చుకుంటుందని, అయితే మెడికల్ కళాశాలల నిర్మాణంలో అవినీతికి తావు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో ఇంకా విశ్రాంత ఉద్యోగులు దామోదరం, జగదీష్, రామప్ప, విద్యార్థి నాయకులు హరీష్, మహేష్, ప్రైవేట్ కళాశాలల అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యంలో
# ఉమ్మడిశెట్టి రాధేయ కృషి అపూర్వం


- మానవ హృదయ సంవేదనలకు అక్షర రూపం రాధేయ కవిత్వం
- కళామందిరంలో ఘనంగా రాధేయ కవిత్వ సంపుటి ఆవిష్కరణ



**పలమనేరు నవంబర్ 16 ( మనసులో మాట) :**స్థానిక సాయి నగర్ లోని కళామందిరంలో ప్రముఖ కవి విమర్శకులు డాక్టర్ ఉమ్మిడి శెట్టి రాధేయ కవితా సంపుటి పావుకోళ్ళు పుస్తకాన్ని కవి రచయిత పలమనేరు బాలాజీ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ఐఆర్ఎస్ అధికారి జెల్డి విద్యాధరరావు హైదరాబాద్, కవులు డాక్టర్ పెళ్లూరు సునీల్ నెల్లూరు, డాక్టర్ అంకె శ్రీనివాస్ అనంతపురం, సుధా మురళి నెల్లూరు,వీణాభాయి హిందూపురం, పేరిసెట్ల శివకుమార్ నెల్లూరు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, కెవి మేఘనాథ్, ఆర్టీసీ జి శ్రీనివాస, డి.కుమారస్వామి రెడ్డి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి.తులసినాదం నాయుడు, శ్రీమతి పుష్ప, జనవిజ్ఞాన వేదిక నాయకులు యుగంధర్, గిరిధర మూర్తి, రైతు సంఘం నాయకులు ఉమాపతి, ఉపాధ్యాయ నాయకులు గంటా మోహన్, ప్రముఖ రచయిత్రులు ఝాన్సీ పాపుదేశి, గండికోట వారిజ, కవులు బ్రహ్మంస, తొండ వాని గోపీనాథ్, మురళి నాథ్, డాక్టర్ మల్లిచెట్ల దేవేంద్ర ,వేమన్న తదితరులు పాల్గొన్నారు.ప్రముఖ కవి అందెశ్రీ గారికి నివాళి ఘటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించిన తర్వాత సభ ప్రారంభించారు.రెండు తెలుగు రాష్ట్రాల నుండి కవులు రచయితలతో బాటు నరహరి పేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శరత్చంద్రశేఖర్ పాల్గొన్నారు.కవిత్వం కవుల జీవన తాత్వికతను ప్రతిబింబిస్తుందని, మగ్గం బతుకు కవితా సంపుటితో అన్ని ప్రాంతాల పాఠకులను ఆకట్టుకున్న ప్రముఖ కవి డాక్టర్ ఉమ్మడిశెట్టి రాధేయ కవిగా విమర్శకుడిగా సాహిత్య కార్యక్రమాల నిర్వాహకుడిగా ఉమ్మడిశెట్టి అవార్డు వ్యవస్థాపకుడిగా అనేక రకాలుగా సాహిత్య సేవ చేస్తున్నారని వక్తలు కొనియాడారు.స్వీయ అస్తిత్వాలను, నేపథ్యాలను, జీవిత వాస్తవికతను కవిత్వం ప్రతిబింబిస్తుందని, తెలుగు సాహిత్యంలో నిలిచిపోయే కవిత్వాన్ని డాక్టర్ రాధేయ వెలువరించారని, ఎంతో నిబద్ధతతో ఎక్కడ రాజీ పడకుండా మంచి కవిత్వ సంపుటాలను ఎంపిక చేసి జాతీయస్థాయిలో ప్రఖ్యాతి చెందిన ఉమ్మడిశెట్టి సాహిత్య పురస్కారాలను ఆయన క్రమం తప్పకుండా గత మూడు దశాబ్దాలుగా అందిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. పలమనేరు రచయితల సంఘం, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి తరపున రచయితలు కవులు కవి రాధేయను ఘనంగా సత్కరించారు.ప్రముఖ కవి అందెశ్రీ పాటలను గిరిధరమూర్తి,తెలుగు పద్యాలనుచిన్నారి జ్ఞాన దీప్తి ఆలపించారు.

# ఏళ్ల కొద్దీ ఉన్న సమస్యకు పరిష్కారం

### చూపిన ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 16..** ఏళ్ల కొలది ఉన్న సమస్యకు ధర్మారం ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్ యాదవ్ పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్ మాట్లాడుతూ పట్టణంలోని సాయినగర్ నందు పశు వుల ఆసుపత్రి చుట్టుపక్కల నివాసితులు ఏళ్ల తరబడి లో వోల్టేజ్ పవర్ సమస్యతో ఇబ్బందిపడుతున్నారని, లో వోల్టేజ్ వల్ల ఇంటిలోని ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతుండేవని వార్డ్ బీజేపీ నాయకుడు ఓం ప్రకాష్ గౌడ్ ద్వారా మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకుపోగా, మంత్రి వెంటనే స్పందించి కొత్త డీపీ ఏర్పాటు చేయించి సమస్యకి శాశ్వత పరిస్కారం చూపడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోయిన ప్రభుత్వంలో అదే వార్డులోని ఒక సీసీ రోడ్ సగానికి ఆపివేసి, ప్రజలకు ఇబ్బంది కరంగా మార్చడం జరిగిందన్నారు. అక్కడిప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే మంత్రి ఆ రోడ్డుని పూర్తిచేయించటం జరిగిందన్నారు. వార్డు ప్రజలు మంత్రికు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్,ప్రదీప్ ఇతర బీజేపీ నాయకులు శంకర చంద్రశేఖర్, మహేష్ ప్రజాపతి,నబిరసూల్, భూషణ, రాజశేఖర్ రెడ్డి, బిళ్ళే చంద్ర పాల్గొన్నారు.